అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 19-3-2024

సంపుటి : 10 | సంచిక : 78 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

డెడ్‌లైన్



అన్ని వివరాలూ ఈసీకి ఇవ్వాల్సిందే



- 'సెలక్టివ్'గా ఉండొద్దు
- సమాచారాన్ని దాచిపెట్టలేదని అఫిడవిట్ కూడా ఇవ్వండి : ఎస్‌బీఐని ఆదేశించిన సుప్రీంకోర్టు
- బాండ్ల నెంబర్లు ఎందుకు ఇవ్వలేదని నిలదీత

న్యూఢిల్లీ : ఎన్నికల బాండ్ల వ్యవహారంలో సుప్రీంకోర్టు మరోసారి ఎస్‌బీఐపై మండిపడింది. బాండ్లకు సంబంధించి ఏవో కొన్ని వివరాలు అందిస్తే సరిపోదని, సమాచారం మొత్తాన్నీ ఇవ్వాల్సిందేనని సోమవారం ఆదేశించింది. బాండ్లపై ఉండే యూనిక్ నెంబర్లను కూడా ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని తాను గతంలో ఆదేశించానని గుర్తు చేస్తూ వాటిని ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించింది. బాండ్ల నెంబర్లతో సహా అన్ని వివరాలనూ ఈ నెల 21వ తేదీ లోగా ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని, అదే విధంగా తాను ఏ సమాచారాన్నీ

...13లో



ప్రియాంకగాంధీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

వంద రోజుల పాలనపై హ్యాపీ

- సీఎం రేవంత్‌రెడ్డితో భేటీలో ప్రియాంక ప్రశంసలు
- నేడు సీడబ్ల్యూసీ భేటీ
- హాజరుకానున్న టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి నేడు (మంగళవారం) కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) భేటీలో పాల్గొననున్నారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ న్యాయ్ జోడో యాత్రలో పాల్గొనేందుకు ముంబయి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి... అక్కడి నుంచి నేరుగా సోమవారం మధ్యాహ్నం ఢిల్లీ చేరుకున్నారు. సాయంత్రం జన్‌పథ్ 10లో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ ప్రియాంక గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. దాదాపు అరగంటకుపైగా సాగిన ఈ భేటీలో తెలంగాణలో 100 రోజుల పాలనపై నేతలతో చర్చించారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక, పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా పార్టీ పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, స్వయం శక్తి కోసం రేవంత్

...6లో

కవిత రూ.100 కోట్లిచ్చారు

ఢిల్లీ లిక్కర్ పాలసీలో లబ్ది పొందేలా డీల్

- కేజ్రీవాల్, సిసోడియాలతో కలిసి కుట్ర
- దర్యాప్తులో తేలినట్లు ఈడీ అధికారిక ప్రకటన
- సోదాల టైంలో కవిత బంధువులు, సన్నిహితులు అడ్డుకున్నారని వెల్లడి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పన, అమలులో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అగ్రనేతలైన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాలతో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కుట్రపన్నినట్లు దర్యాప్తులో తేలిందని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ) వెల్లడించింది. ఈ ప్రయోజనాలకు బదులుగా కవిత, ఆప్ నేతలకు


...6లో

మోడీ మార్క్ క్విడ్‌ప్రోకో

దాడులు చేయించారు... విరాళాలు దండుకున్నారు

- బాండ్ల కొనుగోలులో నీకది.. నాకిది అన్నట్టు డీల్
- ఎస్‌బీఐ తీరు దారుణం ..

అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ రామరాజ్యం గురించి ప్రస్తావించారు. అయితే మోడీ చెబుతున్న రామరాజ్యంలో ఎన్నికల బాండ్ల పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమైనదిగా సుప్రీంకోర్టు ప్రకటించింది. కార్పొరేట్ సంస్థలు, ఇతర వనరుల ద్వారా రాజకీయ పార్టీలకు ఎంత మొత్తంలో విరాళాలు అందుతున్నాయో తెలుసుకునే ప్రాథమిక హక్కు ఓటర్లకు ఉన్నదని, ఈ పథకం ఆ హక్కును ఉల్లంఘిస్తోందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. రాజకీయ పార్టీలకు విరాళాలు అందించడానికి ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసిన కంపెనీల వివరాలు ఇప్పుడు ఎన్నికల కమిషన్ వద్ద అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ సమాచారం రాజకీయాలకు, ఎన్నికల ప్రక్రియకు అంటిన మకిలిని చాటిచెబుతోంది. ఇలాంటి పరిణామం ఈ దేశ చరిత్రలో ఎన్నడూ చూడనిది కావడం గమనార్హం.



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎన్నికల బాండ్లకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎస్‌బీఐ ఇవ్వలేకపోతోంది. దీనిని బట్టి దేశంలో అతి పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన ఎస్‌బీఐ మోడీ ప్రభుత్వం చెప్పినట్లు చేస్తోందని దాని చర్యల ద్వారా అర్థమవుతోంది. బాండ్ల పూర్తి సమాచారాన్ని బహిర్గతం చేయడం ఆ బ్యాంకుకు ఏ మాత్రం ఇష్టం లేదు. ఓటర్లకు ఉన్న సమాచార హక్కును ఇది ఉల్లంఘిస్తోంది. ఎస్‌బీఐ పాటిస్తున్న గోప్యత దేశంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహించడానికి విఘాతం కలిగిస్తోంది. దీంతో అత్యున్నత న్యాయస్థానం మరోసారి స్పందించి బాండ్ల యూనిక్ నెంబర్లు సహా అన్ని వివరాలూ ఇవ్వాల్సిందేనని తాజాగా ఆదేశాలు జారీ చేయాల్సి వచ్చింది.

ఫ్యూచర్ గేమింగ్, మేఘా కొనుగోళ్లు

కొన్ని వందల కోట్ల లాభాన్ని ఆర్జించిన ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీసెస్ కంపెనీపై మోడీ హయంలో పలు దర్యాప్తు సంస్థలు దాడులు చేశాయి. ఈ కంపెనీ రూ.1,368 కోట్ల విలువ కలిగిన బాండ్లను కొనుగోలు చేసింది. ఏ ఒక్క సంస్థ ఇంత పెద్ద మొత్తంలో ఎన్నికల బాండ్లను కొనలేదు. ఈ కంపెనీ ఆస్తులు, అది కొనుగోలు చేసిన బాండ్ల విలువను విశ్లేషిస్తే క్విడ్‌ప్రోకో జరిగిందని స్పష్టమవుతోంది. ఎన్నికల బాండ్ల ద్వారా కార్పొరేట్ సంస్థలు, పాలకుల మధ్య

...3లో

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎస్‌బీఐ ఇలాంటి చర్యలకు పూనుకోవడం దారుణం. ఇది మన ప్రజాస్వామ్యానికి వినాశనకరం. అనేక కంపెనీలు ఈడీ లేదా ఇతర దర్యాప్తు సంస్థల దాడుల తర్వాతే ఈ ఎన్నికలబాండ్లు కొనుగోలు చేయడం ఈ పథకం గుట్టును రట్టు చేస్తోంది. అయితే ఎన్నికల ప్రక్రియలో స్వచ్ఛతను, సమగ్రతను పునరుద్ధరించేందుకు సుప్రీంకోర్టు వేగవంతంగా స్పందించడం స్వాగతించదగిన విషయం.

\- ఎస్.ఎన్. సాహూ

మాజీ రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ వద్ద ఓఎస్డీగా పనిచేసిన సీనియర్ అధికారి



భావోద్వేగంతో వెళ్తున్నా..

- గవర్నర్ పదవికి డాక్టర్ తమిళి సై రాజీనామా...
- తమిళనాడు నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు నిర్ణయం



వివరాలు 5లో

వేటు మొదలైంది..

- ఏడు రాష్ట్రాల్లో సీనియర్ పోలీస్ అధికారులపై చర్య
- లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈసీ సంచలన నిర్ణయం



వివరాలు 13లో

ఓసారి ఓడితే నష్టమేమీ లేదు

- దళితులతో కలిసి బహుజనులు పోరాడాలే : మాజీ సీఎం కేసీఆర్
- గులాబీ తీర్థం పుచ్చుకున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



వివరాలు 6లో

ఎదురులేని పుతిన్

- రష్యా అధ్యక్షుడిగా ఐదోసారి ఎన్నిక
- 87 శాతం ఓట్లతో ఘన విజయం



వివరాలు 13లో

దేశంలో కుల, మత రాజకీయాలు చెల్లవు

మతోన్మాద, అవినీతి పార్టీలను ఓడించండి

- భువనగిరిలో సీపీఐ(ఎం)ను గెలిపించాలి : చేర్యాలలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు



మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చేర్యాల

దేశంలో కులం, మతం పేరుతో ప్రజలను విభజించే రాజకీయాలు చెల్లవని సీపీఐ(ఎం) కేంద్ర కమిటి సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కరాములు అన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి దున్నేవానికి భూమి కావాలని కమ్యూనిస్టు పార్టీ ప్రాణత్యాగాలు చేసిందని, అలాంటి పోరాటాలకు నిలయమైన భువనగిరి పార్లమెంటు స్థానంలో సీపీఐ(ఎం) పార్టీ పోటీ చేస్తుందన్నారు. మే 13వ తేదీ జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద శక్తులను, అవినీతికర పార్టీలను ఓడించి అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థిని గెలిపించి ప్రజా పోరాటాలను బలపరచాలని తెలిపారు. గ్రామ గ్రామాన కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలోని వాసవీగార్డెన్‌లో సోమవారం చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తల సమావేశం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా చెరుపల్లి సీతారాములు, చుక్కరాములు హాజరయ్యారు. సీతారాములు మాటా ్లడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఎలక్టోరల్ బాండ్ల రూపంలో వేలకోట్ల రూపాయలు

...13లో

టెన్త్ పరీక్షలు ప్రారంభం

తొలిరోజు 1,838 మంది గైర్హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. వచ్చేనెల రెండో తేదీ వరకు ఇవి జరుగుతాయి. మొదటి రోజు ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్షను నిర్వహించామని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ

...13లో



మేం అధికారంలోకొస్తే..

- పదేండ్ల తెలంగాణ ప్రగతిపై దృష్టిపెడతాం
- మా ప్రభంజనంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కొట్టుకుపోతాయ్
- 'శక్తి' వినాశనాన్ని కోరుదామా? ఆరాధిద్దామా?
- రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై విమర్శ : జగిత్యాల సభలో నరేంద్రమోడీ
- విపక్షాలపై విమర్శలు.. ఆరోపణలతో సాగిన ప్రధాని ప్రసంగం



వివరాలు 13లో

పేరు గొప్ప.. ఊరు దిబ్బ..

కంపుకొడుతున్న హైదరాబాద్ నగరం

జీహెచ్ఎంసీకి ఆనుకుని ఉన్న రోడ్లపైనే కుప్పలు తెప్పలుగా వ్యర్థాలు

- దుర్వాసనతో రహదారులు, వీధులు
- తొలగించడంలో నిర్లక్ష్యంగా గ్రేటర్ సిబ్బంది, రాంకీ

శివారు మున్సిపాల్టీల్లో రోడ్లపైనా ఇదే పరిస్థితి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మహానగరం అపరిశుభ్రతంగా మారింది. నగరంలోని పలు ప్రాంతాలు వీధులు, రోడ్లు చెత్తకుప్పలుగా మారడం, మురుగు నీటితో చుట్టుపక్కల కంపుకొడుతుండటంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూరగాయల మార్కెట్లు, పూల మార్కెట్లు, మూసీ పరివాహక ప్రాంతాలు, అంతర్గత రోడ్లు, నాలాలే కాకుండా ఫ్లైఓవర్ల కింది భాగం(పిల్లర్ల వద్ద)లో చెత్తాచెదారం పేరుకుపోయి కంపుకొడుతోంది. నగరంలో ప్రతిరోజూ వ్యర్థాల తొలగింపు సవ్యంగా జరగకపోవడం, కొందరు పౌరులు బాధ్యత లేకుండా రోడ్లపై చెత్త వేస్తుండటంతో ఆ ప్రాంతమంతా దుర్గంధంగా మారుతోంది. శివారు మున్సిపాల్టీల్లోనూ రోడ్లపై ఇదే దుస్థితి నెలకొంది.

ఎప్పటికప్పుడూ చెత్త సేకరణ చేస్తున్నామని, నగరం క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తయారైందని, ఇతర మెట్రో నగరాలకు ఆదర్శంగా నిలిపామని జీహెచ్ఎంసీ అధికారులు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. అంబర్‌పేట, రామంతాపూర్, సికింద్రాబాద్, ముషీరాబాద్, రాంనగర్, వీఎస్‌టీ, కోఠి తదితర ప్రాంతాల్లో చెత్తాచెదారం, వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయాయి. కొన్ని ప్రాంతాల్లో కవర్లతోపాటు వ్యర్థాలను బస్తాల్లో తీసుకొచ్చి రోడ్లపైనే వేస్తున్నారు. వాటి నుంచి నీరు రోడ్లపైకి వచ్చి కంపుకోడుతోంది. గతంలో నగరంలో పెద్దపెద్ద చెత్తకుండీలుండేవి. స్థానికులు వాటిల్లో వ్యర్థాలను వేసేవారు. అయితే, వాటిని తొలగించిన అధికారులు చెత్త ఎక్కడ వేయాలో సరైన ప్రాంతాలను నిర్ధారించకపోవడం.. అందరూ చెత్త సేకరణ ఆటోల్లో వేయకపోవడంతో కొందరు స్థానికులు రోడ్లపై, పాత పాయింట్ల వద్దే చెత్తాచెదారం, వ్యర్థాలను పడేస్తున్నారు.

ఆహ్లాదం వెనుక కంపు

తెలుగు తల్లి ఫ్లైఓవర్‌పై నుంచి చూస్తే చుట్టుపక్కల ఎంతో అందంగా కనిపిస్తుంది. అప్పర్ ట్యాంక్ బండ్, ఆ చుట్టుపక్కల పార్కులు, సచివాలయం, జీహెచ్ఎంసీ కార్యాలయంతోపాటు అందమైన భవనాలు, సీనరీ ఎంతో బాగుంటాయి. కానీ ఒక్కసారి కింది భాగంలో పరిశీలిస్తే కంపుతో ముక్కుపుటలు అదిరిపోతాయి. ఒక్కసారిగా ఆనందం మటుమాయమవుతుంది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింది భాగంలో పెద్దఎత్తున చెత్తాచెదారం పేరుకుపోవడం ఓ దిక్కయితే, మరోదిక్కు నిరుపయోగంగా మారిన టాయిలెట్ కనిపిస్తుంది. అక్కడ టాయిలెట్ వాసనతోపాటు కుళ్లిపోయిన వ్యర్థాలుంటాయి. అధికారులు ఫ్లైఓవర్ కిందిభాగంలో అందంగా ఉండేందుకు గార్డెనింగ్ చేశారు. అయితే గార్డెనింగ్‌కు ట్యాంకర్ ద్వారా నీళ్లుకొడుతున్నా పారిశుధ్య అధికారులు చెత్తాచెదారాన్ని పట్టించుకోకపోవడంతో పెద్దఎత్తున వ్యర్థాలు పేరుకుపోయాయి. వ్యర్థాల నుంచి మురుగునీరు బయటకు వచ్చి కంపుకొడుతోంది. మూడు నాలుగు రోజులుగా దుర్వాసన వస్తోంది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. అంతేకాకుండా ఆ ప్రాంతం రాత్రి వేళల్లో అసాంఘీక శక్తులకు అడ్డాగా మారింది. పలువురు ఫ్లైఓవర్ కింద కూర్చొని మద్యంతోపాటు మాదక ద్రవ్యాలను సేకరిస్తున్నట్టు తెలుస్తోంది.

క్షేత్రస్థాయిలో ..

నగర అభివృద్ధికి పారిశుధ్య నిర్వహణతో పాటు పచ్చదనాన్ని పెంచడం, టౌన్ ప్లానింగ్, క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా రూపొందించే దిశగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయని జీహెచ్ఎంసీ అధికారులు చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధంగా ఉంది. జీహెచ్ఎంసీ పరిధిలో 6 జోన్లు, 30 సర్కిల్స్ ఉండగా, అందులో శానిటేషన్ పనుల నిర్వహణ కోసం సుమారు 22 వేల మంది వివిధ కేటగిరీ ఉద్యోగులు పని చేస్తున్నారు. ప్రతిరోజూ 4500 స్వచ్ఛ ఆటోల ద్వారా నగరంలో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేస్తున్నామని, ఇలా గ్రేటర్‌లో 7500 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తవుతోందని, వాటితోపాటు భవన నిర్మాణ వ్యర్థాలు (సీ అండ్ డీ) ప్రతిరోజూ 1500 మెట్రిక్ టన్నులు సేకరించి, దాదాపు 250 లారీలల్లో జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు తరలిస్తున్నామని అధికారుల లెక్కలు చెపుతున్నాయి. కానీ నగరంలో సరిపడా చెత్త తరలింపు వాహనాలు లేకపోవడంతోపాటు రాంకీ వ్యవస్థ పెద్దగా పటించుకోకపోవడంతో పారిశుధ్యం గాడి తప్పింది. ప్రతి కాలనీలో మూడు నాలుగు ట్రిప్పులు తిరగాల్సిన రాంకీ వాహనాలు ఒకటి రెండు ట్రిప్పులకే సరిపెడుతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో చెత్తసేకరణను పట్టించుకోవడం లేదు. దాంతో రోడ్లపై చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని నగర వాసులు కోరుతున్నారు.

ఖైరతాబాద్‌లో:

ఖైరతాబాద్‌లో రేసింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసిన అధికారులు అక్కడ చెత్తవేసినా పట్టించుకోవడం లేదు. పారుశుధ్య నిర్వహణ అధికారులు అటువైపు చూడకపోవడంతో చెత్తకుప్పలు పేరుకుపోయాయి. ప్రతి నెలా గుత్తేదారులకు రూ.లక్షలు చెల్లిస్తున్నా చెత్తను తొలగించడం లేదని స్థానికులు వాపోతున్నారు. అక్కడ చెత్తాచెదారం కుళ్లిపోయి కంపుకొడుతోంది.

రాంనగర్ మార్గంలో:

వీఎస్‌టీ రాంనగర్ మార్గంలో చెత్తను తొలగించకపోవడంతో ఆ వైపు నుంచి వెళ్లేవారు ఇబ్బందులకు గురవుతున్నారు. దుర్వాసనతో నానా అవస్థలు పడుతున్నారు. బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణ మండలంలో అనేక ప్రభుత్వ ప్రయివేటు కార్యక్రమాలు జరుగుతుంటాయి. అయినా చెత్తాచెదారం, దుర్వాసన వెదజల్లుతూనే ఉంటుంది.

ట్యాంక్‌బండ్‌లో:

నగరంలో వివిధ ప్రాంతాల నుంచి కొందరు చెత్తను తీసుకుచ్చి ట్యాంక్‌బండ్‌లో వేస్తున్నారు. మరికొందరు సందర్శకులు సైతం వ్యర్థాలను ట్యాంక్‌బండ్‌లో వేయడంతో ఆ చెత్తాచెదారం ట్యాంక్ బండ్ చివరకు చేరుకుంటోంది. జీహెచ్ఎంసీ నాలా వరకు చెత్త కొట్టుకొచ్చి కంపుకొడుతోంది.

केनरा बैंक Canara Bank — Syndicate

కాప్రా బ్రాంచ్, హైదరాబాద్

Email : cb3087@canarabank.com

Phone: 040-27131455/Mob :7382932189

బంగారం వేలం కొరకు బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సంబంధిత వ్యక్తులందరూ మరియు సాధారణ ప్రజానీకానికి బహిరంగ ప్రకటన ఇవ్వడమేమనగా.. ఈ నోటీసులో పేర్కొన్న పేరుగల వ్యక్తులు కెనరాబ్యాంక్, కాప్రా బ్రాంచ్‌లో బంగారంపై రుణ వసతిని పొందినారు. బంగారంపై రుణం ముగించాలన్న అభ్యర్థనతో మా బ్యాంకు రికార్డుల ప్రకారం ఆటీవల అందుబాటులోగల తాజా చిరునామా వద్ద రుణగ్రహీతకు అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ (ఏడి)తో రిజిస్టర్డు పోస్టుద్వారా వ్యక్తిగత లేఖలు/నోటీసులు చిరునామాకు పంపబడినవి. ఈ నోటీసులను పంపినప్పటికీ రుణగ్రహీత బ్రాంచ్‌లో సంప్రదించలేదు మరియు బంగారంపై రుణాన్ని క్లోజ్ చేయలేదు.

దిగువ పేరుగల వినియోగదారుడు దీనిని తుదిప్రకటనగా పరిగణించి అవసరమైన పత్రాలతో మరియు అప్పులు మరియు ఇతర చార్జీలతో చెల్లించుటకు కెనరా బ్యాంక్, కాప్రా బ్రాంచ్‌లో సంప్రదించాలి మరియు ఈ ప్రకటన ప్రచురణ తేదిన లేదా ఆలోగా తాకట్టుపెట్టిన సెక్యూరిటీస్‌ను విడిపించుకునుటలో విఫలం చెందితే, రుణగ్రహీత లేదా వారి చట్టబద్ధమైన ప్రతినిధులు/వారసుల రిస్క్ మరియు ఖర్చులతో ఎలాంటి తదుపరి నోటీసు లేదా సమాచారం లేకుండా 28.03.2024న లేదా ఏదేని అనుకూలమైన తేదీన బ్యాంకు వారు అన్ని సెక్యూరిటీస్‌ను అమ్మి వేయుదురని తెలియజేయనైనది.

క్రమ. సం	రుణం యొక్క తేది	రుణ సంఖ్య	రుణగ్రహీత పేరు మరియు చిరునామా
1	08.09.2020	3087836000704	రంగినేని నవీన్‌కుమార్, 5-12-74, మంగాపురం, ఎపిహెచ్‌బి కాలనీ, మౌలాలి, హైదరాబాద్-500040

తేది: 18.03.2024, ప్రదేశం : హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

నేడు రైతునేస్తం కార్యక్రమం

శాస్త్రవేత్తల సలహాలు వినే అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు రైతు వేదికల నుంచి శాస్త్రవేత్తలు ఇచ్చే సూచనలు, సలహాలను విని వారి సమస్యలను నివృత్తి చేసుకునే అవకాశమున్నది. రాష్ట్రవ్యాప్తంగా 110 రైతు వేదికల్లో వీడియోకాన్ సిస్టం ఏర్పాటు చేశామని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి గోపి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు రైతునేస్తం కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ వారం వరిలో ప్రస్తుతం పాటించాల్సిన మెళకువల మీద డాక్టర్ బి శ్రీనివాస్ జగిత్యాల నుంచి సూచనలను రైతులకు అందజేస్తారని వివరించారు. ఆయిల్ పామ్ సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ రాజశేఖర్ రైతులకు సూచనలు, సలహాలిస్తారని తెలిపారు. వేసవిలో సాగు చేసే కూరగాయలపై వాడే పురుగుమందులు, వాటి అవశేషాల గురించి రైతులకు వివరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె కవిత రైతుల సందేహాలకు సమాధానమిస్తారని వివరించారు. రైతు వేదికల నుంచి రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank — బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., ఆఫీస్ నెంబర్ 201-బి, రెండో అంతస్తు, రోడ్డు నెం.1, ప్లాట్ నెం.బి3, వైఫై ఐటి పార్క్, వాగ్లే ఇండస్ట్రియల్ ఎస్టేట్, థానే, మహారాష్ట్ర-400604

ఏదైతే,

దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	విజయ్‌కుమార్ సుమన్‌దేవి & సుమన్‌దేవి- LBJBL00006001931 & LBJBL00006091792	ప్లాట్ నెం. 03, ఎస్.బి.నెం.681, పార్ట్ ఆఫ్ ఖస్రా నెం. 7/24, పి.హెచ్.నెం. 14, నానక్‌నగర్, మానేగాం, రంఝీ, లాలా లజపతిరాయ్ వార్డు 70, సాయిధాం సమీపంలో, జబల్‌పూర్-482005/మార్చి 15, 2024	నవంబర్ 02, 2023, రూ.31,46,911/-	జబల్‌పూర్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : మార్చి 19, 2024
ప్రదేశం : హైదరాబాద్

సం./- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు(లెవల్2), బిల్డింగ్ నెం.ఈ్యా2, అరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమాల్గమేట్ అయ్యారు, దీని తదనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్‌ను శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చడం జరిగింది. రుణ సదుపాయాన్ని పొందినప్పటికీ రుణగ్రహీతలు/హామీదారులు బకాయి ఉన్న తేదీల నాటికి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. బకాయిలను సకాలానికి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క నిర్దేశాలు/మార్గదర్శకాల ప్రకారం వారి యొక్క అకౌంట్‌ను నాన్ పెర్ఫామింగ్ అస్సెట్‌గా వర్గీకరించడం జరిగింది. దీనికి అనుగుణంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, నల్లగొండ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం మరియు సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్3కు అనుగుణంగా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బకాయిలు చెల్లించాల్సిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు దిగువ పేర్కొన్న తేదీల్లో పంపించారు. సర్ఫేసి యాక్ట్,2002లోని సెక్షన్ 13(2) ప్రకారం అసలు మరియు భవిష్య వడ్డీతో పాటుగా ఒప్పంద వడ్డీరేటు, ఇన్సిడెంటల్ వ్యయాలు, కాస్ట్స్, చార్జీలను కలుపుకొని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయడం జరిగింది. వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు పంపించిన నోటీసులు బట్వాడా కాకుండా తిరుగు రశీదు లేకుండా వచ్చిన కారణంగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది. రుణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 ప్రకారం సెక్యూర్డ్ అస్తులను విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారుల యొక్క పేర్లు	ఎన్‌పిఎ తేదీ	డిమాండ్ నోటీసు తేది
1) గౌరిబట్ల సురేందర్, తండ్రి: పద్మనాభం, వయస్సు:52 ఏండ్లు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం.1-4-234/1/ఎ, న్యూ మారుతీ నగర్, కొత్తపేట్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా-500035. 2) వి.చంద్రశేఖర్ రెడ్డి, తండ్రి: వైద రెడ్డి, వయస్సు: 48ఏండ్లు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం.501, 1-2-159, కొత్తపేట్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా-500035.	13.08.2012	21.02.2024
రుణ మొత్తం: రూ.25,00,000/- (రూపాయలు ఇరవై ఐదు లక్షలు మాత్రమే) తిరిగి చెల్లించాల్సిన మొత్తం రూ.4563000/- 60 నెలల పాటు చెల్లించాల్సిన ఇన్‌స్టాల్మెంట్‌లో భాగంగా రూ.76050/- మొదటి నెలసరి కిస్తీ బకాయి తేది:15-04-2012, షెడ్యూల్ లోన్ అగ్రిమెంట్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం చివరి నెలసరి వాయిదా బకాయి ఉన్న తేది: 15-03-2017	బకాయి ఉన్న మొత్తం రూ.19616584/-(రూపాయలు ఒక కోటి తొంభై ఆరు లక్షల పదహారు వేల ఐదు వందల ఎనభై నాలుగు మాత్రమే)	

సెక్యూర్డ్ అస్తుల యొక్క ఆస్తి చిరునామా: స్థిరాస్తి యొక్క వివరాలు: ఎస్‌ఆర్‌వైపిటీటిఎఫ్1203280005- స్థిరాస్తి యొక్క వివరాలు: ఐటెమ్ నెం.1: ఆస్తికి సంబంధించి రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెంబర్ 14221/2005, తేది:24-10-2005, ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం.152, విస్తీర్ణం 231చ.గ. లేదా 193.11చ.మీ. సర్వే నెం.21,22,23,24,25,26 మరియు 27, బాచుపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కుతుబుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఎస్‌ఆర్‌ఓ. మేడ్చల్, ప్రస్తుతం కుతుబుల్లాపూర్, హద్దులు: తూర్పు:30అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.153, ఉత్తరం: ప్లాట్ నెం.155, దక్షిణం: 25 అడుగుల వెడల్పు రోడ్డు. ఐటెమ్ నెం.2: ఆస్తికి సంబంధించి రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెంబర్ 14222/2005, తేది:24-10-2005, ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం.153, విస్తీర్ణం 243చ.గ. లేదా 203.14చ.మీ. సర్వే నెం.21,22,23,24,25,26 మరియు 27, బాచుపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కుతుబుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఎస్‌ఆర్‌ఓ. మేడ్చల్, ప్రస్తుతం కుతుబుల్లాపూర్, హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.152, పడమర: పొరుగువారి స్థలం, ఉత్తరం: ప్లాట్ నెం.154, దక్షిణం: 25 అడుగుల వెడల్పు రోడ్డు.

పైన పేర్కొన్న పరిస్థితుల కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలకు, సహ-రుణగ్రహీతలకు మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (ఎక్కడైతే వర్తింపదగినట్లయితే) తెలియజేయునది ఏమనగా బకాయి ఉన్న మొత్తాన్ని భవిష్య వడ్డీ మరియు వర్తింపదగిన చార్జీలతో కలుపుకొని నోటీసు ప్రచురణ తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరడమైనది, ఒకవేళ బకాయిని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా బకాయిలను రాబట్టుకునేందుకు రుణగ్రహీతలు మరియు తనఖాపెట్టినవారి యొక్క సెక్యూరిటీ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటుగా చర్యలు చేపట్టబడునని తెలియజేయనైనది.

దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం, రుణగ్రహీత ఎవ్వరూ కూడా అతడి యొక్క సెక్యూర్డ్ అస్తులను అనగా నోటీసులో పేర్కొనబడినవి విక్రయం ద్వారా బదలాయించడం, లీజుకు ఇవ్వడం లేదా మరే ఇతర మార్గాల ద్వారా లావాదేవీలు నిర్వహించకూడదు, ఎలాంటి చర్యలు చేపట్టాలని భావించినా కచ్చితంగా సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి లిఖితపూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుంది.

తేది:18-03-2024, ప్రదేశం:సూర్యాపేట — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

Canara Bank — A Government of India Undertaking — Syndicate

జెఎస్ఎన్ కాలనీ బ్రాంచ్, 7-71/4, స్ట్రీట్ నెం.8, హబ్సిగూడ, హైదరాబాద్-7. ఫోన్:9440905033 E Mail: cb13045@canarabank.com

వేలం ద్వారా ఆఫ్‌లైన్‌లో వాహనం విక్రయ ప్రకటన

కెనరా బ్యాంక్, జెఎస్ఎన్ కాలనీ బ్రాంచ్, హైదరాబాద్ వద్ద వేలం నిర్వహించి విక్రయించనున్న వాహనానికి సంబంధించి సాధారణ ప్రజానికం నుంచి మరియు కొనుగోలుదారుల నుంచి ఆఫర్లను ఆహ్వానిస్తున్నాం

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు రుణగ్రహీత/లకు మరియు హామీదారులకు ప్రత్యేకించి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న స్థిరాస్తి/స్తులు సదరు సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద హైపొథికేట్ చేయబడింది/చార్జ్ చేయబడింది, సదరు వాహనాన్ని జెఎస్ఎన్ కాలనీ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి నిర్మాణాత్మకంగా/ భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. శ్రీమతి కొమ్మర మంజు నుంచి సదరు బకాయి ఉన్న మొత్తం రూ.8,80,476.15/- (తేది:21-02-2024 నాటికి ఒప్పంద బకాయి) రాబట్టుకునేందుకు వీలుగా జెఎస్ఎన్ కాలనీ బ్రాంచ్, కెనరా బ్యాంక్ వారు సదరు వాహనాన్ని "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే విధంగా" ప్రాతిపదికన తేది:06-04-2024న ఆఫ్‌లైన్‌లో వేలం నిర్వహించి విక్రయించనున్నారు.

వాహనం యొక్క వివరాలు దిగువ చూపబడినవి:

Lot No	వివరాలు	Qty	రిజర్వ్ ధర	ధరావత్తు మొత్తం
1	HYUNDAI MOTOR INDIA LTD VENUE 1.5 CRDI MT S BS VI Month/Year of Manufacturing : 03/2020 Date of Registration : 16/09/2020 Regn No : TS 08 HD 8826 Chassis No : MALFC81DLLM106205C Engine No : D4FALM993726 Type of body : DENIM BLUE	1	Rs 4,68,000/-	Rs.47,000/-

1) ధరావత్తును తేది:04-04-2024 సాయంత్రం గం.4-00లోపు డిపాజిట్ చేయాలి. ఇఎండి మొత్తాన్ని అకౌంట్ నెం.209272434, ఐఎఫ్ఎస్‌సి కోడ్: సిఎన్ఆర్‌బి0013045, కెనరా బ్యాంక్, జెఎస్ఎన్ కాలనీ బ్రాంచ్, హైదరాబాద్ వద్ద జమ చేయాలి. 2) ఆఫ్‌లైన్ విధానంలో వాహనం యొక్క విక్రయం తేది:06-04-2024, ఉదయం గం.11-30 నుంచి మధ్యాహ్నం గం.12-30 మధ్య కెనరా బ్యాంక్, జెఎస్ఎన్ కాలనీ బ్రాంచ్,ఇంటి నెం.7-71/4, వీధి నెం.8, హబ్సిగూడ,హైదరాబాద్-500007 వద్ద నిర్వహించబడును. 3) ఔత్సాహిక వేలందారులంతా వేలంలో పాల్గొనే ముందు స్టాక్‌ను తనిఖీ చేసుకోవాలి మరియు సంతృప్తి చెందిన తర్వాత మాత్రమే బిడ్ సమర్పించాలి. 4) ఔత్సాహిక వేలందారులంతా వేలం దరఖాస్తుతో పాటుగా వారి యొక్క కెవైసి డాక్యుమెంట్లను సమర్పించాలి. 5) రిజర్వ్ ధర వద్ద పైన పేర్కొన్న విధంగా వేలం ప్రారంభమవుతుంది, వేలందారులంతా వారి యొక్క బిడ్ పెంపు మొత్తాన్ని రూ.5000/- గుణిజాల్లో పెంచుకుంటూ వెళ్లాలు. వేలంలో పాల్గొన్నవారిలో అధిక మొత్తంలో బిడ్ సమర్పించినవారు (రిజర్వ్ ధర కంటే అధికంగా) సఫలీకృతులైన బిడ్డర్లుగా నిర్ధారించబడతారు , సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క నిర్ణయాధికారానికి లోబడి ఉంటుంది. 6) వేలంలో సఫలీకృతులైన వేలందారులంతా మిగతా మొత్తాన్ని ఆఫ్‌లైన్‌లో వేలం నిర్వహించిన తేదీ నుంచి 2రోజుల్లోపు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ మిగతా మొత్తాన్ని చెల్లించకపోయినట్లయితే అప్పటికే చెల్లించిన ఇఎండి జప్తు చేయబడుతుంది మరియు అది ఎట్టిపరిస్థితుల్లో తిరిగి ఇవ్వబడదు. 7) ఆఫ్‌లైన్ వేలం నిర్వహణ బాధ్యత అంతా అధీకృత అధికారిదే. ఆయన ఎలాంటి కారణం చూపకుండానే వేలాన్ని వాయిదావేయవచ్చు/రద్దు చేయవచ్చు లేదా వేలానికి సంబంధించిన షరతులు మరియు నిబంధనల్లో మార్పులు చేయవచ్చును. 8) పూర్తి వివరాల కోసం దయచేసి కెనరా బ్యాంక్, జెఎస్ఎన్ కాలనీ బ్రాంచ్,ఇంటి నెం.7-71/4, వీధి నెం.8, హబ్సిగూడ,హైదరాబాద్-500007 బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి శ్రీ హనుమప్ప నిట్టాలి గారిని 9440905033 సెల్ నెంబర్‌లో సంప్రదించాలని కోరడమైనది.

తేది:16-03-2024, ప్రదేశం : హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు(లెవల్2), బిల్డింగ్ నెం.ఈ్యా2, అరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ [illegible]

రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారుల యొక్క పేర్లు	ఎన్‌పిఎ తేదీ	డిమాండ్ నోటీసు తేది
[illegible]	13.08.2012	21.02.2024

[illegible]

తేది:18-03-2024, ప్రదేశం: నల్లగొండ — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

UNIMONI FINANCIAL SERVICES LIMITED

RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

యూనిమని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌చే తనఖా పెట్టినబంగారు ఆభరణాలవేలం 20.03.2024, 10.00 AM వద్ద 8-2-60 1st floor, Beside Central Bank, Medak road, Siddipet, Telangana -502103. ఎద్ద జరుగుతుందనిఇందుమూలంగా ప్రజలకు తెలియచేయబడుతోంది. వేలం వేయబడేబంగారు ఆభరణాలు తమ బకాయిలుచెల్లించడంలో విఫలమైన వివిధ కస్టమర్ల ఋణ ఖాతాలకు చెందినవి. మా వేలంపాట నోటీసులు ఈ ఋణగ్రహీతలకు కూడా జారీచేయబడ్డాయి. వివిధ కస్టమర్ల వేలం వేయబడేబంగారు ఆభరణాలకు చెందిన గడువు తీరిన ఋణ ఖాతా బ్రాంచ్ పేరుతోక్రింద ఇవ్వబడింది.

Loan Nos: WARANGAL - MANDI BAZAR (WMB)- 2014799, 2016896, 2052557, 2052490, 1995435, 2016812, 2016953, 2035656, 2048855, 2062963, 2040190. WARANGAL (WAR)- 2035824, 1996915, 2034630, 2035842, 2015106, 1997950, 2033014, 2034275, 2034329, 2010650, 2012285

For more details, please contact : Mr. S.Suresh - 9394490169

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

UNIMONI FINANCIAL SERVICES LIMITED

RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

యూనిమని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌చే తనఖా పెట్టినబంగారు ఆభరణాలవేలం 20.03.2024 10.00 AM వద్ద No. 3-6-2-/1, Ground Floor Grandpas Royal Mansion, Liberty Jn., Himayatnagar, Hyderabad - 500029. ఎద్ద జరుగుతుందనిఇందుమూలంగా ప్రజలకు తెలియచేయబడుతోంది. వేలం వేయబడేబంగారు ఆభరణాలు తమ బకాయిలుచెల్లించడంలో విఫలమైన వివిధ కస్టమర్ల ఋణ ఖాతాలకు చెందినవి. మా వేలంపాట నోటీసులు ఈ ఋణగ్రహీతలకు కూడా జారీచేయబడ్డాయి. వివిధ కస్టమర్ల వేలం వేయబడేబంగారు ఆభరణాలకు చెందిన గడువు తీరిన ఋణ ఖాతా బ్రాంచ్ పేరుతోక్రింద ఇవ్వబడింది.

SURYAPET (SPT)- 2048539, 2049051, 2051842, 2014714, 2049814, 2049781, 2051282, 2032753, 1993976, 2048877, 2033204, 2052219, 2020099, 2048627, 2049065, 2034614, 2053552, 2012031, 2033311, 2035111, 2051204, 2048971, 2051555, 2051713, 2051941, 2051967, 2053097, 2056945, 2056687, 2063760, 2063765, 2061828, 2066653

For more details, please contact : Mr. PRAVEEN NAIK - 9346463522

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

UNIMONI FINANCIAL SERVICES LIMITED

RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

యూనిమని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌చే తనఖా పెట్టినబంగారు ఆభరణాలవేలం 20.03.2024, 10.00 AM వద్ద No. 3-6-2-/1, Ground Floor Grandpas Royal Mansion, Liberty Jn., Himayatnagar, Hyderabad - 500029. ఎద్ద జరుగుతుందనిఇందుమూలంగా ప్రజలకు తెలియచేయబడుతోంది. వేలం వేయబడేబంగారు ఆభరణాలు తమ బకాయిలుచెల్లించడంలో విఫలమైన వివిధ కస్టమర్ల ఋణ ఖాతాలకు చెందినవి. మా వేలంపాట నోటీసులు ఈ ఋణగ్రహీతలకు కూడా జారీచేయబడ్డాయి. వివిధ కస్టమర్ల వేలం వేయబడేబంగారు ఆభరణాలకు చెందిన గడువు తీరిన ఋణ ఖాతా బ్రాంచ్ పేరుతోక్రింద ఇవ్వబడింది.

Loan Nos: HYDERABAD - CHARMINAR (HYF)- 1995910. HYDERABAD - DILSUKHNAGAR (HYD)- 2035497, 2035087. HYDERABAD - LIBERTY (HYL)- 2012747, 2051287, 2052534, 2052441, 2051258, 2059602. HYDERABAD - TOLICHOWKI (HYT)- 2022951, 2079912.

For more details, please contact : Mr. PRAVEEN NAIK - 9346463522

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

बैंक ऑफ़ इंडिया Bank of India BOI

మల్కాజ్‌గిరి బ్రాంచ్, 13-77& 13-77/1, గాంధీ పార్క్ ఎదురుగా, మల్కాజ్‌గిరి మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500047, తెలంగాణ రాష్ట్రం, ఇండియా, సెల్:88019 3541, టెలిఫోన్: 040-27053862/ 27052893 , Email : malkajgiri.telangana@bankofindia.co.in

స్వాధీనతా ప్రకటన (రూల్-8(1) ప్రకారం)

దిగువ పేర్కొన్న సంతకందారు బ్యాంక్ ఆఫ్ ఇండియా, మల్కాజ్‌గిరి బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(2) మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ రుణగ్రహీతైన శ్రీమతి సరోజిని దుర్గంచెరువు మరియు శ్రీ సిరిల్ రిచార్డ్ దుర్గం చెరువు, ఫ్లాట్ నెం.218, రెండో అంతస్తు, సూర్య స్పెండర్ అపార్ట్‌మెంట్స్, బ్లాక్ నెం.7, రాఘవేంద్ర నగర్ కాలనీ, నాచారం, హైదరాబాద్-500076 మరియు హామీదారులు, శ్రీమతి బెన్నపల్లి శోభా రాణి, ఇంటి నెం.3-8-16/ఎ, ఫ్లాట్ నెం.402, గోదావరి అపార్ట్‌మెంట్స్, నెహ్రూ నగర్, రామాంతపూర్, హైదరాబాద్-13 వారు బకాయి ఉన్న మరియు నోటీసులో పేర్కొన్న విధంగా రూ.19,09,596.74/- (రూపాయలు పంతొమ్మిది లక్షల తొమ్మిది వేల ఐదు వందల తొంభై ఆరు మరియు డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) దీనితో పాటుగా 11.50 శాతం ఏడాదికి భవిష్య వడ్డీతో పాటుగా కాస్ట్స్, చార్జీలు మరియు వ్యయాలను లెక్కించి నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ 02-11-2023 తేదీన డిమాండ్ నోటీసు పంపడం జరిగింది.

రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతలకు ప్రత్యేకించి మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) ద్వారా మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని 16, మార్చి,2024 తేదీన తమ స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది.

ఇందుమూలంగా రుణగ్రహీతకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలను నిర్వహించొద్దు. ఎలాంటి లావాదేవీలు నిర్వహించినా బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క చార్జ్‌కు లోబడి మరియు బకాయి ఉన్న రూ.19,09,596.74/- (రూపాయలు పంతొమ్మిది లక్షల తొమ్మిది వేల ఐదు వందల తొంభై ఆరు మరియు డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) దీనితో పాటుగా 11.50 శాతం ఏడాదికి నెలవారి వడ్డీతో పాటుగా కాస్ట్స్, చార్జీలు మరియు వ్యయాలను లెక్కించి నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. రుణగ్రహీతకు తెలియజేయునది ఏమనగా సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

స్థిరాస్తికి సంబంధించిన పూర్తి వివరాలు :

ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.218, రెండో అంతస్తు, సూర్య స్పెండర్ అపార్ట్‌మెంట్స్, దీని యొక్క విస్తీర్ణం 1526చ.అ. దీని యొక్క ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాస్ కలుపుకొని) రెండు [illegible]

తేది:16, మార్చి,2024, ప్రదేశం: హైదరాబాద్ — బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి మల్కాజ్‌గిరి బ్రాంచ్

बैंक ऑफ़ इंडिया Bank of India BOI

మల్కాజ్‌గిరి బ్రాంచ్, 13-77& 13-77/1, గాంధీ పార్క్ ఎదురుగా, మల్కాజ్‌గిరి మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500047, తెలంగాణ రాష్ట్రం, ఇండియా, సెల్: 88019 35410 టెలిఫోన్: 040-27053862/ 27052893 , Email : malkajgiri.telangana@bankofindia.co.in

స్వాధీనతా ప్రకటన (రూల్-8(1) ప్రకారం)

[illegible]

స్థిరాస్తికి సంబంధించిన పూర్తి వివరాలు :

[illegible]

తేది:16, మార్చి,2024, ప్రదేశం: హైదరాబాద్ — బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి మల్కాజ్‌గిరి బ్రాంచ్

నువ్వా నేనా...!

- 20 ఏండ్ల నుంచి లోక్‌సభ పోరులో కాంగ్రెస్, బీజేపీ
- యూపీఏతో హస్తం.. ఎన్డీయేతో కమలం
- 2004 నుంచి కొనసాగుతున్న ఎన్నికల వైరం
- చెరో రెండు టర్మ్‌ల చొప్పున పూర్తి చేసిన రెండు కూటములు
- ప్రస్తుతం 'ఇండియా' నుంచి కాంగ్రెస్.. ఎన్డీయేగానే బీజేపీ
- ఆసక్తి రేపుతున్న 2024 లోక్‌సభ ఎన్నికలు



న్యూఢిల్లీ : భారత్‌లో రెండు ప్రధాన రాజకీయ పార్టీలు కేంద్రంలోని అధికార బీజేపీ, కాంగ్రెస్. 2004 లోక్‌సభ ఎన్నికల నుంచి ఈ రెండు పార్టీలు ఎన్నికల సంగ్రామంలో నువ్వా.. నేనా అన్నట్టు పోటీ పడుతున్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలో యూపీఏ కూటమి.. బీజేపీ నేతృత్వంలో ఎన్డీయే కూటములు ఏర్పడి.. 2004 నుంచి ఆసిక్తకర పోరును కనబరుస్తున్నాయి. ఈ రెండు కూటములూ చెరో పదేండ్లు దేశాన్ని పాలించాయి. ఇప్పుడు 2024 లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్నాయి. దీంతో పోటీ ఎలా ఉండబోతుందున్నది రాజకీయ వర్గాల్లోనే కాకుండా.. దేశంలోని సాధారణ ప్రజల్లోనూ ఆసక్తిని రేపుతోంది..

2004లో బీజేపీకి షాక్.. కాంగ్రెస్‌కు పవర్

అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ముందస్తు ఎన్నికలకు వెళ్లటంతో 2004 లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. 14వ లోక్‌సభకుగానూ ఈ ఎన్నికలు ఏప్రిల్ 20 నుంచి మే 10 మధ్య నాలుగు దశల్లో జరిగాయి. అయితే, ఆ ఎన్నికలు బీజేపీకి షాక్‌ను కలిగించాయి. కాంగ్రెస్ నేతృత్వం లోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (యూపీఏ) అధికారంలోకి వచ్చింది. బీజేపీ కంటే కాంగ్రెస్ ఏడు సీట్లు మాత్రమే ఎక్కువ పొందింది. అయితే, యూపీఏలో పలు పార్టీల చేరికతో కూటమి మెజారిటీ 225 స్థానాలకు చేరింది. దీనికి అదనంగా, కూటమికి బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ), సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), కేరళ కాంగ్రెస్ (కేసీ), లెఫ్ట్ ఫ్రంట్‌లు బయటి నుంచి మద్దతునిచ్చాయి.

2009 ఎన్నికల్లో కీలక మలుపులు

దేశవ్యాప్తంగా 2009లో 15వ లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి. ఆ ఏడాది ఏప్రిల్ 16 నుంచి మే 13 వరకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ నేతృత్వం లోని యూపీఏ-2 మరింత బలాన్ని ప్రదర్శించి.. కిందటి ఎన్నికల కంటే ఎక్కువ సీట్లే సాధించింది. కాంగ్రెస్ ఒంటరిగా 206 సీట్లు గెలుచుకున్నది. బీజేపీ 116 సీట్లకు పరిమితమైంది. ఈ ఎన్నికల్లో గెలిచి ప్రధాని కావాలన్న బీజేపీ అగ్రనేత అద్వానీ ఆశలు అడియాశలయ్యాయి. దీంతో అప్పటి వరకు గుజరాత్ సీఎంగా ఉన్న నరేంద్ర మోడీకి.. అద్వానీ ప్రధాన మంత్రి అభ్యర్థిగా ముందుకెళ్లిన ఎన్డీయే ఓటమి కలిసి వచ్చింది. 2013లో బీజేపీ ప్రధాన మంత్రి అభ్యర్థిగా ముందుకెళ్లటానికి దారి తీసిందని విశ్లేషకులు చెప్తున్నారు. ఈ ఎన్నికల్లో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) ఎన్ గోపాలస్వామి, ఎన్నికల కమిషనర్ నవీన్ చావ్లా మధ్య బహిరంగ వాగ్వాదం చోటుచేసుకోవటం మరో విశేషం. గోపాలస్వామి తన "పక్షపాత" పాత్రలో చావ్లాను తొలగించాలని రాష్ట్రపతిని కోరే స్థాయికి వెళ్లారు.

మోడీ ప్రధాని అభ్యర్థిగా బీజేపీ

ఇక 2014, 2019 ఎన్నికలు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు అధికారాన్ని అందించాయి. ఈ ఎన్నికల్లో బీజేపీని తన గుప్పిట్లో పెట్టుకొని మోడీ నియంతృత్వ ఏకపక్ష ధోరణిలో ముందుకెళ్లారనే విమర్శలూ ఉన్నాయి. ఇలా, 2014లో బీజేపీ 282 ఎంపీ సీట్లను, 2019లో 303 సీట్లను సాధించింది. మొత్తంగా ఎన్డీయే సీట్లు 353కు చేరుకున్నాయి. అదే సమయంలో, కాంగ్రెస్ ఎన్నడూ లేని స్థాయికి పడిపోయింది. 2014లో 44 సీట్లకే పరిమితమైంది. 2019లో కేవలం 8 సీట్లను పెంచుకొని 52 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచింది. ఈ రెండు ఎన్నికల్లోనూ 'అధికారిక' ప్రతిపక్షపార్టీ హోదాను సైతం ఆ పార్టీ గెలుచుకోలేకపోయింది.

కాంగ్రెస్‌కు కలిసి వచ్చిన పొత్తులు


అనేక రాష్ట్రాల్లో మంచి పొత్తులు పెట్టుకున్న కారణంగానే కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని విశ్లేషకులు వివరించారు. అప్పటి వరకు అధికారంలో ఉన్న బీజేపీపై ప్రజల్లో వ్యతిరేకత సైతం యూపీఏకు కలిసి వచ్చిందని అన్నారు. చాలా మంది పెన్షనర్లు, సీనియర్ సిటిజన్లు పోస్టాఫీసులు, బ్యాంకులలో వారి డిపాజిట్లపై వడ్డీ రేట్లు గణనీయంగా తగ్గటంతో విసిగిపోయారనీ, ఇది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ఓటమికి దారి తీసిందని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.

ఇప్పుడు బీజేపీకి పెద్ద సవాలే

ఇక 2024లో 18వ లోక్‌సభకు ఎన్నికలు జరగనున్నాయి. దీనికి ఎన్నికల సంఘం నుంచి అధికారికంగా షెడ్యూల్ విడుదల కావాల్సి ఉన్నది. దీంతో కేంద్రంలో అధికారాన్ని దక్కించుకోవటానికి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే, కాంగ్రెస్ సహా పలు పార్టీల 'ఇండియా' కూటమి వ్యూహాలు పన్నుతున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల, మహిళలు, మైనారిటీలపై దాడులు, మత హింస, మణిపూర్, సీఏఏ, ఎన్నార్సీ, రైతుల నిరసనలతో పాటు పలు అంశాలు మోడీ సర్కారుకు ఈ ఎన్నికల్లో సవాలుగా మారనున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

కూటమి నుంచి ఒత్తిళ్లు.. దీటుగా ఎదుర్కొన్న సోనియా

సోనియా గాంధీ తన సొంత పార్టీలోనే వ్యతిరేకతను ఎదుర్కొంటూ.. 2004లో మన్మోహన్ సింగ్‌ను యూపీఏ ప్రభుత్వానికి అధిపతిగా నియమించాలని నిర్ణయించుకున్నారు. అయినప్పటికీ, ఆమె జాతీయ సలహా మండలికి నాయకత్వం వహించారు. ఇది ప్రభుత్వంపై పర్యవేక్షణ చేసే ఒక అదనపు రాజ్యాంగ సంస్థ. ఈ అంశంపై అనేక వర్గాల నుంచి విమర్శలు వచ్చాయి. ఫలితంగా, ఇది అప్పట్లో ఒక సమాంతర శక్తి కేంద్రంగా మారిందన్నది విశ్లేషకుల అభిప్రాయం. యూపీఏ కూటమి భాగస్వాముల నుంచి అనేక అసమంజసమైన డిమాండ్లు వచ్చినప్పటికీ.. సోనియా, మన్మోహన్ ద్వయం వాటిని ఎదుర్కొన్నది. 2012లో రైల్వే బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత దినేష్ త్రివేదిని తక్షణమే తొలగించాలని మమతా బెనర్జీ పట్టుబట్టడం దీనికి ఒక ఉదాహరణ.



అదేవిధంగా, 2జీ కుంభకోణంలో డీఎంకేకు చెందిన ఎ. రాజా టెలికాం మంత్రిగా కొనసాగటానికి సంకీర్ణ ధర్మమే కారణమని మన్మోహన్ సింగ్ బహిరంగంగా అంగీకరించారు. డీఎంకే ఒత్తిడి మేరకు యూపీఏ ప్రభుత్వం మెట్టు దిగిందని రాజకీయ విశ్లేషకులు చెప్పారు. ఆ సమయంలో కూటమి భాగస్వాముల నుంచి వచ్చిన ఒత్తిడులు, వాటిపై నిర్ణయం తీసుకునే స్థితిలో ప్రధాని లేకపోవటం.. వంటి కారణాలతో ఇది ప్రభుత్వం పని తీరుపై ప్రభావాన్ని చూపిందని విశ్లేషకులు చెప్పారు.



ఫాసిస్టు చట్రంలో

దేశం బందీ అయింది

కవులు మౌనాన్ని వీడాలి

సమస్యలపై అక్షరాలను ఎక్కు పెట్టండి : కవి సమ్మేళనంలో బెంగాలీ కవయిత్రి మౌమితా ఆలం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"మణిపూర్ మండి పోతోంది. కాశ్మీర్ రావణ కాష్టంలా కాలుతూనే ఉంది. మహిళలు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, అట్టడుగు వర్గాల ప్రజలు అడుగడుగునా అణచివేతకు గురవుతున్నారు. దేశం ఫాసిస్టు చట్రంలో బందీ అయింది. కవులు మౌనాన్ని వీడాలి. సమస్యలు, బాధలు, అణచివేతకు వ్యతిరేకంగా అక్షరాలను ఎక్కుపెట్టాలి" అని ప్రముఖ బెంగాలి కవయిత్రి మౌమితా ఆలం పిలుపు నిచ్చారు. ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సాహితి వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన "కవి సమ్మేళనం" కార్యక్రమంలో ఆమె ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. "సాహిత్యం ప్రజా సమస్యలను ప్రశ్నించే ముఖ్యమైన వేదిక, వాటి మూలాల్ని కవులుగా మనం నిత్యం ప్రశ్నిస్తూనే ఉండాలి. నా రచనలన్ని ఆ కోవలోనే సాగాయి. మణిపూర్ అల్లర్లు, ఆర్టికల్ 370, సీఏఏ, గౌరీ లంకేష్ హత్య, వేధింపులను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకొని అసువులు బాసిన రోహిత్ వేముల, గాజా మారణ కాండను కవిత్వం ద్వారా ప్రపంచానికి చెప్పాను. అట్టడుగు వర్గాల బాధలను వినిపించాను, వినిపిస్తూనే ఉంటాను" అని ఆమె ఈ సందర్భంగా అన్నారు. ఐయామ్‌ఏ ముస్లిం ఉమెన్ అనే కవిత ద్వారా దేశంలో ముస్లిం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అక్షరాలను సంధిం చాను. దేశం వెలిగి పోతోంది, అభివృద్ధి చేందిందని పాలకులం టున్నారు. భారత దేశం ఎక్కడ అభివృద్ధి చెందిందో ఫుట్ పాత్ పక్కన బతుకుతున్న కూలీ నడగండి.. మీకు సమాధానం దొరకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో కవులు, రచయితలు తమ కలాలకు పదును పెట్టి సమస్యలపై యుద్ధం చేయా లని సూచించారు. కవి సమ్మేళ నానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన తెలంగాణ సాహితి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఆనందాచారి మాట్లాడుతూ కవులు రాజకీయా లకు అతీతులు కారు... ఎన్నికలు సమీపంలో ఉన్న ప్రస్తుత తరుణంలో వాటిని ఇతి వృత్తంగా చేసుకుని ఓటు హక్కు వినియోగం, మంచి నాయకులను ఎన్నుకోవడం వరకు తమ కవితలతో ప్రజలను చైతన్య వంతం చేయాలని పేర్కొన్నారు. బెంగాల్‌లోని మారుమూల గ్రామంలో పుట్టిన కవయిత్రి మౌమితా ఆలం మాదిరిగా ప్రజా సమస్యలను ప్రతిబింబించే రచనలు చేయాలని సూచించారు. రక్త మోడుతుంటే... వెన్నెల గురించి ఎలా రాయమంటా రంటూ ఆమె సమాజాన్ని ప్రశ్నించారని గుర్తు చేశారు. పీవోడబ్ల్యూ సంధ్య మాట్లాడుతూ చెరబండ రాజు, శ్రీశ్రీ కవిత్వం ఒకప్పుడు సమాజాన్ని కదిలించిందనీ, అలాంటి కవిత్వం నేడు దరిదాపుల్లో కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తూర్పు బెంగాల్‌లోని నక్సల్బరీ ప్రాంతం నుంచి వచ్చిన మౌమితా ఆ లోటును పూడ్చుతున్నారని కొనియాడారు. మౌమితా రాసిన కవిత "నేను ముస్లిం మహిళను ... అమ్మకానికి అంగడి సరుకును కాను" తెలుగు అనువాదాన్ని కవయిత్రి సలిమా ఈ సందర్భంగా చదివి వినిపించారు. ఏబూషి నర్సింహ అధ్యక్షత వహించగా, రామకృష్ణ చంద్రమౌళి సమన్వయ కర్తగా వ్యవహరించిన కవి సమ్మేళనంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు తమ కవితలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి రేఖ, తంగిరాల చక్రవర్తి, శరత్ సుదర్శి, ఇతర కవులు పాల్గొన్నారు.



దర్యాప్తు సంస్థలు, ఈవీఎంలు లేకుంటే...

మోడీ గెలవలేరు

- ఇండియా కూటమి సభలో రాహుల్
- ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.. శరద్ పవార్

ముంబయి : ఎన్నికల ఫలితాలను తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ఈవీఎంలను బీజేపీ తారుమారు చేసే అవకాశం ఉన్నదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ముంబయి శివాజీ పార్కులో జరిగిన ఇండియా కూటమి ర్యాలీని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ రాజు గారి ఆత్మ ఈవీఎంలు, కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, ఐటీ, సీబీఐలలో ఉన్నదని వ్యాఖ్యానించారు. అవి లేకుంటే ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల్లో గెలవలేరని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య సంస్థలను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. వీవీప్యాట్లను కూడా లెక్కించాలని మేము గతంలో ఎన్నికల కమిషన్‌ను కోరామని, అయితే తమ డిమాండును ఆ సంస్థ అంగీకరించలేదని తెలిపారు.

తమ పోటీ ప్రధానితో కాదని, ఓ శక్తితో అని రాహుల్ స్పష్టం చేశారు. 'ఆయన ఓ ముసుగు. శక్తి (అధికారం) కోసం పనిచేస్తారు' అని వ్యాఖ్యానించారు. అవినీతిపై ప్రధానికి గుత్తాధిపత్యం ఉన్నదని ఎద్దేవా చేశారు. బీజేపీలో చేరాల్సిందిగా ప్రతిపక్ష నాయకులను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. శివసేన, ఎన్సీపీ చీలిపోయి అధికార కూటమిలో చేరతాయని అనుకున్నారా అని ప్రజలను ప్రశ్నించారు. ఆయా పార్టీల నేతల మెడల్ని నొక్కి పట్టి బీజేపీలో చేరేలా ఒత్తిడి తెచ్చారని అన్నారు. దేశ రాజధానిలో కొలువుదీరిన నియంతృత్వ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు శివాజీ పార్కును వేదికగా చేసుకున్నామని శివసేన (ఠాక్రే) నేత ఉద్ధవ్ ఠాక్రే చెప్పారు. బీజేపీ ఓ గాలి బుడగ వంటిదని అంటూ ఈసారి దాని గాలి తీసేస్తామని అన్నారు. దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఎన్సీపీ (పవార్) అధినేత శరద్ పవార్ తెలిపారు. తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేసి గద్దె ఎక్కిన వారిని అధికారం నుండి తప్పించాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ దేశ భవిష్యత్తుకు ఆశాజ్యోతి అని డీఎంకే అధినేత, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అన్నారు.



హౌరాలో లోక్‌సభ నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి సబ్యసాచి ఛటర్జీ.



దక్షిణ కోల్‌కతా నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థి సైరా షా హలీమ్.

పశ్చిమబెంగాల్‌లో సీపీఐ(ఎం)అభ్యర్థుల్లో జోష్

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో సీపీఐ(ఎం)లోక్‌సభ అభ్యర్థుల్లో ఫుల్‌జోష్ కనిపిస్తోంది. ఇక్కడ ప్రకటించిన అభ్యర్థులు గల్లీగల్లీకి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. మోడీ ప్రభుత్వం తీరును ఎండగడుతూ..సామాన్యుడిపై పెరుగుతున్న భారాలను వివరించి మరీ ఓట్లు అడుగుతున్నారు.

త్రిపురలో సీపీఐ(ఎం), ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటన

- త్రిపుర తూర్పు లోక్‌సభ అభ్యర్థిగా రాజేంద్ర రియాంగ్
- రామ్‌నగర్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో రతన్ దాస్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



త్రిపుర తూర్పు (ఎస్‌టి రిజర్వ్‌డ్) లోక్‌సభ నియోజకవర్గానికి, అసెంబ్లీకి ఉప ఎన్నిక జరిగే రామ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సీపీఐ(ఎం) తన అభ్యర్థులను ప్రకటించింది. ఈ మేరకు సీపీఐ(ఎం) త్రిపుర రాష్ట్ర కమిటీ ప్రకటన విడుదల చేసింది. తూర్పు త్రిపుర నియోజకవర్గానికి పోటీ చేసేందుకు రాజేంద్ర రియాంగ్ బరిలోకి దిగనున్నారు. రామ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక అభ్యర్థిగా రతన్ దాస్ పోటీ చేయనున్నారు.

ఈడీ సమన్లను దాటవేసిన కేజ్రీవాల్



న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లను దాటవేశారు. ఢిల్లీ జలబోర్డులో అవక తవకలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆదివారం ఈడీ సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ సమన్లు చట్టవిరుద్ధమని, కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కేజ్రీవాల్ లక్ష్యంగా చేసుకునేం దుకు ఇడిని వినియోగిస్తోందని ఆప్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌పై నమోదైన రెండో కేసు ఇది కావడం గమనార్హం.

సత్యేందర్ జైన్ బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

లిక్కర్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ మాజీ మంత్రి సత్యేందర్ జైన్‌పై అభియోగాల రద్దు, బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. ఆయనను వెంటనే లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. సత్యేందర్ జైన్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ, అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి. రాజు వాదనలు విన్న అనంతరం కోర్టు జనవరి 17న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా తీర్పు వెల్లడించిన కోర్టు సత్యేందర్ జైన్ వెంటనే లొంగిపోవాలని ఆదేశించింది. ఢిల్లీ మాజీ మంత్రి సత్యేందర్ జైన్‌ను 2022 మే 30న ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. జైన్‌కు సంబంధం ఉన్న నాలుగు కంపెనీల ద్వారా మనీలాండరింగ్ చేశారని ఈడీ ఆరోపించింది. 2023 డిసెంబర్ 14న సత్యేందర్ జైన్‌కు వైద్యపరమైన కారణాలతో మంజూరైన మధ్యంతర బెయిల్‌ను సుప్రీంకోర్టు జనవరి 8 వరకు పొడిగించింది.

కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేల అనర్హతపై స్టేకు నిరాకరించిన సుప్రీం



సిమ్లా : హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఆరుగురు కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేల అనర్హత వేటు ఉత్తర్వులపై స్టే విధించేందుకు సోమవారం సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇటీవల నిర్వహించిన రాజ్యసభ ఎన్నికల్లో ఈ ఆరుగురు ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడటంతో అనర్హత వేటుకి గురైన సంగతి తెలిసిందే.

జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్ సింగ్ పఠానియా కార్యాలయానికి నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై నాలుగువారాల్లోగా స్పందించాలని కోరింది. వారి పిటిషన్‌పై తీర్పు పెండింగ్‌లో ఉన్నందున, రెబల్ ఎమ్మెల్యేలు ఓటు వేయడానికి లేదా అసెంబ్లీ కార్యకలాపాల్లో పాల్గొనడానికి అనుమతిలేదని తెలిపింది. ఖాళీగా ప్రకటించిన ఆరు స్థానాలకు ఉప ఎన్నికల కోసం ఈసీ నోటిఫై చేయడాన్ని పెండింగ్‌లో ఉంచాలా? వద్దా? అన్నది పరిశీలిస్తా మని ధర్మాసనం వెల్లడించింది. రెబల్ ఎమ్మెల్యేలు వారం రోజుల్లోగా తమ వాదనలు దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను మే 6కు వాయిదా వేసింది.

'పాలమూరు'కు

జాతీయహోదా

ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకు సాధ్యం కాదు

- ఆర్టీఐ కార్యకర్తకు సీడబ్ల్యూసీ జవాబు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడం కృష్ణా ట్రిబ్యునల్ తుదితీర్పు వచ్చేవరకు సాధ్యం కాదని ఆర్టీఐ కార్యకర్త రవికుమార్ దరఖాస్తునకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) స్పందించి జవాబిచ్చింది. ఆ ప్రాజెక్టు డీపీఆర్ ఇంకా పరిశీలనలోనే ఉందని చెప్పింది. తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి గత జనవరి నాలుగున కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిసి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వాలని ఇచ్చిన వినతిపత్రంపై జలశక్తిశాఖ ఏం చర్య తీసుకుందని అడిగిన ప్రశ్నకు స్పందించింది. 'కృష్ణానది పరీవాహక ప్రాంతంలో ప్రతిపాదించిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు సాంకేతిక ఆర్థిక సహకారానికి తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబరు 13, 2022న డీపీఆర్ కేంద్ర జలసంఘానికి సమర్పించిందని గుర్తు చేసింది. అది కేంద్రం పరిశీలనలో ఉంది. కేంద్ర ప్రభుత్వం అక్టోబరు ఆరు, 2023న కృష్ణా ట్రిబ్యునల్‌కు కొత్త విధివిధానాలను ప్రతిపాదించింది. కృష్ణా ట్రిబ్యునల్-1 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీల నీటితోపాటు అదనంగా చేసిన కేటాయింపులను, పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని కృష్ణానది పరీవాహక ప్రాంతానికి మళ్లించడానికి గోదావరి ట్రిబ్యునల్ చేసిన కేటాయింపులను రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేసే బాధ్యతలను తాజాగా ట్రిబ్యునల్‌కు అప్పగించారు. ఈ అంశం న్యాయస్థానం పరిధిలో ఉంది. దీంతో కృష్ణా ట్రిబ్యునల్ తుది తీర్పు వెలువడి, నోటిఫికేషన్ విడుదల చేసేవరకూ పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డీపీఆర్ పరిశీలన కుదరదు' అని కేంద్ర జలశక్తి శాఖ ఆర్టీఐ కార్యకర్తకు ఇచ్చిన సమాధానంలో స్పష్టం చేసింది.



మోడీ మార్క్ క్విడ్‌ప్రోకో

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడిన సంబంధాలు కూడా బట్టబయలయ్యాయి. మేఘా ఇంజినీరింగ్ అనే మరో కంపెనీ రూ.1,200 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. దేశాభివృద్ధిలో ఈ కంపెనీ నిర్వహిస్తున్న పాత్రను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసించారు కూడా. ఈడీ దాడుల తర్వాతే ఈ కంపెనీ బాండ్లను కొనుగోలు చేసింది. 2019 అక్టోబరులో మేఘాపై ఐటీ అధికారులు దాడులు చేశారు. ఆ తర్వాత అది బాండ్ల కొనుగోలుపై పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది. ప్రతిఫలంగా కేంద్రంలోని బీజేపీ, తెలంగాణలోని బీఆర్ఎస్ ప్రభుత్వాల నుండి అనేక ప్రాజెక్టుల కాంట్రాక్టులు పొందింది.

లాభాల కంటే అనేక రెట్ల ఖర్చు

పలు కంపెనీలు తాము పొందిన లాభాల కంటే పది నుండి వంద రెట్లు అధికంగా డబ్బు ఖర్చు చేసి బాండ్లు కొనుగోలు చేయడం గమనార్హం. కొన్ని కంపెనీలు తాము పొందిన దాని కంటే ఎక్కువ సొమ్మే ఖర్చు చేసి ఉండవచ్చు. లేదా బడా కార్పొరేట్ సంస్థలు రాజకీయ పార్టీలకు విరాళాలు అందించడానికి వాటిని వాడుకొని ఉండవచ్చు.

పలు సంస్థలు వ్యతిరేకించినా...

వాస్తవానికి బాండ్ల పథకాన్ని ఎన్నికల కమిషన్, ఆర్‌బీఐ, ఆర్థిక శాఖకు చెందిన కొందరు అధికారులు వ్యతిరేకించారు. అయితే దీనిని పరిగణనలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని తీసుకొచ్చింది. లోక్‌సభలో తనకున్న మెజారిటీని ఆసరాగా చేసుకొని మోడీ ప్రభుత్వం పలు సంస్థల అభిప్రాయాలను బేఖాతరు చేసింది.

సంప్రదింపుల ప్రక్రియకు తిలోదకాలు ఇచ్చింది. కేంద్ర దర్యాప్తు సంస్థల దాడులు ఎదుర్కొన్న 30 కంపెనీలు అధికార బీజేపీకి ఏ విధంగా నజరానాలు సమర్పించుకున్నదీ న్యూస్ మినిట్ అనే పోర్టల్ బయటపెట్టింది. ఇది దోపిడీ మినహా మరొకటి కాదు. స్వాతంత్ర్యానంతరం ఇలా ఎన్నడూ జరగలేదు.

నవతెలంగాణ

మతాలు విభేదిస్తాయి. రాజ్యాలు విచ్ఛిన్నమవుతాయి.
శాస్త్ర విషయాలు మాత్రమే కాలాతీతంగా నిలుస్తాయి - ఉలుగ్ బేగ్

మంగళవారం 19 మార్చి 2024
www.navatelangana.com

ఓట్లు దండుకోడానికేనా..?

సంపాదకీయం

ప్రపంచంలో ఎక్కడైనా పౌరసత్వం జన్మత: లభిస్తుంది. ఇది సహజ పౌరసత్వం. ఇతర దేశాల నుంచి వచ్చి స్థిరపడిన వారికి ఇచ్చేది సహజకృత పౌరసత్వం. కానీ దేశచరిత్రలో తొలిసారిగా భారత పౌరసత్వ అర్హత పరీక్ష మతం ప్రాతిపదికన జరగబోతుంది. ఈ దేశంలో నివసించే వారంతా భారత పౌరులేనని రాజ్యాంగం ప్రవచిస్తుంటే, ఒకమతం వారు మాత్రం వేరు అంటూ ప్రస్తుత పాలకులు విభజన రాజకీయాలతో రాజ్యాంగాన్నే అవమానిస్తున్నారు. రామజన్మభూమి, కాశ్మీర్ వంటి అంశాలన్ని ముగిసిపోవడంతో ఈ ఎన్నికల తాజా అస్త్రంగా నాలుగేండ్లుగా కోల్డ్ స్టోరేజిలో పెట్టిన పౌరసత్వ చట్ట సవరణ-2019కి ఎన్నికల ముంగిట మోడీ ప్రభుత్వం రూల్స్ రూపొందించింది.

> చట్టం ముందు అందరూ సమానమే అని మన రాజ్యాంగం చెబుతోంది. దానిలోని ఆర్టికల్ 14 ప్రకారం కులం, మతం, రంగు, జాతి, ప్రాంతం, భాష ఆధారంగా ఎవరిపట్ల వివక్ష ఉండకూడదు. కాని సీఏఏను తీసుకువస్తున్నదెందుకు? కనుక ఇది రాజ్యాంగ విరుద్ధం. రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చే అధికారం పార్లమెంట్‌కు కూడా లేదని కేశవానంద భారతి కేసు తీర్పులో సుప్రీంకోర్టు ఎప్పుడో స్పష్టం చేసింది. తమ రాజకీయ ప్రభావం విస్తరించుకోవడం తప్ప ఇవేవీ పట్టని మన పాలకుల మతాన్ని అడ్డగోలుగా తమ ప్రయోజనాలకు వినియోగిస్తున్నారు.

లౌకిక భారతాన్ని విచ్ఛిన్నం చేసేందుకు వినాశకర చట్టాన్ని తీసుకువచ్చిందనడంలో ఎలాంటి సందేహం లేదు. మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి ఉపక్రమించే ఈ చట్టం దేశ సమగ్రత, సమైక్యతకు గొడ్డలిపెట్టు. ఎన్నికల్లో లబ్ధిపొందాలన్న యావ తప్ప ప్రజలకు మేలుచేసే ఏ చట్టాలను ఈ ప్రభుత్వం ఏరోజూ చేసిన పాపాన పోలేదు. వాస్తవానికి ఈ చట్టానికి వ్యతిరేకంగా 2019లోనే దేశ వ్యాప్తంగా ఆందోళనలు మిన్నంటాయి. ప్రభుత్వ నిరంకశ త్వానికి దాదాపు అనేక మంది బలయ్యారు కూడా. అప్పట్లో తాత్కాలికంగా వెనక్కితగ్గి, మరల ఎన్నికల ముంగిట అందునా రంజాన్ ఉపవాసాలు ప్రారంభానికి ముందు రోజున నోటిఫై చేయడం సంఘ్ పరివార్ దుష్ట ఎజెండాకు నిదర్శనం.

రోజురోజుకూ పెరిగిపోతున్న ధరలు, నిరుద్యోగం, కుంగిపోతున్న ఆర్థిక వ్యవస్థ లాంటి అంశాలన్నీ పక్కనపెట్టి మతపరమైన సున్నితాంశాలను తెరపైకి తెచ్చి భావోద్వేగాలను రెచ్చగొట్టడం వల్లే ప్రయోజనం పొందాలనేది బీజేపీ కుతంత్రం. 2019లో ఎన్నికల ముందు పుల్వామా, సర్జికల్ స్ట్రైక్స్, దేశభక్తి లాంటి అంశాలను ముందుకుతెచ్చినట్టే, ఇప్పుడూ సిఎఎ లాంటి అంశాలతో లబ్ధిపొందాలని ఆ పార్టీ చూస్తోంది. పౌరసత్వ



సవరణ చట్టాన్ని 2019 డిసెంబర్ 11న పార్లమెంట్‌లో ప్రతిపక్షాల బహిష్కరణ మధ్య అత్యంత అప్రజాస్వామిక రీతిలో ఆమోదింపజేసుకుంది. ఎన్‌డిఎ భాగస్వాములతో పాటు, బీఆర్‌ఎస్ ఎంపీలు సైతం ఆనాడు దీనికి అనుకూలంగా ఓటు వేశారు. ఈ చట్టం ప్రకారం 2014 డిసెంబరు 31కి ముందు పాకిస్థాన్, అఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌ల నుండి మనదేశానికి వలస వచ్చిన హిందువులు, బౌద్ధులు, జైనులు, సిక్కులు, క్రైస్తవులు, పార్శీలకు భారత పౌరసత్వం ఇస్తారు. ముస్లింలకు మాత్రం ఇవ్వరు. రాష్ట్రాల్లో పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకునే వారి గుర్తింపు, పేర్ల నమోదు క్రమం నుండి రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర లేకుండా చేయడం చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన రాష్ట్ర ప్రభుత్వాలను మినహాయించింది. ఇది భారత ఫెడరల్ వ్యవస్థ స్ఫూర్తికే విరుద్ధం.

ఈ చట్టాన్ని మూడు దేశాలకే పరిమితం చేయడం, మతం ఆధారంగా తీసుకురావడం 1955లో తీసుకొచ్చిన సీఏఏ చట్టానికి, రాజ్యాంగ మౌలిక స్వరూపానికి ఇది పూర్తి వ్యతిరేకం. రాజ్యాంగంలోని 19వ అధికరణం మత పరమైన స్వేచ్ఛ ఇస్తున్నప్పుడు ముస్లిములకు తప్ప ఇతరులకే పౌరసత్వం ఇస్తామని చెప్పడం రాజ్యాంగ ఉల్లంఘన కాదా? శ్రీలంకలో దశాబ్దాలుగా మతపరమైన హింసను ఎదుర్కొంటున్న శ్రీలంక హిందువులను ఎందుకు మినహాయించారు? ఇది తమిళల పట్ల వివక్షా? ఇప్పుడు ముస్లిములను కాదన్నవారు రేపు క్రైస్తవులను, ఇతర మైనార్టీలను పొమ్మనరన్న గ్యారంటీ ఏంటి? వంటి ప్రశ్నలు కొకోల్లలు.

చట్టం ముందు అందరూ సమానమే అని మన రాజ్యాంగం చెబుతోంది. దానిలోని ఆర్టికల్ 14 ప్రకారం కులం, మతం, రంగు, జాతి, ప్రాంతం, భాష ఆధారంగా ఎవరిపట్ల వివక్ష ఉండకూడదు. కాని సీఏఏను తీసుకువస్తున్నదెందుకు? కనుక ఇది రాజ్యాంగ విరుద్ధం. రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చే అధికారం పార్లమెంట్‌కు కూడా లేదని కేశవానంద భారతి కేసు తీర్పులో సుప్రీంకోర్టు ఎప్పుడో స్పష్టం చేసింది. తమ రాజకీయ ప్రభావం విస్తరించుకోవడం తప్ప ఇవేవీ పట్టని మన పాలకులు మతాన్ని అడ్డగోలుగా తమ ప్రయోజనాలకు వినియోగిస్తున్నారు. కర్నాటక ఎన్నికల సమయంలో 'జై భజరంగి' అంటూ ఓట్లు వేయాలని ప్రధానమంత్రే స్వయంగా పిలుపునిచ్చారు. 'పాకిస్తాన్‌కు వెళ్లండి.. లేదా కబరిస్థాన్‌కు వెళ్లండి' అంటూ వీరంగం వేయడం, బుల్డోజర్లతో నివాసాలను కూల్చివేయడం.. 'కమల' నాయకత్వంలోని ప్రభుత్వాలకు నిత్యకృత్యంగా మారిపోయాయి. 370 సీట్లు ఇవ్వండి.. రాజ్యాంగాన్నే మార్చేస్తాం.. సెక్యులర్ దేశంగా భారత్‌ను ఉంచం అని బీజేపీ ఎంపీ అనంత హెగ్డే అంటున్నారంటే ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు. సీఏఏను అమలు చేయబోమని ఇప్పటికే కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు ప్రకటించగా, మరికొన్ని రాష్ట్రాలు అదే బాటలో నడుస్తున్నాయి. భిన్న మతాలు, ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులకు నిలయమైన మన దేశానికి ఈ చట్టం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. మత మారణహోమాన్ని రగిలించే మతోన్మాదశక్తుల ఆట కట్టించేందుకు యావద్భారతం ఐక్యంగా పెను కెరటమై లేవాలి. విభజన రాజకీయాలను తిప్పికొట్టాలి.

పౌరసత్వ చట్టం ఎన్నికల ఎత్తుగడే

నేడు మోడీ సర్కార్ ఫాసిస్టు పద్ధతులలో దేశ ప్రజల మీద విరుచుకు పడుతోంది. అందుకు తాజా ఉదాహరణే పౌరసత్వ చట్టం-2019. ఇప్పుడు దేశ ప్రజలెదుర్కొంటున్న సంక్షోభం ఆధునిక భారతదేశ చరిత్రలోనే చాలా ప్రత్యేకమైనది. ఇలాంటిది గతంలో ఎన్నడూ ఎదురుకాలేదు. ముస్లిం, దళిత, ఆదివాసి, వామపక్షాలకు వ్యతిరేకంగా ఫాసిజం పనిచేస్తుందని అనుకోకూడదు. కొన్ని వందల వేల ఏండ్లుగా భారత సమాజం ఏర్పరుచుకున్న భిన్నత్వంలో ఏకత్వం, భిన్నసంస్కృతుల సహజీవనం, భారతీయ జీవన విధనమైన లౌకికతత్వం లాంటి గొప్ప విలువలను మోడీ సర్కార్ నేడు ధ్వంసం చేస్తూ ఉంది. అయితే ఈ ఫాసిజం ఇప్పటికిప్పుడు మొదలు కాలేదు. దీనికి బీజం 1925లో ఆరెస్సెస్ పుట్టుకతో పడింది. ఇది 2014లో బీజేపీ అధికారంలోకి రావటంతో దీని అసలు రూపం బయటపడింది. చరిత్రలో 1920 దశకంలో యూరప్‌లో ఫాసిజం పుట్టింది. సామ్రాజ్య వాదుల దోపిడీని విస్తరించి, మరింత దోచుకోవటమే దీని పని. చివరకు కమ్యూనిస్టుల (స్టాలిన్) చేతిలో చావుదెబ్బ తిన్నది నాజీయిజం. దేశంలో నేటి బ్రాహ్మణీయ ఫాసిజం ఆర్థిక దోపిడీ శక్తులతో చేతులు కలిపి (అదానీ, అంబానీ) సంపద



పెరుగుదల కోసమే అధికారంలో ఉన్న పార్టీ బడితెగించి మరీ పనిచేస్తోంది. మొత్తం ఫాసిజాన్ని ఆర్థిక కోణంలో చూస్తే తప్ప సంఘ్ పరివార్ దుర్మార్గాలు అర్థం కావు. ఈ శక్తులు నిత్యావసరాల ధరలు, పేదరికం, నిరుద్యోగం, ద్రవ్యో ల్బణం, రైతుల ఆత్మహత్యలు, దళిత, ఆదివాసి, మైనారిటీలపై అత్యాచారాలు, హత్యలపై ఏనాడు మాట్లాడదు. ప్రజ లకు దక్కాల్సిన సహజవనరుల దోపిడీని ప్రశ్నించదు. పై పెచ్చు రాజ్యాంగం ద్వారా నిర్మితమైన వ్యవస్థలను నిర్వీర్యపరచి, దుర్వినియోగం చేస్తూ ఉంది. ఇదంతా దేశభక్తి ముసుగులో చేయడం గమనించాలి.

కలిసి మెలిసి జీవిస్తున్న భిన్నమతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టటం ద్వారా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధిపొంది, అధికారంలోకి వచ్చేందుకు బీజేపీ ప్రభుత్వం ఈ ఎన్నికలకు ముందు వివాదాస్పద పౌరసత్వచట్టం తెచ్చింది. గత పదేండ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ గతంలో ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కింది. మంచి పనులు చెప్పుకోవటానికి ఏమి లేక ఇప్పుడు ఏ మాత్రం అవసరం లేని దుర్మార్గ పౌరసత్వచట్టం తెచ్చి, కలిసి జీవిస్తున్న ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తోంది. తద్వారా ప్రజల మౌలిక సమస్యలపై నుంచి దృష్టి మరలిస్తోంది. అలాగే హిందూ ప్రజల ఓట్లను మతం మత్తులో పోల్ చేసుకొని తిరిగి అధికారంలోకి దావటానికే ఈ పన్నాగం తప్ప వేరే ఏమి లేదు. ముస్లిం మెజారిటీ దేశాలైన ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో మతపరమైన పీడనకు గురైన వారు భారతదేశంలోకి ప్రవేశించిన హిందూ, సిక్కు, తదితర మతాల వారికి భారత పౌరసత్వం ఇస్తారట. కానీ ముస్లింలకు ఇవ్వరట. శ్రీలంక, భూటాన్ నుంచి వలస వచ్చిన వారిని కూడా చేర్చలేదు. ఎందుకంటే ఈ రెండు దేశాలు బౌద్ధ మతదేశాలు. అలాగే మయన్మార్‌లో రోహింగ్యాలు పీడనకు గురౌ తున్నారు. వీరికి కూడా స్థానం లేదు. చట్టం ముందు అందరూ సమానులేనని చెప్పే రాజ్యాంగంలోని 14వ అధికరణ ప్రకారం మతం ఆధారంగా పౌరసత్వం ఇచ్చే అవకాశం లేదు. ఆచరణలో ఈ చట్టం ముస్లిం మతస్తులలో అభద్రతా భావం పెరిగిపోతూ ఉంది. ఇప్పటికే ముస్లింలను రెండవశ్రేణి పౌరులుగా చూస్తున్నారు. ఈ చట్టం అమలు ద్వారా ముస్లింలతో పాటు అధిక సంఖ్యలో హిందువులు కూడా ఇబ్బంది పడతారు. ముఖ్యంగా పేదలు, ఎస్సీ,ఎస్టీ ఆదివాసీలు నష్టపోతారు.

మౌలికంగా ఈ చట్టం రాజ్యాంగ వ్యతిరేకమైనది. పౌరసత్వం సవరణా చట్టం - 2019 స్పష్టంగా ఆరు మతాల పేర్లు ప్రస్తావించింది. మిగిలిన మతాల పట్ల ముఖ్యంగా ముస్లిం మతస్తుల పట్ల వివక్షను ప్రదర్శించింది. రాజ్యాంగంలోని లౌకిక భావనకు, ప్రవేశికకు, వ్యతిరేకమైనది. ప్రధానంగా నాలుగు ప్రాథమిక హక్కులను ఈ చట్టం ఉల్లంఘిస్తున్నది. అధికరణ- 14 చట్టం ముందు పౌరులందరూ సమానమే. అధికరణ-15 రాజ్యం ఏ వ్యక్తి పట్ల మత ప్రాతిక మీద వివక్ష చూపకూడదు. అధికరణ-16 అవకాశాలలో పౌరులందరి మధ్య సమానత్వం పాటించాలి. మత ప్రాతిపదిక మీద అవకాశాలు నిరాకరించకూడదు. అధికరణ-25 ఏ వ్యక్తికైనా మత స్వేచ్ఛకు హామీ ఇస్తుంది. ఈ చట్టం ఈ హక్కును ఉల్లంఘిస్తున్నది. మొత్తంగా ఈ చట్టం రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విఘాతం కలిగిస్తున్నది, సమాజాన్ని విడదీస్తున్నది. కపటంతో కూడిన ఈ చట్టం మెజారిటీ మతం వారి ఆధిపత్యం కొనసాగిస్తూ, ముస్లిం ప్రజలను వివక్షకు గురిచేస్తున్నది. బీజేపీ ఎంతో కాలంగా ప్రయత్నిస్తున్న 'హిందూ రాష్ట్ర'ను ఏర్పాటుచేసే ఉద్దేశమే ఈ చట్టం. ఈ చట్టం రాజ్యాంగంలో పొందు పరచిన విలువలను, హక్కులను హరిస్తున్నది. కాబట్టి ప్రజలంతా ముక్త కంఠంతో వ్యతిరేకించాలి. దేశం నెత్తిన ఫాసిస్టు పాలనను రుద్దే ప్రభుత్వాన్ని సమైక్యంగా ఓడించాలి. మానవ వ్యతిరేకమైనవన్నీ చరిత్రలో మట్టి కరిచాయి. ఈ శక్తులు కూడా అంతే.

-షేక్ కరిముల్లా, 9705450705.

పెట్టుబడిదారుల గుప్పెట్లో శాస్త్ర విజ్ఞాన పురోగతి



ప్రభాత్ పట్నాయక్

గత సహస్రాబ్దిలో శాస్త్ర విజ్ఞానంలో జరిగిన వికాసం వెనుక ఒక పొసగని అంశం ఉంది. మామూలుగానైతే ఈ శాస్త్ర విజ్ఞాన వికాసం మానవుల స్వేచ్ఛను చాలా ఎక్కువ స్థాయిలో పెంపొందించగల శక్తి కలిగివుంది. మనిషికి, ప్రకృతికి నడుమ ఉన్న గతితార్కిక వైరుధ్యంలో మానవుడి సామర్థ్యాన్ని అది పెంచగలదు. నిరంతరం తనను తాను ప్రశ్నించుకుంటూ, ఆ ప్రశ్నలకు సమాధానాలను అన్వేషిస్తూ ఆ క్రమంలో శాస్త్రీయ విజ్ఞానం, కార్యాచరణ అనంతంగా అభివృద్ధి చెందుతూనే వుంటుంది. ఈ మొత్తం ప్రక్రియ అంతా మానవులు సమిష్టిగా విముక్తి పొందేందుకు దోహదం చేస్తుంది. కాని శాస్త్ర విజ్ఞాన అభివృద్ధి ద్వారా మానవులు పొంద వలసిన స్వేచ్ఛ మాత్రం చాలావరకూ ఆచరణ రూపం దాల్చలేదు. పైగా, కొద్దిమంది తక్కిన మానవులమీద, సమాజాలమీద సాగిస్తున్న ఆధిపత్యాన్ని మరింత బలంగా కొనసాగించడానికి ఈ శాస్త్రవిజ్ఞాన వికాసం తోడ్పడుతోంది. అంటే మానవుల స్వేచ్ఛను మరింత పెంపొం దించడానికి తోడ్పడవలసిన శాస్త్ర విజ్ఞానం ఆ మానవుల స్వేచ్ఛను మరింత కుదించ డానికి, కొద్దిమంది ఆధిపత్యాన్ని పెంచడానికి తోడ్పడుతోంది. ఇదే ఆ పొసగని అంశం.

ఒకప్పుడు సమాజం (యూరపియన్ సమాజం) చర్చి ఉక్కుపిడికిలిలో ఇరుక్కుని ఉండేది. శాస్త్రవేత్త గెలిలియో చేత బల వంతంగా దైవప్రార్థన చేయించిన వైనం గుర్తుకు తెన్చుకోవచ్చు. అటువంటి ఉక్కుపిడికిలిని బద్దలుగొట్టిన తర్వాతనే శాస్త్ర విజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందడం జరిగింది. ఐతే ఇదంతా బూర్జువావిప్లవంలో భాగంగా, ఫ్యూడల్ వ్యవస్థను కూలదోసే క్రమ ంలో భాగంగా జరిగింది. ఇందుకు 1640 నాటి ఇంగ్లీషు విప్లవం ఒక ఉదాహరణ. అంటే యూరప్‌లో ఆధునిక శాస్త్రవిజ్ఞానం అభివృద్ధి మొదటినుంచీ పెట్టుబడిదారీ అభివృద్ధి తో విడదీయలేనంతగా ముడిపడివుంది. అందుచేత శాస్త్ర పరిశోధనల ఫలితాలను ఏ ప్రయోజనాలకోసం వినియోగించాలనేది అప్పటినుంచీ పెట్టుబడిదారీ వర్గమే ప్రధానంగా నిర్ణయిస్తూవస్తోంది.

దీని ప్రభావం తాత్విక వాదనలపై కూడా పడింది. అకీల్ బిల్‌గ్రామీ వంటి తత్వవేత్తలు ఈ ధోరణి పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ ధోరణి ఏమిటి ? ప్రకృతిని ఒక జడ పదార్థంగా పరిగణించడం, అటువంటి జడత్వాన్నే ప్రపంచంలో వివిధ మారుమూల ప్రాంతాల్లో జీవిస్తున్న ఆదివాసీలకు, స్థానిక తెగలకు కూడా ఆపాదించడం. ప్రకృతి శక్తులపై పశ్చిమ దేశాల ఆధిపత్యం (శాస్త్రవిజ్ఞానం ద్వారా) సమర్థనీయమేనని, దానితో బాటు మారుమూల ప్రాంతాల ప్రజలమీద కూడా సామ్రాజ్య వాద దేశాల ఆధిపత్యం న్యాయమేనని ఈ ధోరణిని అందిపుచ్చుకున్న తత్వవేత్తలు చెప్తున్నారు. అంటే వాళ్ళ సామ్రాజ్యవాదాన్ని బలపరుస్తున్నారన్నమాట.

మానవులకు సంపూర్ణ స్వేచ్ఛను ఇవ్వగల శాస్త్ర విజ్ఞానం పూర్తి ఫలితాలను పొందాలంటే పెట్టుబడిదారీ వ్యవస్థను దాటి ముందుకు పోవడమే మార్గం అని ఈ యుగంలో గొప్ప గొప్ప శాస్త్రవేత్తలు గ్రహించారు. అందుకే, పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోసే పోరాటాలు జరిగినప్పుడు వారంతా సోషలిజం వైపు నిలిచారు. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ అటువంటి శాస్త్రవేత్తల్లో ఒకరు. అతడు సోషలిజాన్ని గట్టిగా సమర్థించడమే గాక, రాజకీయ కార్యకలాపాల్లో, సభల్లో కూడా పాల్గొనేవాడు. అందుచేత అమెరికన్ గూఢచారి సంస్థ ఎఫ్‌బిఐ అతడి చర్యలను రహస్యంగా కనిపెట్టడానికి, ఎప్పటికప్పుడు రిపోర్టులు పంపడానికి గూఢచారులను నియమించింది. ఇది ఇప్పుడు అందరికీ తెలిసిన విషయమే. అతడి భావాల కారణంగానే ఆటం బాంబు తయారు చేయడానికి ఉద్దేశించిన మాన్‌హట్టన్ ప్రాజెక్టులో ఐన్‌స్టీన్‌ను భాగస్వామిని చేయడానికి భద్రతా కారణాల సాకుతో అనుమతినివ్వలేదు. ఐన్‌స్టీన్ మాదిరి గానే 20వ శతాబ్దపు అత్యుత్తమ శాస్త్రవేత్తలలో బ్రిటన్‌కు చెందిన జె.డి బెర్నెల్ నుండి, జోసెఫ్ నీధం, జెబిఎస్ హాల్డేన్, హైమన్ లెవీ, జిహెచ్ హార్డీ, డొరొతీ హాడ్జ్‌కిన్, మరెందరో వామపక్ష ఉద్యమాలలో భాగస్వాములయ్యారు.

నయా ఉదారవాదం అమలు కావడంతో పరిస్థితిలో మౌలికమైన మార్పు వచ్చింది. శాస్త్రవిజ్ఞానం ఒక సరుకుగా మారింది. శాస్త్ర పరిశోధనలకు నిధులు సమకూర్చే బాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకుంది. ఆ పనిని కార్పొరేట్లకు అప్పగించింది. దీని వలన పెట్టుబడిదారీ వ్యవస్థను అధిగమించి శాస్త్రవిజ్ఞానం పురోగమించాలనే తన రాజకీయ భావాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం శాస్త్రవేత్తకు బాగా తగ్గిపోయింది. నిధులను సమకూర్చే ప్రైవేటు దాతలకు ఆమోద యోగ్యంగా ఉండే శాస్త్ర వేత్తలు మాత్రమే రిసెర్చి ప్రాజెక్టులలో భాగం కావడానికి అనుమతి పొందగలుగుతారు. సోషలిస్టు భావాలపట్ల విశ్వాసం కలిగి వుండడం శాస్త్రవేత్తకు ఉపయోగకరంగా ఉండే అంశంగా లేదు. దాతల నుండి విరాళాలను సేకరించగల సామర్థ్యం ఉంటేనే యూనివర్సిటీలలో పదవులు దొరుకుతాయి. ఇంతవరకూ విద్యారంగంలో తమ భావాలను స్వేచ్ఛగా వెల్లడించే వీలుండేది. ఇప్పుడు ఆ విషయంలో కూడా పరిమితులు ఏర్పడ్డాయి. శాస్త్రవిజ్ఞానం ఒక సరుకుగా మారడం అంటే శాస్త్రవేత్తలు రాజకీయంగా పాలకవర్గాలకు అనుగుణంగా వ్యవహరించాల్సిన తప్పనిసరి పరిస్థితి ఏర్పడడం. తన పరిశోధన ద్వారా మానవులను మరింత స్వేచ్ఛా ప్రపంచం వైపు నడిపించాలనే లక్ష్యం కలిగివుండే హక్కు శాస్త్రవేత్తలకు లేకుండా పోతోంది. అందుచేత జరిగే శాస్త్ర పరిశోధనల పర్యవసానాలేమిటో పెద్దగా చర్చ జరగకుండానే వాటిని స్వీకరించడం, అమలు చేయడం జరుగుతోంది. ఆ విధంగా ఆలోచనా రహితంగా నూతన శాస్త్రవిజ్ఞానాన్ని అమలులో పెట్టడం అనేది



నేడు మన కళ్ళముందే కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ - ఎఐ) విషయంలో జరుగుతోంది. ఎఐని అమలు చేయడం వలన అనేక పర్యవసానాలు కలగవచ్చు. కాని ప్రస్తుతం నేను ఒక్కదాని గురించి మాత్రమే ఇక్కడ చర్చిస్తాను. అది ఎఐ ఫలితంగా కలిగే భారీ నిరుద్యోగం. ఈ మధ్య ఎఐ అమలును వ్యతిరేకిస్తూ హాలీవుడ్ స్క్రిప్ట్ రైటర్లు చేసిన సమ్మె పలువురి దృష్టిని ఆకట్టుకుంది. మానవ శ్రమను దేనినైనా చేయగల యంత్ర పరికరం వస్తే అది మానవులను శ్రమ నుండి విముక్తి చేస్తుంది. లేదా అదే మనుషులతో మరింత ఎక్కువ ఉత్పత్తిని అదే సమయంలో చేయించగలుగుతుంది. ఆవిధంగా ప్రజానీకానికి మరింత ఎక్కువ సరుకులను, సేవలను అందించగలుగుతుంది. కాని పెట్టుబడిదారీ వ్యవస్థలో మానవులకు బదులు వినియోగించగల కొత్త పరికరం ఏది వచ్చినా అది మానవుల కష్టాలను పెంచడానికే దారి తీస్తుంది. ఒకానొక పరికరం మానవుల ఉత్పాదకతను రెట్టింపు చేయగలుగుతుంది అనుకోండి. పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రతీ పెట్టుబడిదారుడూ ఆ పరికరాలను వినియోగించి తనవద్ద పనిచేసే ఉద్యోగులలో సగం మందిని ఉద్యోగాలనుండి తొలగి స్తాడు. దీని ఫలితంగా కార్మికుల రిజర్వు సైన్యం (నిరుద్యోగం) రెట్టింపు ఔతుంది. అంతే కాక, ఉద్యోగాలు చేస్తున్న కార్మికుల జీతాలు కూడా ఏమీ పెరగవు. అందుచేత వేతనాలకు చెల్లించే మొత్తం సగానికి సగం తగ్గుతుంది. ఇంకోపక్క ఉత్పత్తి అయిన సరుకులో మిగిలిపోయేది పెరుగుతుంది. ఉత్పత్తి అయిన సరుకుకు సరిపడా డిమాండ్ లేనందువలన ఉత్పత్తిని తగ్గించ వలసి వస్తుంది. అప్పుడు నిరుద్యోగం మరింత పెరుగుతుంది.

ఇంగ్లీషు ఆర్థికవేత్త డేవిడ్‌రికార్డో సాంకేతిక స్థాయి పెరిగితే డిమాండ్ తగ్గి, దాని ఫలితంగా నిరుద్యోగం అదనంగా పెరుగుతుంది అన్న వాదనను గుర్తించలేదు. అతడు 'సే' యొక్క సూత్రాన్ని బలంగా నమ్మాడు." కొత్త సాంకేతిక పరిజ్ఞానం వచ్చి నందువలన పెట్టుబడిదారుడికి మిగులు అదనంగా వస్తుంది. దానిని అతడు మళ్ళీ పెట్టుబడి పెడతాడు. అందుచేత అదనపు ఉద్యోగాల కలుగుతాయి. సాంకేతిక పరిజ్ఞానం కొత్తగా వచ్చినందువలన మార్కెట్‌లో డిమాండ్ ఏమీ తగ్గిపోదు. ఒకవేళ తగ్గినా అది తాత్కాలికమే. కొత్త పెట్టుబడులు రాగానే మళ్ళీ ఉపాధి పెరుగుతుంది. "అంతేగాక, సాంకేతిక పరిజ్ఞానం కొత్తగా ప్రవేశపెట్టక మునుపు ఉన్న ఉద్యోగాలకంటే అదనంగా ఉద్యోగాలు వస్తాయి." - ఇదీ సే సూత్రం సారాంశం. ఐతే ఈ సే సూత్రం ఆచరణలో వర్తించదు. మార్కెట్ ఎంతమేరకు పెరిగే అవకాశం ఉంది అన్నదానిని బట్టి పెట్టుబడులు అదనంగా వస్తాయి తప్ప సరుకు అమ్ముడుపోతే ఎంత లాభం వస్తుంది అన్నదానిని బట్టి కాదు. (ఒకవేళ ఇంతవరకూ విస్తరించని కొత్త మార్కెట్లకు విస్త రించే అవకాశం ఉంటే - వలస పాలన కాలంలో మాదిరిగా, లేక, మార్కెట్‌లో డిమాండ్ పడిపోయినప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకుని డిమాండ్ ను నిలబెట్టే చర్యలు తీసుకునే వీలుంటే అప్పుడు కొత్త టెక్నాలజీ వలన అదనపు నిరుద్యోగం రాకపోవచ్చు) సంపన్న పశ్చిమ దేశాల్లో కొత్త టెక్నాలజీ ప్రవేశం అదనపు నిరుద్యోగానికి దారి తీయకపోడానికి కారణం (1) వాళ్ళకి వలసదేశాల మార్కెట్లు అందుబాటులో ఉండడం, (దాని వలన కొత్త టెక్నాలజీ ప్రవేశం సంపన్న పశ్చిమ దేశాలలో కాకుండా వలసదేశాలలో భారీ నిరుద్యోగానికి దారి తీసింది. చిన్నచిన్న పరిశ్రమలు, చేతివృత్తులు దివాలా తీశాయి) అంటే నిరుద్యోగాన్ని వలసదేశాలకు ఎగుమతి చేశారన్నమాట. (2) మొదటి ప్రపంచ యుద్ధం వచ్చే వరకూ దాదాపు 19వ శతాబ్దం అంతకాలమూ యూరప్ నుంచి భారీగా కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లకు వలసలు నడిచాయి. దాని వలన యూరప్‌లో నిరుద్యోగం తలెత్తినా, అది నిలవలేదు.

కాని ఈ రోజు పరిస్థితి పూర్తిగా భిన్నం. వలసవిధానం ఉనికిలో లేకపోవడం అనేది ఒక్కటే తేడా కాదు. సంపన్న పశ్చిమ దేశాలలో తగ్గే డిమాండ్‌నంతటినీ భర్తీ చేయగల స్థితిలో మూడో ప్రపంచ దేశాలు లేవు. అదే విధంగా నయా ఉదారవాద విధానాల అమలు కారణంగా ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకోలేదు. ఎఫ్‌ఆర్‌బిఎం చట్టం విధించిన పరిమితులు, సంపన్నులమీద అధిక పన్నులు విధించకూడదన్న ఆంక్షలు ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచుకునేందుకు లేకుండా కట్టడి చేస్తున్నాయి. ఇక కార్మికులమీద అదనపు పన్నులు వేస్తే దాని వలన స్థూల డిమాండ్ ఏమీ పెరగదు. అందుచేత పెట్టుబడివారీ విధానం కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో కృత్రిమ మేధస్సును వినియోగిస్తే అనివార్యంగా భారీగా నిరుద్యోగం పెరుగు తుంది. ఇదే సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో ఏవిధంగా ఉంటుందో చూడండి. ఏ రకమైన యాంత్రీకరణ అయినా, ఎఐ ని సైతం వినియోగించినా, అక్కడ కార్మికుల చాకిరీ తగ్గుతుంది కాని ఉపాధి పోదు. ఇక ఉత్పత్తి ఎంత జరగాలో, వేతనాలు ఏ స్థాయిలో ఉండాలో కేంద్రీకృతంగానే నిర్ణయించడం జరుగుతుంది. కనుక మార్కెట్‌లో డిమాండ్ పడిపోదు. అందుచేత ఏ నష్టమూ కలగని రీతిలో కృత్రిమ మేధస్సును వినియోగించాలంటే అందుకు ఈ పెట్టుబడిదారీ వ్యవస్థను అధిగమించి సోషలిజంవైపు పోవడం ఒక్కటే మార్గం.

(స్వేచ్ఛానుసరణ)

> మానవులకు సంపూర్ణ స్వేచ్ఛను ఇవ్వగల శాస్త్ర విజ్ఞానం పూర్తి ఫలితాలను పొందాలంటే పెట్టుబడిదారీ వ్యవస్థను దాటి ముందుకు పోవడమే మార్గం అని ఈ యుగంలో గొప్ప గొప్ప శాస్త్రవేత్తలు గ్రహించారు. అందుకే, పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోసే పోరాటాలు జరిగినప్పుడు వారంతా సోషలిజం వైపు నిలిచారు. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ అటువంటి శాస్త్రవేత్తల్లో ఒకరు. అతడు సోషలిజాన్ని గట్టిగా సమర్థించడమే గాక, రాజకీయ కార్యకలాపాల్లో, సభల్లో కూడా పాల్గొనేవాడు. అందుచేత అమెరికన్ గూఢచారి సంస్థ ఎఫ్‌బిఐ అతడి చర్యలను రహస్యంగా కనిపెట్టడానికి, ఎప్పటికప్పుడు రిపోర్టులు పంపడానికి గూఢచారులను నియమించింది. ఇది ఇప్పుడు అందరికీ తెలిసిన విషయమే. అతడి భావాల కారణంగానే ఆటం బాంబు తయారు చేయడానికి ఉద్దేశించిన మాన్‌హట్టన్ ప్రాజెక్టులో ఐన్‌స్టీన్‌ను భాగస్వామిని చేయడానికి భద్రతా కారణాల సాకుతో అనుమతినివ్వలేదు.

ఆమె మాటే... తుపాకి తూటా



ములకలపల్లి రాములు
9490098338

తెలంగాణలోని హైదరాబాద్ సంస్థానంలో ఫ్యూడల్ వ్యవస్థ, జాగీర్దార్, రజాకార్ల రాక్షసత్వం మీద, ఆ తర్వాత భారత సైన్యం మీద, తెలంగాణలోని అసంఖ్యాకమైన స్త్రీలు- పురుషులు చేసిన తిరుగుబాటు చారిత్రాత్మకం. నిజాం సంస్థానంలో కనీస పౌర హక్కులు, విద్యావైద్య అవకాశాలు శూన్యం. రైతుల మీద మోయలేని పన్నుల భారం, మధ్య యుగాల నాటి ఫ్యూడల్ అణిచివేత విధానం, లేవీ ధాన్యం వసూళ్ళు, రాచరిక రాజ్యంలో, నైజాం నవాబు పరిపాలనలో ఎన్నో దురాఘతాలు, ఎన్నోన్నో దుర్మార్గాలు. స్వేచ్ఛా వాయువులేని చీకటి రాజ్యమది. వెట్టిచాకిరీ, సాంఘిక ఆర్థిక దోపిడీ, ప్రజలకు ప్రాణరక్షణ లేని బానిస యుగాల నాటి దుర్మార్గమైనటువంటి పాలన కొనసాగుతున్నటువంటి కాలమది. చిరుప్రాయంలో బంధూకు చేతబట్టి భూస్వా ములను, నైజాం రజాకార్లను తరిమికొట్టిన వీరవనిత, విప్లవ ధృవతార కామ్రేడ్ మల్లు స్వరాజ్యం.

ఆమె (ఉమ్మడి నల్లగొండ జిల్లా) సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం గ్రామంలో ఓ భూస్వామ్య కుటుంబంలో 1931లో భీంరెడ్డి రాంరెడ్డి-చుక్కమ్మలకు జన్మించారు. 'పువ్వు పుట్టగానే పరిమళించు' అన్నట్లు ఆమె చిన్ననాడే పోరాట పంథాను ఎంచుకున్నారు. పదకొండేండ్ల వయస్సులో ఆమె తండ్రి చనిపోయాడు. అక్క శశికళ కూడా పోరాటంలో మూడేండ్లు జైలు జీవితం గడిపారు.స్వరాజ్యం తల్లి చుక్కమ్మ గొప్ప సామ్యవాది.తన కుటుంబమంతా నేటికి విప్లవ రాజకీయాలతో పెనవేసుకొని ఉన్నది. నాడు చెక్క పలకలపై ఇసుకలో ఓనమాలు దిద్దుకొని క్రమంగా ఐదోతరగతి వరకు విద్యనభ్యసించారు. చిన్నతనంలో కమ్యూనిస్టు భావాలు అలవర్చుకొని దోపిడీకి వ్యతిరేకంగా, తన సొంత గ్రామంలో గ్రామ పటేండ్లను, పెత్తందార్లను ఎదిరించి పాలేర్ల సంఘం పెట్టి కూలీ రేట్ల ఉద్యమంతో ప్రారంభమైన ఆమె విప్లవ జీవితం ఎనిమిది దశాబ్దాల పాటు ఎన్నడూ వెనుదిరగలేదు. విప్లవమే జీవితంగా భావించి ఎన్ని కష్టనష్టాలొ చ్చినా ఆమె పోరాటాలకు తట్టుకోలేక పోలీసులు సొంతింటిని ధ్వంసం చేసినా, స్వరాజ్యంను పట్టుకుంటే నాటి ప్రభుత్వం బహుమతులు కూడా ప్రకటించినా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగారు. తన అన్న భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి (బి.ఎన్.) అడుగుజాడల్లో పోరాటాల్లోకి వచ్చిన ఆమె ఏనాడూ మడమ తిప్పలేదు. పోరాటమే ఆయుధంగా గెరిల్లా దళాల్లో చేరి దొరల దుర్మార్గాలను ఎదుర్కొంటూ నైజాం రజాకార్ల పోలీసులకు ముచ్చెమటలు పట్టించిన ధీరవనిత. విప్లవోద్యమంలో తనదైన ముద్రవేసుకొని అలుపెరగని పోరాట యోధురాలిగా 'ఆమె మాటే.. తుపాకి తూటా'లా ప్రభుత్వాల్ని గడగడలాడించినా ఆమె ధీరత్వానికి సలామ్.

తెలంగాణలో భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె ముఖ్య భూమిక పోషించారు. వెట్టిచాకిరి రద్దు చేయాలని, దున్నేవానికి భూమి కావాలని, నైజాం నవాబు గద్దె



దిగాలనే నినాదాలతో సాగిన మహత్తర సాయుధ పోరాటం, ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన ఉద్యమం. ఆ సాయుధ పోరాట ఫలితంగా తెలంగాణలో మూడు వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయి.నాలుగు వేల మంది కమ్యూనిస్టులు, ప్రజలు వీరమరణం పొందారు. పదిలక్షల ఎక రాల భూములు పేదలకు పంపిణీ చేయబడింది. భూస్వాముల భూములు, గడీలు ప్రజల స్వాధీనమైనవి. వెట్టిచాకిరీ రద్దయింది. వడ్డీ వ్యాపారం అక్రమ భేదాఖళ్లు నిలిపివేయబడ్డాయి. వ్యవసాయ కూలిరేట్లు పెంచబడ్డాయి. నైజాం రజాకార్ల బారి నుండి రైతాంగాన్ని రక్షించుకొనేందుకు పది వేల మంది గ్రామరక్షక దళాలు, రెండు వేల మంది గెరిల్లా సాయుధ దళాలు నిర్మించారు. దేశవ్యాప్తంగా భూ సంస్కరణ చట్టం, కౌలుదారి చట్టం, పౌరహక్కుల చట్టం వచ్చాయి. ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు లభించాయి. ఈ చారిత్రక పోరాటంలో మల్లుస్వరాజ్యం పాత్ర అద్వితీయం, అజరామరం.

ఎర్రజెండానే ఊపిరిగా, పోరాటమే ఆయుధంగా 1946, 1948 సంవత్సరాలలో సాగిన వీరోచిత రైతాంగ పోరాటంలో ఆమెది కీలకపాత్ర. నైజాం సర్కారును గడగడలాడించిన ధీశాలి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం.ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో దళ కమాండర్‌గా పనిచేసారు. గోదావరి అడవుల్లో మూడేండ్ల పాటు పనిచేసారు. ఆమె మొదట జోన్ కార్యకర్తగా ఆ తర్వాత ప్రాంతీయ కమిటీ సభ్యురాలుగా, గుండాల కేంద్రంలో కోయలను ఉత్తేజపరిచి వారికి నాయకత్వం వహించి పోరాటాలలోకి దింపింది స్వరాజ్యం. భూస్వామ్య కుటుంబం నుండి వచ్చినప్పటికీ అణగారిన వర్గాల్లోకి, వ్యవసాయ కార్మికుల్లోకి చొచ్చుకొనిపోయి వారిలో ఒకరిగా ప్రజలతో మమేకమయ్యే లక్షణం కలిగి ఉండేది.

తదనంతరం మార్క్సిస్టు పార్టీ ఉద్యమంలో కీలకమైన బాధ్యత నిర్వహిస్తు తుంగతుర్తి శాసనసభ్యురాలిగా,పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలిగా, మహిళా సంఘం ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అనేక పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. మల్లు స్వరాజ్యం వ్యక్తి కాదు ఆమె ఒక మహాశక్తి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మార్క్సిస్టు ఉద్యమానికి అండదండలిచ్చి, కార్యకర్తలను అక్కున చేర్చుకొని కాపాడటంలో ఎనలేని కృషిచేశారు. మార్క్సిస్టు పార్టీ ఉద్యమంపై, కార్యకర్తలపై నాడు పాలకపార్టీ గుండాలు హత్యల పరంపర కొనసాగుతున్న రోజుల్లో మండే కొలిమిలా మార్క్సిస్టు ఉద్యమంపై దాడులు జరుగుతున్నప్పుడు కార్యకర్తలకు అండగా నిలబడి ధైర్యాన్ని ఇచ్చిన ఘనత స్వరాజ్యంది. నల్లగొండ జిల్లాను సమగ్రాభివృద్ధి చేయాలని సాగు, తాగునీరు, ఫ్లోరైడ్ నివారణ కోసం నిరంతరం ఆమె గళాన్ని శాసనసభలో ప్రజా పోరాటాల్లో తనవాణిని వినిపించేది. 1978లో, 1983లో రెండు పర్యాయాలు తుంగతుర్తి ఎమ్మెల్యేగా గెలిచి తుంగతుర్తితో పాటు జిల్లా సమగ్ర అభివృద్ధికై పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఆమెది. తుంగతుర్తి ప్రాంతానికి ఎస్సారెస్పీ ద్వారా సాగు, తాగునీటి కోసం నిరంతరం సమరశీల పోరాటం చేసి విజయం సాధించింది.

ఆమె జీవితం అంతా పోరాటాల మయం, ఆమె త్యాగం వెలకట్ట లేనిది,ఆమె చరిత్ర విప్లవోద్యమాలకు పూలబాట, ఆమె పరిపూర్ణమైన విప్లవ జీవితం గడిపారు. భూస్వామ్య వర్గంలో పుట్టినా పీడిత వర్గాలకోసం తుదిశ్వాస వరకు పనిచేసారు. నిత్యం పీడితుల కోసం గలమెత్తి నినదించేవారు.ఆమె గొప్ప ఆదర్శ కమ్యూనిస్టు, ఆమె నిరాడంబరత నేటితరానికి ఆదర్శం.ఎన్నో కుటుంబాలు ఆమె పేరును తమ పిల్లలకు నామకరణం చేసుకున్నారు. ఆమె చరిత్ర పాఠ్యపుస్తకాల్లో లిఖించబడ్డది. ఆమె మననుంచి దూరమై రెండేండ్లు గడుస్తున్నా ఆమె పోరాట ఘట్టాలు, నాటికీ, నేటికీ, ఎప్పటికీ ప్రజల మదిలో స్ఫూరిస్తూనే ఉంటాయి.

(నేడు మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్థంతి)

> సాయుధ పోరాట ఫలితంగా తెలంగాణలో మూడు వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయి. నాలుగు వేల మంది కమ్యూనిస్టులు, ప్రజలు వీరమరణం పొందారు. పదిలక్షల ఎక రాల భూములు పేదలకు పంపిణీ చేయబడింది. భూస్వాముల భూములు, గడీలు ప్రజల స్వాధీనమైనవి. వెట్టి చాకిరీ రద్దయింది. వడ్డీ వ్యాపారం అక్రమ భేదాఖళ్లు నిలిపివేయబడ్డాయి. వ్యవసాయ కూలిరేట్లు పెంచబడ్డాయి. నైజాం రజాకార్ల బారి నుండి రైతాంగాన్ని రక్షించుకొనేందుకు పది వేల మంది గ్రామరక్షక దళాలు, రెండు వేల మంది గెరిల్లా సాయుధ దళాలు నిర్మించారు. దేశవ్యాప్తంగా భూ సంస్కరణ చట్టం, కౌలుదారి చట్టం, పౌరహక్కుల చట్టం వచ్చాయి. ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు లభించాయి. ఈ చారిత్రక పోరాటంలో మల్లుస్వరాజ్యం పాత్ర అద్వితీయం, అజరామరం.

డాక్టర్ త్రిపుర సుందరి ఇకలేరు

- సీపీఐ(ఎం) తెలంగాణ, ఏపీ రాష్ట్ర కమిటీల సంతాపం
- రేపు హైదరాబాద్‌లో అంత్యక్రియలు


(ఫైల్)

అమరావతి : సీపీఐ(ఎం) అగ్రనేత మాకినేని బసవపున్నయ్య కోడలు, ప్రజావైద్యులు డాక్టర్ త్రిపుర సుందరి సోమవారం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. కొద్దికాలంగా పార్కిన్సన్స్‌తో బాధపడుతున్నారు. రెండు రోజుల క్రితం మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. పరిస్థితి విషమించి సోమవారం తుదిశ్వాస విడిచారు. త్రిపుర సుందరి మాకినేని బసవపున్నయ్య కుమారుడు డాక్టర్ జస్వంత్ మోహన్ భార్య. వారికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు వసంత్, చిన్న కుమారుడు శిశిర్. వసంత్ ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నాడు. శిశిర్ హైదరాబాద్‌లోనే తల్లికి సేవలందించారు. అలాగే త్రిపుర సుందరి సోదరులు డాక్టర్ కళాధర్ గుంటూరులో ప్రముఖ వైద్యులు. త్రిపుర సుందరిది రేపల్లె తాలూకా పెదపులివర్రు. గుంటూరు మెడికల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసించారు. గైనిక్‌లో స్పెషలైజేషన్ చేశారు. నెల్లూరు ప్రజావైద్యశాలలో నాలుగేళ్ల పనిచేశారు. జస్వంత్‌తో వివాహం అనంతరం డాక్టర్ వెంకటరత్నం భార్య విజయకుమారితో కలిసి గుంటూరులో ప్రజావైద్యశాలను ప్రారంభించారు. అనంతరం జస్వంత్ చైనావెళ్లి ఆక్యుపంక్చర్‌లో శిక్షణ పొందారు. తిరిగి వచ్చిన తరువాత 1982లో విజయవాడలో ప్రాక్టీసు ప్రారంభించారు. ఈ నెల 20న హైదరాబాద్‌లో అంత్యక్రియలు జరగనున్నాయి.

తమ్మినేని, శ్రీనివాసరావు తదితరుల సంతాపం

మాకినేని త్రిపుర సుందరి మృతి పట్ల సీపీఐ(ఎం) తెలంగాణ, ఏపీ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, వి శ్రీనివాసరావు, పూర్వ కార్యదర్శి పి మధు, ఏపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి సంతాపం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి వారు సానుభూతి తెలియజేశారు. వైద్యురాలిగా ప్రజాసేవ చేయడమే కాకుండా కమ్యూనిస్టు అభిమానిగా జీవిత చరమాంకం వరకూ ఉన్నారని తెలిపారు. సహృదయం, సేవాదృక్పథం ఆమె వ్యక్తిత్వానికి వన్నె తెచ్చాయని పేర్కొన్నారు. పుట్టినింట, మెట్టినింట కమ్యూనిస్టు రాజకీయ ప్రభావం ఉండేదని, నిరంతరం రాజకీయాలను పరిశీలించేవారని తెలిపారు. బసవపున్నయ్య భార్య జగదాంబ చివరి వరకూ ఆమె వద్దే ఉన్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తండ్రి మృతితో.. దు:ఖాన్ని దిగమింగి..

పది పరీక్ష రాసిన విద్యార్థిని



నవతెలంగాణ-నసురుల్లాబాద్

కంటి రెప్పలా కాపాడిన తండ్రి దూరమయ్యాడనే బాధ ఓ వైపు.. ఏడాదిగా సిద్ధమైన పరీక్షలు మరోవైపు.. ఈ స్థితిలో బంధువులు కలుగజేసుకొని ధైర్యం చెప్పడంతో ఓ విద్యార్థిని పుట్టెడు దు:ఖంలో పదో తరగతి పరీక్షకు హాజరైంది. ఈ ఘటన కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నసురుల్లాబాద్ జీపీలో పారిశుధ్య కార్మికుడిగా పని చేస్తున్న దండు శ్రీను(38) ఆదివారం రాత్రి మృతిచెందాడు. ఆయన కూతురు స్రవంతి పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరు కావాల్సింది. అయితే, తండ్రి చనిపోయిన బాధ ఓ వైపు.. పరీక్ష మరోవైపు ఎటూ తేల్చుకోలేక పోయిన సందర్భంలో బంధువులు ధైర్యం చెప్పి పరీక్షకు పంపించారు. ఆ బాధను పంటి బిగువున భరిస్తూ.. పొంగుకొస్తున్న దు:ఖాన్ని ఆపుకుంటూ ఆమె పరీక్ష రాసింది. నస్రుల్లాబాద్ గ్రామపంచాయతీ సఫాయి కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న దండు శ్రీను ఆకస్మికంగా మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడింది. శ్రీనుకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఎంపీ ఓ రాము, తహసీల్దార్ నవీన్ కుమార్.. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. పాలకులు, అధికారులు స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మిర్యాలగూడలో పట్టుబడిన 13 కిలోల బంగారం

- బంగారం విలువ రూ.5 కోట్ల 73 లక్షలు : నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి వెల్లడి



నవతెలంగాణ-మిర్యాలగూడ

వాహన తనిఖీల్లో భాగంగా మిర్యాలగూడలో 13 కిలోల బంగారాన్ని పట్టుకున్నట్టు జిల్లా ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఉదయం మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడెం చౌరస్తా వద్ద డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. మిర్యాలగూడ పట్టణం నుంచి కోదాడ వైపు వెళ్తున్న బొలేరో వాహనంలో 13 కిలోల బంగారం లభ్యమైంది. దీని విలువ సుమారు రూ.5కోట్ల 73లక్షలు ఉంటుంది. ఫ్లైయింగ్‌స్క్వాడ్ ఫిర్యాదు మేరకు వాహనాన్ని స్వాధీనం చేసుకొని మురుగు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఓటర్లను ప్రలోభ పెట్టే నగదు, మద్యం ఇతర వస్తువుల అక్రమ రవాణాకు చెక్ పెట్టడానికి జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి నిఘా పెడుతూ ముమ్మర తనిఖీలు చేపడుతున్నట్టు ఎస్పీ చెప్పారు. వాహనాలను తనిఖీ చేసిన వారిలో హెచ్‌సీ వి.సైదులు, పీసీజి హుస్సేన్, పి.నాగరాజు ఉన్నారు.

భావోద్వేగంతో వెళ్తున్నా..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'నేను తెలంగాణ గవర్నర్ పదవి నుంచి వైదొలుగుతున్నా. అనేక భావోద్వేగాలతో మిమ్మల్ని వీడుతున్నా...' అని రాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేసిన డాక్టర్ తమిళి సై సౌందర రాజన్ పేర్కొన్నారు. దీంతోపాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి కూడా ఆమె రాజీనామా చేశారు. సంబంధిత లేఖను సోమవారం రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు పంపించారు. తమిళిసై 2019 సెప్టెంబరు 8న తెలంగాణ గవర్నర్ పదవిని చేపట్టారు. అంతకుముందు ఆమె తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా ఉన్నారు. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో చెన్నై సెంట్రల్ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేసేందుకే ఆమె తన పదవికి రాజీనామా చేశారు. అద్భుతమైన రాష్ట్రానికి సేవ చేయటం తనకు చాలా ఆనందాన్ని కలిగించిందని తమిళిసై ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ సోదర సోదరీమణుల ఆప్యాయత తనను బాగా ఆకట్టుకుందని తెలిపారు. 'నేను పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తెలంగాణ ప్రజలు నన్ను వారి అక్కగా ఆదరించారు. మీ అచంచలమైన మద్దతు, ప్రేమ, ఆప్యాయత నా హృదయాన్ని ఎంతగా తాకాయో నేను మాటల్లో చెప్పలేను. మీతో పంచుకున్న ప్రతీ క్షణం నాపై చెరగని ముద్ర వేసింది. అందరం కలిసి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడ్డాం. బోనాలు, బతుకమ్మ తదితర పండుగలు జరుపుకున్నాం. మీ అందరికీ నా కృతజ్ఞతలు. తెలంగాణ ప్రజల పట్ల నా ప్రేమ చిరస్థాయిగా ఉంటుంది. మన అద్భుతమైన ప్రయాణం, చిరస్మరణీయ జ్ఞాపకాలు నిండిన హృదయంతో నేను తెలంగాణను వీడుతున్నాను. నమస్కారాలు...' అని రాజీనామా అనంతరం విడుదల చేసిన ఒక ప్రకటనలో తమిళిసై పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో సమాంతర ప్రభుత్వం తరహాలో ప్రజా దర్బార్, మహిళా దర్బార్‌లను నిర్వహించిన ఆమె... అందరి దృష్టినీ ఆకర్షించారు. రాష్ట్రంలో వరదలు, తుపాన్లు సంభవించిన సందర్భాల్లో వరంగల్, భద్రాచలంలో గవర్నర్ పర్యటించటం చర్చనీయాంశమైంది. ఆయా సందర్భాల్లో ప్రభుత్వం హెలికాప్టర్‌ను కేటాయించకపోవటంతో ఆమె తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీంతో అటు ప్రగతి భవన్‌కు, ఇటు రాజ్‌భవన్‌కూ దూరం పెరుగుతూ వచ్చింది. దీంతో ప్రభుత్వం నిర్వహించే అధికారిక కార్యక్రమాలకు సైతం మాజీ సీఎం కేసీఆర్, గవర్నర్‌ను దూరం పెడుతూ రావటం వివాదాస్పదమైంది. చివరకు రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సైతం తమిళిసైను ఆహ్వానించకపోవటంతో బీఆర్ఎస్ సర్కార్ విమర్శలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆ ప్రభుత్వం ఓడిపోయిన తర్వాత కూడా కేసీఆర్ తన రాజీనామా లేఖను స్వయంగా కాకుండా తన ఓఎస్డీ ద్వారా గవర్నర్‌కు పంపటం గమనార్హం. ఇటీవల ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం... తనకు, తన పదవికి సముచిత స్థానమిస్తోందంటూ తమిళిసై పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారు. ఈలోగా లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ రావటంతో ఎంపీగా పోటీ చేసేందుకు వీలుగా ఆమె తన పదవికి రాజీనామా చేశారు.

మూసీ పునరుద్ధరణకు

చర్యలు తీసుకోవాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలి : మూసీ సమస్యల అధ్యయన వేదిక సదస్సులో నాయకులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూసీ నది పునరుద్ధరణ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. మూసీ సమస్యల అధ్యయన వేదిక ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పట్నం ప్రధాన కార్యదర్శి డీ.జీ.నర్సింహారావు అధ్యక్షతన రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూసీ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం తగిన ఒత్తిడి పెంచాలని కోరారు.

పట్టణ పేదల సంఘం అధ్యక్షులు ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ మూసీ పునరుద్ధరణ, అభివృద్ధికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు హయాం నుంచి ప్రభుత్వాలు చేసిన అధ్యయనాల పరంపరను వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దీని కోసం ప్రతి ఏడాది రూ.300 కోట్లు కేటాయించి, రూ.3 కోట్లు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు కూడా పేరు మార్చి నగర పరిధిలో 57 కిలోమీటర్ల మేర ఉన్న మూసీని అభివృద్ధి చేస్తామని చెబుతున్నదన్నారు. అయితే అది ఏ విధంగా అనేది స్పష్టత లేదని గుర్తుచేశారు. మాస్టర్ ప్లాన్ తయారీ కోసం మరో 15 రోజుల్లో కన్సల్టెన్సీని ఫైనల్ చేస్తారని తెలిపారు. తాగునీటి కోసం హైదరాబాద్‌కు ఎంత నీరు వస్తుందో, తిరిగి అంత నీరు మురికి నీరుగా బయటికి వెళ్తున్నదని తెలిపారు. ఈ మురికి నీటిని శుద్ధి చేసేందుకు పెట్టిన ప్లాంట్లు పూర్తి స్థాయిలో పని చేయడం లేదని తెలిపారు. దీనికి తోడు పరిశ్రమల నుంచి నేరుగా రసాయనాల కాలుష్యం మూసీలో కలుస్తున్నదని తెలిపారు. దీంతో ఆ నీటితో పండుతున్న ఆహార పంటలను తింటున్న ప్రజలకు అనేక రకాల జబ్బులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో దోమల బారి నుంచి తప్పించుకునేందుకు ప్రజలు విపరీతమైన ఖర్చు పెట్టుకోవాల్సి వస్తున్నదని తెలిపారు. రసాయనాల కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈటీపీలను నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆక్రమణలను తొలగిస్తేనే అభివృద్ధి అనీ, అయితే ఆ పేరుతో పేదలను భూనిర్వాసితులను చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వమే కొన్ని చోట్ల ఆక్రమించిందనీ, చట్ట విరుద్ధంగా బహుళ అంతస్థుల భవన నిర్మాణాలకు హెచ్ఎండీఏ ఇష్టానుసారంగా అనుమతులనిచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గండిపేట-లంగర్ హౌజ్, రామాంతపూర్ - ఘట్ కేసర్ మధ్య ఇలాంటివి ఎన్నో బహుళ అంతస్థుల భవనాలున్నాయనీ, వాటిని తొలగిస్తారా? అని ప్రశ్నించారు.

అభివృద్ధి పేరిట నదికి సంబంధించి తూతూ మంత్రంగా, రియల్ ఎస్టేట్ లాగా చేయడం సరికాదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే ఈ నీటితో పంటలు, పాలు కాలుష్యమయమై ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. భువనగిరి బస్వాపూర్ వద్ద గోదావరి నీళ్లను మూసీ ద్వారా ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారని గుర్తుచేశారు. ఆ నది అభివృద్ధి సమయంలో దానిపై ఆధారపడిన వారి జీవనోపాధి దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నది వెంట దోభీఘాట్‌లు, స్మశానాలు, దేవాలయాలున్నాయని గుర్తుచేశారు.

ప్రజా సంఘాలతో అధ్యయనం

మూసీ సమస్యలపై ప్రజా సంఘాలు అధ్యయనం చేస్తాయని డీజీ నర్సింహారావు తెలిపారు. ఎనిమిది జిల్లాల్లో ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన చెప్పారు. కాలుష్యం, ఆక్రమణలు, అనారోగ్యం తదితరమైనవి ఇందులో ఉన్నాయన్నారు. వీటిపై రైతు, ప్రజా, మహిళా, యువ, విద్యార్థి తదితర సంఘాలు లోతుగా, క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయనున్నట్టు ఆయన వెల్లడించారు. వాటి నివేదిక ఆధారంగా తదుపరి కార్యాచరణ కోసం జూన్ మొదటి లేదా రెండో వారంలో వేదిక విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్, రైతు సంఘం (భువనగిరి జిల్లా) నాయకులు మహమ్మద్ జహంగీర్‌తో పాటు మూసీ నది ప్రభావిత జిల్లాలకు చెందిన ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డీజీ నర్సింహారావు

రెండో రోజు..

2 గంటలకు పైగా కవితను విచారించిన ఈడీ

- పాలసీ రూపకల్పన, అమలులో ఆప్ నేతలతో సంబంధాలపై ఆరా
- కవితను కలిసిన కేటీఆర్, హరీశ్‌రావు
- తాను ధైర్యంగానే ఉన్నానని ఆందోళన అవసరం లేదని చెప్పిన కవిత

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితురాలిగా ఉన్న కల్వకుంట్ల కవితను రెండో రోజు ఈడీ అధికారులు విచారించారు. మహిళల నిందితులను ఉదయం 10 తర్వాత, సాయంత్ర 5 లోపు విచారించాలని నిబంధనలు చెబుతున్నాయి. ఈ రూల్స్ ఆధారంగా... ఉదయం ఒక గంట, మధ్యాహ్నం మరో గంటకు పైగా ఇంటరాగేషన్ చేశారు. కవిత కస్టడీలో ఉన్న గదికి సమీపంలో ఇన్వెస్టిగేషన్ రూం(ఐఆర్) ను ఏర్పాటు చేశారు. ఈ రూంలో కెమెరాలు ఏర్పాటు చేశారు. రౌస్ ఎవెన్యూ కోర్టు ఆదేశాల ప్రకారం... కెమెరాలు ఉన్న ఈ ఐఆర్ లోనే ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. ఈ కేసులో ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ (ఐఓ) జోగిందర్, అడిషనల్ డైరెక్టర్ భాను ప్రియా మీనాలు కవితను విచారిస్తున్నారు. ఇందులో భాగంగా లిక్కర్ పాలసీ రూపకల్పన, అమలు వంటి అంశాలపై ఆరా తీసినట్లు తెలిసింది. గతంలో సీబీఐ సీఆర్పీసీ 160 ప్రకారం... సాక్షిగా మాత్రమే కవిత స్టేట్మెంట్ ను సేకరించింది. అయితే ప్రస్తుతం ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్(పీఎంఎల్ఏ)%ు% 2002, సెక్షన్ 3 ప్రకారం నేరస్థురాలని నిర్ధారించి, సెక్షన్ 19 ప్రకారం అదుపులోకి తీసుకున్న ఆమెను ఈడీ%ా% ప్రధానంగా ఆప్ నేతలతో కవితకు సంబంధాలపై ప్రశ్నలు వేసినట్లు సమాచారం. 'లిక్కర్ పాలసీ రూపకల్పన వ్యవహారంలో ఎప్పుడైన ఆప్ నేత కేజ్రీవాల్, మనీష్ సిసోడియాను కలిసారా?, ఆప్ మాజీ కమ్యూనికేషన్ ఇంచార్జ్ విజయ్ నాయర్ తో మీకున్న సంబంధం ఏంటీ?, సౌత్ గ్రూప్ లో మీకు భాగస్వామ్యం ఉందా? ' అన్న కోణంలో విచారణ జరిపారు. పాలసీ రూపకల్పనలో కేజ్రీవాల్ ను కవిత కలిసారన్న మాగుంట శ్రీనివాస్ లు స్టేట్మెంట్ పై కవిత వాంగూల్మం నమోదు చేశారు. హవాలా రూపంలో రూ. 100 కోట్లు చేతులు మారాయన్న ఆధారాలపై ప్రశ్నించారు. ముఖ్యంగా ఇండో స్పిరిట్ కంపెనీలో కవిత తరపున భాగస్వామిగా వ్యవహరించానన్న అరుణ్ రామ చంద్ర పిళ్లై స్టేట్మెంట్ రికార్డులపై కవిత నుంచి సమాధానం కోరారు. అలాగే సౌత్ గ్రూప్ లో వాటాలపై కవిత మాజీ బుచ్చిబాబు పేపర్ వర్క్స్ చేశారన్న అంశాలపై లోతుగా సమాధానం సేకరించారు. కాగా తొలి రోజైన ఆదివారం మాత్రం కవితను మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4:30 ల వరకు విచారించినట్లు తెలిసింది.

రెండో రోజు కవితను కలిసిన కేటీఆర్, హరీశ్‌రావు...

కస్టడీలో ఉన్నప్పటికీ తాను ధైర్యంగానే ఉన్నట్లు కేటీఆర్, హరీష్ రావులకు కవిత చెప్పారు. తన విషయంలో ఆందోళన అవసరం లేదని, ఖాళీ టైంలో పుస్తకాలు చదువుకుంటున్నానన్నారు. అయితే న్యాయపరంగా తీసుకోవాల్సిన చర్యలపై ఫోకస్ చేయాలని కుటుంబ సభ్యులను కోరినట్లు సమాచారం. కోర్టు నిబంధనల ప్రకారం... రెండో రోజు కస్టడీలో ఉన్న కవితతో సాయంత్రం 6 నుంచి 7 గంటల మధ్య కేటీఆర్, హరీష్ రావు, అడ్వోకేట్ మోహిత్ రావులు భేటి అయ్యారు. ఈ సందర్భంగా రెండో రోజు పరిణామాలు, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసారు. అలాగే న్యాయపరంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇందులో భాగంగా సుప్రీంకోర్టులో వేసిన కంటెంట్ పిటిషన్ వివరాలను వెల్లడించినట్లు తెలిసింది. కాగా, సెకండ్ డే కవిత భర్త అనిల్ వెళ్లలేదు.

కాంగ్రెస్‌ది అసమర్థ ప్రభుత్వం

రైతుల వంక చూడని మంత్రులు, ఎమ్మెల్యేలు : మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

- ఎండిన పంట పొలాలు, నిమ్మతోటల పరిశీలన



నవతెలంగాణ-నల్లగొండటౌన్

పంటలు ఎండిపోయి రైతులు బోరున విలపిస్తున్నా పట్టించుకోని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్‌ది అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా నల్లగొండ మండలం అన్నపర్తి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి ఎండిపోయిన పంట పొలాలు, పండ్ల తోటలను, పరిశీలించారు. అన్నదాతలతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. మూసీ ప్రాజెక్టు కింద నీరు అందించే అవకాశం ఉన్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నాగార్జునసాగర్ ఆయకట్టుకు కూడా ఎగువ ఉన్న నారాయణపురం, ఆల్మట్టి డ్యామ్ ల నుంచి నీటిని తెప్పించి రైతులకు అందించా లని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా ఎండిపోయిన పంటపొలాలే కనిపిస్తున్నాయని, పెట్టు బడులన్నీ మట్టిలో కలిసిపోయి రైతులు విలపిస్తు న్నారని చెప్పారు. ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే, అధికారు లు కూడా రైతుల వంక కన్నెత్తి చూడట్లేదన్నారు. కాంగ్రెస్ మంత్రులకు రాజకీయాలు, అక్రమ వసూళ్లు, దందాలు తప్ప, రైతుల గోడు పట్టట్లేదని విమర్శిం చారు. జిల్లా మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఉత్తరకుమారులని, ప్రగల్భాలు పలకడం తప్ప దేనికీ పనికిరారని విమర్శించారు. వారికి ఎంతసేపూ రాజకీయాలే కానీ రైతుల సంక్షేమం పట్టదన్నారు. ఇప్పటికైనా కండ్లు తెరిచి కరువుపై సర్వే చేయించి, నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, నాయకులు చెరుకు సుధాకర్, పంకజ్ యాదవ్, దేప వెంకట్ రెడ్డి, యాదయ్య గౌడ్, నాగరాజు, దేవేందర్, లింగుస్వామి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఏపీ పర్యటనలో.. ప్రధాని మోడీ

ఎన్నికల కోడ్ ఉల్లంఘన

సీఈసీకి ఫిర్యాదు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

చిలకలూరిపేటలో ఆదివారం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి సభలో పాల్గొన్న ప్రధాని మోడీ ఏపీ పర్యటన వివాదాస్పదంగా మారింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత ప్రధాని వైమానిక దళం హెలికాప్టర్‌ను వినియోగించి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ)కి టీఎంసీ ఎంపీ సాకేత్ గోఖలే ఫిర్యాదు చేశారు.

ఈ మేరకు సీఈసీకి లేఖ రాశారు. సీఈసీ నియమాలలో ప్రచారానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించడాన్ని నిషేధించిందని అన్నారు. ఈ కారణంతోనే 1975లో ఇందిరాగాంధీపై అనర్హత వేటు పడిందని పేర్కొన్నారు. ఒక వేళ బీజేపీ ఐఎఎఫ్ చాపరు రెంట్ చెల్లించి ఉంటే, దానికి గల కారణాలను కూడా ఈసీ వెల్లడించాలని కోరారు. ఐఎఎఫ్ హెలికాప్టర్ ఎందుకవసరం అనేదిద సీఈసీ అందరికీ తెలియజేయాలని కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు ప్రధాని మోడీపై సీఈసీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరిస్తామని ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సందర్భంగా ఈసీ పేర్కొందని గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారానికి ఐఎఎఫ్ హెలికాప్టర్‌ను ఉపయోగించినందుకు ప్రధాని మోడీపై సీఈసీ విచారణ ప్రారంభిస్తుందో లేదా ఏదైనా చర్య తీసుకుంటుందో చూద్దామని అన్నారు.

వర్షాభావంతో తాగునీటి కొరత

- శ్రీశైలం, సాగర్ నుంచి ఏపీ అక్రమ తరలింపు
- నిర్వహణ సమస్యలతో ప్రతిరోజూ వందలాది గ్రామాల్లో ఎద్దడి
- భగీరథ ఉద్యోగులకు రెండు నెలలపాటు సెలవులు రద్దు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో తాగునీటి కొరత ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అప్పుడే తీవ్రరూపం దాల్చిన ఎండలు, ప్రాజెక్టుల నుంచి పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుల నుంచి అక్రమంగా నీటిని తరలించుకుపోతున్న నేపథ్యంలో సమస్య తీవ్రత మరింత పెరిగే ప్రమాదముంది. ఈ సంగతిని రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే గుర్తించి అప్రమత్తత ప్రదర్శిస్తున్నా, ఏప్రిల్, మే నెలల్లో తాగునీటి ఎద్దడి ఉత్పన్నం కానుందని అంచనాలు వెలువడుతున్నాయి. అలాగే ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహణ సమస్యలతో ప్రతిరోజూ వందలాది గ్రామాల్లో మంచినీటి సమస్య నెలకొన్నది. ఈనేథ్యంలో మిషన్ భగీరథ ప్రధాన నీటివనరుగా మారే పరిస్థితి ఉన్నట్టు అధికారులు అంటున్నారు. దాదాపు రూ. 38 వేల కోట్లతో పాత బీఆర్ఎస్ సర్కారు నిర్మించిన ప్రాజెక్టుకు చెందిక కీలకమైన ఇంట్రానెట్‌వర్క్ పనుల్లో జరిగిన నాణ్యతా లోపాల మూలంగా గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు.

అక్రమంగా 50 టీఎంసీల తరలింపు

శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి తాగునీటి పేరుతో ఇతర అవసరాలకు ఏపీ వాడుకుంటున్నది. అలా అక్రమంగా దాదాపు 51 టీఎంసీల నీటిని తరలించినట్టు రాష్ట్ర సాగునీటి శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ)కి లేఖ రాయడమే ఇందుకు సాక్ష్యం. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ రెండు ప్రాజెక్టుల్లో ప్రస్తుత నీటిమట్టాన్ని అలాగే కొనసాగించాలనీ, అందులో 11.769 టీఎంసీలు నిల్వ ఉంచాలని ఆ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యవసర తాగునీటి పరిస్థితులు ఏర్పడ్డాయనీ, ఈనేపథ్యంలో తెలంగాణకు సహకరించాలని కోరారు. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో ఉన్న 15.231 టీఎంసీలను పూర్తిగా తెలంగాణకు కేటాయించాలని కేఆర్ఎంబీని కోరారు. సర్కారు, కేఆర్ఎంబీ చెర్మెన్‌కు రాసిన లేఖ ప్రకారం జురాలకు 0.4 టీఎంసీలు, రామనపాడు రిజర్వాయర్‌కు 0.208 టీఎంసీలు, శ్రీశైలం ప్రాజెక్టు(ఎల్లూరు రిజర్వాయర్)కు 1.765 టీఎంసీలు, పాలేరు రిజర్వాయర్‌కు 1.443 టీఎంసీలు, ఉదయ సముద్రం రిజర్వాయర్‌కు 0.35 టీఎంసీలు, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు 7.584 టీఎంసీలు, పెండ్లిపాక రిజర్వాయర్‌కు 0.0191 టీఎంసీలు అవసరమని లేఖలో తెలియజేశారు. ఇదిలావుండగా రాష్ట్రంలో ఇప్పటికే ఆయా జిల్లాల్లో తాగునీటి సమస్య ముందుకొచ్చింది.

లీకేజీలతో

రాష్ట్రంలోని భగీరథ పథకానికి ప్రధాన బలహీనత లీకేజీలు. పైపులైన్ల నిర్మాణం నాణ్యంగా లేకపోవడం, నల్లాల ఏర్పాటు సైతం సరిగ్గా జరగకపోవడంతో తాగునీటికి కష్టాలు తప్పడం లేదు. వీటిని సరిచేస్తే ఆయా జిల్లాల్లో ఎద్దడిని తగ్గించడానికి వీలుందని తెలిసింది. మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు ఆకోవలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండుసార్లు సమీక్ష చేశారు.

అలాగే ఆ శాఖ మంత్రితోపాటు ఉన్నతాధికారులు సైతం సమీక్షలతోపాటు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. రిజర్వాయర్లల్లో నీళ్లు నిండుకుంటే పరిస్థితి ఏంటనే ఆలోచనలో సర్కారుంది. ఈనేపథ్యంలోనే కేఆర్ఎంబీ చైర్మెన్‌కు ప్రభుత్వం లేఖరాసింది. ఆదిలాబాద్, ములుగు, ఖమ్మం, కుమ్రంబీమ్, ఆదిలాబాద్, నారాయణపేట, నాగర్‌కర్నూల్, ఖమ్మం తదితర జిల్లాల్లో తలెత్తిన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం ఉన్నతాధికారులను ఆదేశించింది. అలాగే ఈ విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు మిషన్ భగీరథ ఇంజినీర్లు, ఉద్యోగులకు రెండు నెలలపాటు సెలవులను రద్దు చేసింది. సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ప్రాజెక్టులు..జిల్లాలు

రాష్ట్రంలోని ఆయా ప్రాజెక్టుల పరిధిలోని జిల్లాల్లో నీటికొరతకు ఆస్కారముందని అధికారులు గుర్తించారు. జురాల ప్రాజెక్టు కింద గద్వాల, వనపర్తి, శ్రీశైలం కింద నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, వికారాబాద్, రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఏప్రిల్ తర్వాత తాగునీటి సమస్య రానుంది. నాగార్జునసాగర్ నుంచి హైదరాబాద్‌తోపాటు నల్లగొండకు ఇబ్బంది రావచ్చని ప్రభుత్వం అంచనా వేసినట్టు తెలిసింది. పాలేరు కింద మహబూబాబాద్, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు సమస్య రానుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు కిందా ఇబ్బందులు తప్పకపోవచ్చని అధికారులు భావిస్తున్నారు. కృష్ణాబేసిన్‌లో వర్షాలు పడకపోవడమే నీటిఎద్దడికి కారణం. వర్షాభావం నేపథ్యంలో భూగర్భజలాలు తగ్గాయి. ఇదిలావుండగా మిషన్ భగీరథ పథకం ద్వారా రాష్ట్రంలోని 23,900 ప్రదేశాలకు ప్రస్తుతం తాగునీటి సరఫరా జరుగుతున్నది. నిర్వహణ ఇబ్బందుల నేపథ్యంలో ప్రతిరోజూ 600 నుంచి 800 గ్రామాల్లో తాగునీటికి ఇక్కట్లు ఎదురవుతున్నాయని సమాచారం.

420లు 400 సీట్లు గెలుస్తామంటున్నారు : ప్రకాశ్‌రాజ్



చిక్కమంగళూరు : ఫోర్ ట్వంటీలు (మోసానికి పాల్పడినవారు) 400 సీట్లు గెలుస్తామంటున్నారంటూ ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్‌రాజ్ మండిపడ్డారు. ఇవి అహంకారంతో కూడిన వ్యాఖ్యలని అన్నారు. కర్నాటకలోని చిక్కమంగళూరులో ఆదివారం మీడియాతో ప్రకాశ్‌రాజ్ మాట్లాడారు. ప్రధాని మోడీ, బీజేపీ నేతలు తరచూ బీజేపీ 370, ఎన్డీఏ 400 సీట్లు గెలుస్తుందంటూ వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో వారి పేర్లు ప్రస్తావించకుండానే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తామని 420లు చెబుతున్నారు. అలా చెప్పే రాజకీయ పార్టీ కాంగ్రెస్ లేదా ఇతర పార్టీ ఏదైనా కావొచ్చు. అలా చెప్పడం అహంకారమే అవుతుంది. ప్రజాస్వామ్యంలో ఒకే పార్టీ 400.. అంతకన్నా ఎక్కువ సీట్లు గెలుచుకునే అవకాశం లేదు. ప్రజలు ఓటు వేస్తేనే సదరు అభ్యర్థి గెలుస్తారు. అలాంటిది ఓ రాజకీయ పార్టీ, ఆ పార్టీ నేత తమ పార్టీ ఇన్ని సీట్లు గెలుస్తామని ఎలా చెబుతుంది. దీనిని ముమ్మాటికీ అహంకారం అనే అంటారు' అని ప్రకాశ్‌రాజ్ అన్నారు.

జూన్ 15లోగా సాగర్‌లో మరమ్మతులు చేయండి : కేఆర్ఎంబీ ఆదేశం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

నాగార్జునసాగర్ మరమ్మతులు, నిర్వహణకు సంబంధించి పనులను జూన్ 15లోగా పూర్తి చేయాలని కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) ఆదేశించింది. ఈమేరకు ఇటీవల తెలుగు రాష్ట్రాల సాగునీటిపారుదల శాఖలు, జెన్‌కోలకు లేఖలు రాసింది. పనులు చేసే సందర్భంగా జరిగే పరిణామాలకు తమ బాధ్యత ఉండదని తెలియజేసింది. పనిప్రదేశంలో వర్కర్లతోపాటు మెటీరియల్, పరికరాలను జాగ్రత్తగా వినియోగించాలని కోరారు. అలాగే నష్టాలతో తమకు సంబంధం లేదని స్పష్టం చేసింఇ. ఈమేరకు మార్గదర్శకాలు జారీచేసింది. కార్మికుల జాబితాల నిర్వహణకు ఈఈ, డీఈ స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించింది.

ఉద్యోగులందరికీ ఒకటోతేదీనే జీతాలివ్వాలి

- కుల నిర్మూలన వేదిక

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, అవర్స్ ఉద్యోగులందరికీ ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలివ్వాలని కుల నిర్మూలన వేదిక(కేఎన్‌వీ) అధ్యక్షులు పాపని నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ రంగంలోనే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారని తెలిపారు. విద్యారంగంలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, అవర్స్ బోధకులుగా పనిచేస్తున్నారని తెలిపారు. వారికి కూడా ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జీతాలు సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ నెలలో ఇప్పటి వరకూ వారికి 20రోజులైనా జీతాలను ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆయా కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఒకరికిచ్చి మరొకరికి జీతాలను ఆపటం వివక్షే అవుతుందని తెలిపారు.

అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు

- అక్కడికక్కడే ఇద్దరు మృతి
- మరో నలుగురి పరిస్థితి విషమం

నవతెలంగాణ-షాద్‌నగర్

అతివేగంతో వచ్చిన ఒక కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ బైపాస్‌లో ఎన్‌హెచ్-44పై గల ఓ పరిశ్రమ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బెంగళూరు నుంచి ఒక కుటుంబం మారుతి ఈకో కారులో హైదరాబాద్ బయలుదేరారు. షాద్‌నగర్ బైపాస్‌లో కారు అదుపుతప్పి సర్వీస్ రోడ్‌లోని చెట్టుకు ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ఆరుగురిలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారిని మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

వంద రోజుల పాలనపై హ్యాపీ

(మొదటిపేజీ తరువాయి)

చేస్తోన్న పాలనను ప్రియాంక గాంధీ అభినందించినట్టు సమాచారం.

సీడబ్ల్యూసీ

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం నేడు 10 గంటలకు భేటీ కానుంది. సార్వత్రిక ఎన్నికల మ్యానిఫెస్టోపై కసరత్తు పూర్తి చేయనుంది. భాగీదారీ న్యాయ్, కిసాన్ న్యాయ్, నారీ న్యాయ్, శ్రామిక్ న్యాయ్, యువ న్యాయ్ ఐదు న్యాయాల పేరుతో మ్యానిఫెస్టో రూపొందించనున్నారు. ప్రతి విభాగంలో ఐదు గ్యారంటీలు, మొత్తంగా 25 గ్యారంటీలు చేర్చనున్నారు. సాయంత్రం 4 గంటలకు కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ భేటీ కానుంది. ఈ భేటీలో తెలంగాణలో మిగిలిన 13 స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై చర్చించనున్నారు.

బాండ్ల కొనుగోలులో ఫ్యూచర్ గేమింగ్ టాప్

అది లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ సంస్థ

- ఆయన రూ.40 వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యానికి అధిపతి
- గతంలో దర్యాప్తు సంస్థల దాడులు...ఆస్తుల జప్తు

- ఆ సమయంలోనే బాండ్ల కొనుగోళ్లు



న్యూఢిల్లీ : లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ యాజమాన్యంలోని ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీసెస్ సహా పలు మార్కెటింగ్ సంస్థలు తీవ్రమైన ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డాయంటూ 2017లో పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో కాగ్ తెలిపింది. ఆ నివేదిక ప్రస్తావన ఇప్పుడు ఎందుకు అంటారా? ఆ నివేదికలో ఉన్న ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీసెస్ సంస్థ ఏకంగా రూ.1,368 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసింది మరి. ఎన్నికల కమిషన్ ఇటీవల విడుదల చేసిన సమాచారంలో ఈ విషయం బయటపడింది. లాటరీల వ్యవహారంలో మార్కెటింగ్ సంస్థల అవినీతి, నిబంధనల ఉల్లంఘనలపై ఆడిట్ నిర్వహించాలని 2015లోనే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఈ ఉల్లంఘనల్లో మార్టిన్ ప్రధాన పాత్రధారి. 2010-16 ఆడిట్ కాలంలో లాటరీల ద్వారా మార్కెటింగ్ ఏజెంట్లకు 98.60% ఆదాయం సమకూరిందని, ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం 1.40% మాత్రమేనని కాగ్ నివేదికను ఉటంకిస్తూ 'ఎకనమిక్ టైమ్స్' పత్రిక తెలిపింది. సిక్కిం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న లాటరీలకు మార్కెటింగ్ కాంట్రాక్టులు ఇవ్వడంలో పారదర్శకత లోపించిందని, బిడ్డింగ్‌లు జరపకుండానే కాంట్రాక్టులను తరచూ పొడిగించారని కాగ్ ఎత్తిచూపింది. టెండర్ల ఖరారులో తీవ్రమైన జాప్యం జరిగిందని, దీనివల్ల రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లిందని తెలిపింది.

పలు రాష్ట్రాల్లో వ్యాపారాలు

సిక్కింతో పాటు పంజాబ్, మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్‌లో మార్టిన్ లాటరీల వ్యాపారం నిర్వహించారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల్లో జరిగిన లాటరీ కుంభకోణాలలో ఆయన ప్రమేయం ఉంది. మార్టిన్ లాటరీ సామ్రాజ్యం విలువ రూ.40 వేల కోట్లకు పై మాటే. ఆయనకు రియల్ ఎస్టేట్, మీడియా, నిర్మాణం, సాఫ్ట్‌వేర్, ఫార్మా రంగాలలో వ్యాపారాలు కూడా ఉన్నాయి.

అత్యధిక కొనుగోళ్లు ఆ సంస్థవే

ఆసక్తి కలిగించే విషయమేమంటే ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీసెస్ ఎన్నికల బాండ్లను అత్యధికంగా కొనుగోలు చేసిన సంస్థగా నిలిచింది. 2020 అక్టోబర్, ఈ ఏడాది జనవరి మధ్యకాలంలో బాండ్లపై ఈ సంస్థ రూ.1,368 కోట్లు ఖర్చు చేసింది. 2019 ఏప్రిల్, 2023 నవంబర్ మధ్యకాలంలో ఎన్నికల బాండ్ల ద్వారా డీఎంకే పార్టీ ఖాతాలో రూ.656.5 కోట్లు చేరాయి. ఇందులో రూ.509 కోట్లు మార్టిన్ నుండే అందాయి. డీఎంకేకు కాకుండా ఏయే పార్టీలకు మార్టిన్ సంస్థ విరాళాలు అందించిందీ తెలియరాలేదు.

దాడుల సమయంలోనే బాండ్ల కొనుగోలు

గత కొద్ది సంవత్సరాల్లో మార్టిన్ సంస్థపై అనేకసార్లు దర్యాప్తు సంస్థలు దాడి చేశాయి. 2007 నుండీ ఆయన దర్యాప్తు సంస్థల నిఘా నీడలో ఉన్నారు. 2011లో మార్టిన్, ఆయన సన్నిహితులపై సీబీఐ 30 కేసులు నమోదు చేసింది. 2019లో మనీ లాండరింగ్ కేసులో మార్టిన్‌పై ఈడీ విచారణ ప్రారంభించింది. అందులో భాగంగా 2022 ఏప్రిల్ నుండి 2023 మే వరకూ ఆయన కంపెనీ ఆస్తులను జప్తు చేసింది. 2022 ఏప్రిల్, డిసెంబర్ మధ్యకాలంలో ఫ్యూచర్ గేమింగ్ రూ.290 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. 2022 సెప్టెంబర్, 2023 ఏప్రిల్ మధ్యకాలంలో మార్టిన్, ఆయన అల్లుడు ఆధవ్ అర్జున్ ఆస్తులపై దాడులు జరిగాయి. ఆదే సమయంలో ఫ్యూచర్ గేమింగ్ రూ.303 కోట్ల విలువైన బాండ్లు కొనుగోలు చేసింది.

రూ.100 కోట్లకు చేరువలో రాజకీయ ప్రకటనల వ్యయం !

- గత ఏడాది మార్చితో పోలిస్తే తొమ్మిది రెట్లు అధికం



న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు ప్రసార మాధ్యమాలలో...ముఖ్యంగా గూగుల్ యాడ్స్‌లో భారీగా ప్రకటనలు గుప్పిస్తున్నాయి. ఈ నెల 17వ తేదీ నాటికి ప్రకటనల ఖర్చు సుమారు రూ.100 కోట్లకు చేరింది. గత సంవత్సరం మార్చి నెలలో రాజకీయ ప్రకటనలపై పెట్టిన ఖర్చు కేవలం రూ.11 కోట్లు మాత్రమే. అంటే ఇప్పటికే తొమ్మిది రెట్లు అధికంగా ఖర్చు చేశారన్న మాట. గూగుల్ తెలిపిన వివరాల ప్రకారం రాజకీయ పార్టీ, పార్టీ సభ్యుడు, లోక్‌సభ లేదా శాసనసభ సభ్యుడు ఇచ్చే ప్రకటనలను ఎన్నికల ప్రకటనలుగా పరిగణిస్తారు. గూగుల్ రాజకీయ యాడ్స్ కోసం 2019 నుండే సమాచారాన్ని సేకరిస్తున్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకూ రాజకీయ ప్రకటనలపై చేసిన ఖర్చును పరిగణనలోకి తీసుకుంటే గత మూడు నెలల కాలంలో పెట్టిన ఖర్చే ఎక్కువగా ఉంది. గూగుల్ సమాచారం ప్రకారం రాజకీయ ప్రకటనలపై బీజేపీ అత్యధికంగా రూ.30.9 కోట్లు ఖర్చు చేసింది. ఇదే కాలంలో కాంగ్రెస్ పార్టీ రూ.18.8 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టింది.

ఉత్తరప్రదేశ్‌లో గూగుల్ యాడ్స్ విలువ ఎక్కువ. ఒడిషా, మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. గూగుల్ యాడ్స్‌పై పెట్టిన మొత్తం ఖర్చులో వీడియో యాడ్స్ వాటా అత్యధికంగా 86.4%గా ఉంది. చిత్రాల ద్వారా ఇచ్చిన ప్రకటనల ఖర్చు 13.6%. టెక్స్ట్ రూపంలో ఇచ్చిన ప్రకటన వ్యయం నామమాత్రమే.

మల్లారెడ్డి కళాశాల ఎదుట విద్యార్థుల ఆందోళన

- విద్యార్థులను డిటైన్ చేయడంపై ఆగ్రహం
- మల్లారెడ్డి దిష్టిబొమ్మ దహనం
- సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి, నక్క ప్రభాకర్‌గౌడ్



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో విద్యార్థులు సోమవారం ఆందోళనకు దిగారు. 25మంది విద్యార్థులను యాజమాన్యం డిటైన్ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నిరసన చేపట్టారు. కాలేజీ ఎదుట బైటాయించి.. యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మల్లారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ.. మల్లారెడ్డి అగ్రికల్చర్ కళాశాలకు 120మంది విద్యార్థులను తీసుకోవడానికి అనుమతులు మాత్రమే ఉన్నాయని, కానీ 500 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చి ఇప్పుడు లేనిపోని సాకులు చెబుతూ 25 మందిని డిటైన్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల ఫీజులు వసూలు చేస్తూ కళాశాలలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. అర్హత లేని లెక్చరర్లతో కళాశాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. వీరికి పలు విద్యార్థి సంఘాల నేతలు, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ సంఘీభావం తెలిపారు. కళాశాల యాజమాన్యం, విద్యార్థులతో మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా తాను ముందుంటానని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి మాట్లాడుతూ.. యూనివర్సిటీలో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. విద్యార్థుల అటెండెన్స్ సక్రమంగా లేని కారణంగానే విద్యార్థులను డిటైన్ చేసామని వివరణ ఇచ్చారు. కళాశాలకు సంబంధించిన ఏవైనా వివరాలు కావాలంటే విద్యాశాఖ అధికారులకు అందజేస్తామని తెలిపారు.కేవలం మల్లారెడ్డి యూనివర్సిటీలోనే విద్యార్థులను డిటైన్ చేయలేదని, అన్ని కళాశాలల్లో వివిధ కారణాలతో చేస్తున్నారని తెలిపారు.

కవిత రూ.100 కోట్లిచ్చారు

(మొదటిపేజీ తరువాయి)

రూ.100 కోట్లు చెల్లించడంలో పాలుపంచుకున్నారని స్పష్టం చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22 రూపకల్పన, అమలులో అవినీతి, కుట్రల ద్వారా హోల్ సేలర్స్ నుంచి కిక్ బ్యాక్ రూపంలో నిరంతరం అక్రమంగా నిధులు ఆప్‌కు మళ్లించబడ్డట్లు తెలిపింది. ఈ కుట్ర ద్వారా కవిత, ఆమె భాగస్వాములు ఆప్‌కు చెల్లించిన మొత్తాన్ని తిరిగి పొందాల్సి ఉందని పేర్కొంది. ఈ మొత్తం కుట్రలో లాభాలు/ వసూళ్ల వివరాలు మరిన్ని తేలాల్సివుందని వెల్లడించింది.

ఈ మేరకు సోమవారం ఈడీ కార్యాలయం అధికారిక ప్రకటనను విడుదల చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈ నెల 15 న హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో సోదాల అనంతరం ఎమ్మెల్సీ కవితను ఈడీ (హెచ్ క్యూఆర్ఎస్) ఆఫీస్ అదుపులోకి తీసుకుందని తెలిపింది. 16వ తేదిన స్పెషల్ కోర్టు కస్టోడియల్ ఇంటరాగేషన్ కోసం ఈనెల 23 వరకు ఈడీ కస్టడికి అప్పగించిందని వెల్లడించింది. కాగా ఆమె ఇంట్లో సోదాలు జరుగుతోన్న సందర్భంలో కవిత బంధువులు, సన్నిహితులు ఈడీ అధికారుల విధులకు ఆటంకం కలిగించారని పేర్కొంది.

రూ. 128.79 కోట్లు సీజ్

ఈ కేసులో ఇప్పటి వరకు ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై, ముంబై, తదితర ప్రాంతాలతో సహదేశ వ్యాప్తంగా 245 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్లు తెలిపింది. ఆప్‌కు చెందిన మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్, విజయ్ నాయర్‌తో సహా 15 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించింది. రూ. 128.79 కోట్లు సీజ్ చేసినట్లు స్పష్టం చేసింది. ఈ కేసులో ఒక ప్రాసిక్యూషన్(నేరారోపణ), 5 సప్లమెంటరీ కంప్లైట్స్‌ను దాఖలు చేసినట్లు ఈడీ పేర్కొంది. ఈ కేసులో ఇంకా తదుపరి విచారణ కొనసాగుతోందని ప్రకటనలో స్పష్టం చేసింది.

నేడు సుప్రీంకోర్టుకు కవిత పిటిషన్

ఈడీ అరెస్ట్ పై తాజాగా కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత అరెస్ట్ తర్వాత తొలిసారి సుప్రీంకోర్టు ముందుకు గతంలో ఆమె దాఖలు చేసిన 105 పేజీలతో కూడిన రిట్ పిటిషన్ (క్రిమినల్) విచారణకు రానుంది. దర్యాప్తు సంస్థలు తనపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా చూడాలంటూ కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అలాగే ఈడీ ఆఫీసుకు మహిళలను విచారణకు పిలవవచ్చా? అనే అంశంపై గతేడాది మార్చిలో కవిత తరపు న్యాయవాది వందన సెఘల్ మొత్తం 105 పేజీల పిటిషన్ వేశారు. దాదాపు ఏడాది కాలంగా ఈ కేసు విచారణ వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా ఈ నెల 15న ఈ పిటిషన్‌ను జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్‌తో కూడిన బెంచ్ విచారించాయి. ఈ సందర్భంగా కవిత తరపు సీనియర్ అడ్వకేట్ విక్రమ్ చౌదరి వాదనలు వినిపిస్తూ గత ఆదేశాల ప్రకారం ఈనెల 13న నాన్ మిస్ లీనియస్ రోజు రావాల్సిన పిటిషన్, మిస్ లీనియస్ రోజైన 15వ తేదిన బెంచ్ ముందుకు వచ్చిందన్నారు. వచ్చేవారంలో నాన్ మిస్లీనియస్ రోజు ఈ పిటిషన్ విచారించాలన్న విక్రమ్ చౌదరి విజ్ఞప్తితో ధర్మాసనం మార్చి 19కి వాయిదా వేసింది. కాగా అదే రోజు మధ్యాహ్నం హైదరాబాద్‌లోని కవిత నివాసంలో సోదాల పేరిట ప్రవేశించిన ఈడీ అధికారులు సాయంత్రానికి ఆమెను అరెస్ట్ చేసి ఢిల్లీ తరలించారు.

కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు

తన అరెస్టును నిరసిస్తూ కవిత న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు. ఒకవైపు సుప్రీంకోర్టులో తన పిటిషన్ పెండింగ్‌లో ఉండడం, మూడు రోజుల్లో పిటిషన్ మరోసారి బెంచ్ ముందుకు రానున్న టైంలో తనను ఈడీ అక్రమంగా అరెస్ట్ చేసిందని సోమవారం ఉదయం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.ఈ మేరకు ఆమె తరపు న్యాయవాదులు కోర్టు ధిక్కరణ కేసు దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్‌కు డైరీ నంబర్ వచ్చినా... సోమవారం లిస్ట్ కాలేదు. అయినప్పటికీ ఈ అంశాన్ని సోమవారం కవిత తరపు న్యాయవాదులు కోర్టు ముందు మెన్షన్ చేయలేదు. ఎలాగు మంగళవారం (నేడు) రెగ్యులర్ బెంచ్ ముందుకు కవిత పిటిషన్ రానున్న నేపథ్యంలో అదే టైంలో అక్రమ అరెస్ట్ అంశాన్ని లేవనెత్తాలని భావిస్తున్నట్లు తెలిసింది. అలాగే ఎందుకు మూడు రోజులు ముందు అత్యవసరంగా ఆమెను అరెస్ట్ చేశారని వాదించనున్నారు. ఆమె దేశం విడిచి పారిపోవడం లేదని, రాజకీయ నాయకురాలైన తాను.. తన పార్టీ తరపున ఎన్నికల ప్రచారానికి దూరమయ్యే ఆస్కారం ఉందని బెంచ్‌కు వివరించే అవకాశముంది.

తెలంగాణ గ్రౌండ్‌వాటర్ డివైనర్స్ అసోసియేషన్ ఆవిర్భావం

- నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక
- అధ్యక్షులు కళింగ హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా రవీందర్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ గ్రౌండ్ వాటర్ డివైనర్స్ అసోసియేషన్ ఆవిర్భవించింది. హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలోగల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం నూతన రాష్ట్ర కమిటీని ప్రతినిధులు ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా చంద్రమౌళిగుప్త, అధ్యక్షులుగా కళింగ హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా యాదగిరి, టి మాధవ్, మధుసూదన్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా వీరయ్య, పి స్వామి, ఐ శ్రీను, గౌరవ సలహాదారులుగా ప్రశాంత్, మూడ్ శోభన్ నాయక్, కోట రమేష్ ఎన్నికయ్యారు. హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి సాగర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ నాయక్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రైతులకు నీరందించాలని ప్రభుత్వానికి సూచించారు. అందుకు సాధ్యమైనంత వరకు రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అశాస్త్రీయ భావజాలం నుంచి శాస్త్రీయ పద్ధతుల వైపు రైతులు ప్రయాణం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఓ సారి ఓడితే నష్టమేమీ లేదు...

- దళితులతో కలిసి బహుజనులు పోరాడాలే : బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్
- గులాబీ తీర్థం పుచ్చుకున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్
- కేసీఆర్ నాయకత్వంలో పని చేయటం ఆనందంగా ఉందంటూ వ్యాఖ్య
- ప్రవీణ్‌ను త్వరలోనే బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిని చేస్తా : కేసీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'గాడిద వెంట వెళితేనే గుర్రం విలువ తెలుస్తుంది...' అని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు ఆ పార్టీకి ఓటేశారని అన్నారు. కేవలం మూణ్నెల్లలోనే వారికి వాస్తవాలు బోధపడుతున్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఒక్కసారి ఓడిపోయినంత మాత్రాన నష్టమేమీ లేదని ఆయన అన్నారు. బీఎస్పీకి రాజీనామా చేసిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సోమవారం ఎర్రవెలిల్లోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ... దళితులతోపాటు బహుజనులు కలిసి పోరాటం చేయాలన్నారు. అప్పుడే హక్కులు, రాజ్యాధికారం సాధ్యమవుతాయని చెప్పారు. ఈ క్రమంలో అగ్రవర్ణాల్లోని పేదలను కలుపుకుని పోవాలని చెప్పారు. కాన్షీరాం ఇదే సిద్ధాంతంపై పోరాటం చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు దాన్ని కొనసాగించాల్సిన అవసరముందని సూచించారు. జనాభాలో 20 శాతంగా ఉన్న దళితులు ఐక్యంగా నిలబడితే సాధించనిదేమీ లేదన్నారు. దేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ దళితుల మీదనే దాడులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బహుజనుల్లో సైతం సామాజిక చైతన్యాన్ని పెంచాలని కోరారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇప్పటి వరకూ దళిత బంధు లాంటి పథకాన్ని ప్రవేశపెట్టలేదని కేసీఆర్ ఈ సందర్భంగా తెలిపారు. అయితే ఆ పథకం వల్లే బీఆర్ఎస్‌కు దెబ్బ పడిందంటూ చాలా మంది విమర్శిస్తున్నారని వాపోయారు. అది సరికాదని అన్నారు. దళిత బంధును ఎస్సీ వర్గాలు ఎందుకు పాజిటివ్‌గా తీసుకోలేక పోయాయనే విషయమై బహుజన యువ మేధావులు ఆలోచించాలని కోరారు. రైతు బంధుపై కూడా అనేక మందితో చర్చించామనీ, ఆ తర్వాతే అమల్లోకి తెచ్చామని వివరించారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో అనివార్యంగా కొన్ని మాటలు అనాల్సి వచ్చిందే తప్ప తానెప్పుడూ అసభ్యంగా మాట్లాడలేదని కేసీఆర్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. తానెవర్నీ పరుష పదజాలంతో దురుసుగా తిట్టలేదని అన్నారు. ఎన్నికల్లో ఓడినా గెలిచినా ఒకే మాదిరిగా ఉండాలనీ, అంతేతప్ప అధికారంలో ఉన్నప్పుడు ఒక రకంగా, లేనప్పుడు మరో రకంగా ఉండకూడదని సూచించారు. ప్రవీణ్ కుమార్‌ను హృదయపూర్వకంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నానని చెప్పారు. త్వరలోనే ఆయన్ను బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిని చేస్తానని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉన్నతస్థానం కల్పిస్తామని హామీనిచ్చారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... కేసీఆర్ నాయకత్వంలో పని చేయటం తనకు ఆనందాన్ని కలిగిస్తోందని అన్నారు. బలమైన తెలంగాణ వాదానికి, బహుజన వాదం కలిస్తే బాగుంటుందనే ఉద్దేశంతో బీఆర్ఎస్‌తో పొత్తుకు సిద్ధమయ్యామని తెలిపారు. అయితే ఆ పొత్తును రద్దు చేసుకోవాలంటూ మాయావతి తనపై ఒత్తిడి పెంచారనీ, అది ఇష్టం లేకపోవటంతోనే బీఎస్పీకి రాజీనామా చేశానని వివరించారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్‌లో చేరేందుకు నిర్ణయించుకున్నట్టు వెల్లడించారు. 'నీది పాలమూరే, నాది పాలమూరే అంటూనే సీఎం రేవంత్ నన్ను బెదిరించేందుకు ప్రయత్నించారు...' అని వాపోయారు. అందువల్ల గొర్రెల మందలో తానొక గొర్రెను కాదల్చుకోలేకే బీఆర్ఎస్‌లో చేరానని స్పష్టం చేశారు.

ఫిరాయింపులపై బీఆర్ఎస్ విమర్శలా?

- కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ విమర్శలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. సోమవారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో 39 మంది ప్రతిపక్ష సభ్యులను చేర్చుకున్నారని గుర్తుచేశారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు చేస్తుంటే చూస్తూ ఊరుకుంటామా? అని ప్రశ్నించారు. దెబ్బకు దెబ్బ తీస్తామని హెచ్చరించారు. తమ ప్రభుత్వాన్ని ఐదేండ్ల పాటు ఎలా కాపాడుకోవాలో సీఎం రేవంత్‌రెడ్డికి బాగా తెలుసని వ్యాఖ్యానించారు.

తమిళిసైకి దాసోజు బహిరంగ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గవర్నర్ పదవికి రాజీనామా చేసిన తమిళిసై సౌందర్ రాజన్‌కు బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ సోమవారం బహిరంగ లేఖ రాశారు. ఎమ్మెల్సీల ఎంపిక సందర్భంగా తీసుకున్న నిర్ణయాన్ని కోర్టు తప్పు పట్టిన నేపథ్యంలో తిరిగి పున:సమీక్షించాలని కోరినా గవర్నర్‌గా స్పందిచలేదని లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. మీ హయాంలో మాకు అన్యాయం జరిగినా రాజకియాల్లోకి అడుగు పెడుతున్న మీరు ఆ రంగంలో విజయం సాధించాలని లేఖలో ఆకాక్షించారు.

ప్రజావాణి నిలిపివేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ఈ కార్యక్రమం వాయిదా వేస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి సేవలు జూన్ 7 నుంచి పున ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

దానంపై అనర్హత వేటేయండి..

- స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు బీఆర్ఎస్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ తరపున ఖైరతాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌పై అనర్హత వేటేయాలని ఆ పార్టీ... స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కోరింది. ఈ మేరకు సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారి లక్ష్మారెడ్డి తదితరులు స్పీకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ... ఒక పార్టీలో గెలిచి, ఇంకో పార్టీలోకి ఫిరాయించటం సరికాదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి గతంలో దానం నాగేందర్‌ను ఉద్దేశించి... 'బీడీలు అమ్ముకునేవాడు...' అంటూ వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆయనతో బీడీలు అమ్మించటానికే కాంగ్రెస్‌లో చేర్చుకున్నారా..? అని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించి మూణ్నెల్లలో చర్యలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు. 'మేం గేట్లు తెరిచాం...' అంటూ సీఎం రేవంత్ బెదిరిస్తున్నారని వాపోయారు. తమకు కూడా గేట్లు తెరిచే టైం వస్తుందనీ, అప్పుడు తమ ప్రతాపమేంటో చూపిస్తామని హెచ్చరించారు.

జొమాటో డెలివరీ బాయ్..
తాను మరణిస్తూ మరో ఇద్దరికి ఊపిరి

- విజయవంతంగా లివర్ మార్పిడి చేసిన కాంటినెంటల్ హాస్పిటల్స్ డాక్టర్స్ టీమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన 19 ఏండ్ల బిశ్వాల్ ప్రభాస్, స్థానిక కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతూ, పార్ట్ టైమ్ జాబ్ కింద జొమాటో ఫుడ్ డెలివర్ బాయ్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 14వ తేదీన యాక్సిడెంట్‌కు గురయ్యాడు. తీవ్రంగా గాయపడ్డ బిశ్వాస్ ప్రభాస్‌ని హుటాహుటిన దగ్గరలోని కాంటినెంటల్ హాస్పిటల్స్ తీసుకొచ్చారు. ప్రభాస్ పరిస్థితిని పరిశీలించిన డాక్టర్లు.. తనకు బ్రెయిన్ డెడ్ అయ్యిందని ప్రభాస్ తల్లిదండ్రులకు చెప్పారు. కొన ఊపిరితో ఉన్న ప్రభాస్‌ను రక్షించడం కష్టమని డాక్టర్లు తెలిపారు. అదే సమయంలో అవయవదానం గురించి ప్రభాస్ తల్లిదండ్రులకు వివరించారు. కొడుకు పరిస్థితిని చూసి కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు.. గొప్ప మనసుతో కొడుకు అవయవాలను దానం చేసి ఇతరులకు జీవం పోశారు. అలా ప్రభాస్ నుంచి కాలేయాన్ని సోమవారం కాంటినెంటల్



హాస్పిటల్స్‌లో వేరే వాళ్ళకు, చాలా శ్రమపడి విజయవంతంగా అమర్చారు డాక్టర్ సెంథిల్ కుమార్ అండ్ టీమ్. ఇలా అవయవదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడటం చాలా గొప్ప విషయం అన్నారు కాంటినెంటల్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు డాక్టర్ గురు ఎస్ రెడ్డి.

నగదు పంపిణీపై ప్రత్యేక దృష్టి

- జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్
- ఎన్‌ఫోర్స్‌మెంట్, జిల్లా నోడల్ అధికారులతో సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

రానున్న పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియను ప్రశాంతవాతావరణంలో పూర్తి చేస్తామని, ముఖ్యంగా నగదు తరలింపుపై ప్రత్యేక దృష్టి సారించినట్టు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. ఈ మేరకు నగదు పంపిణీని అరికట్టేందుకు విస్తత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్సుమెంట్, జిల్లా నోడల్ అధికారులతో జీహెచ్ఎంసీ కమాండ్ కంట్రోల్‌లో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నోటిఫికేషన్ ముందు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. మద్యం నియంత్రణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, అక్రమ మద్యాన్ని పట్టుకుని సీజ్ చేయాలని ఎక్సైజ్ అధికారిని ఆదేశించారు. మద్యం షాపులను 100 శాతం కవరేజ్ అయ్యే విధంగా సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రూ. 10 లక్షలపైబడిన నగదుపై వచ్చిన ఫిర్యాదులపై జాప్యంకాకుండా చర్యలు తీసుకోవాలని ఆదాయ పన్ను శాఖ నోడల్ అధికారిని ఆదేశించారు. జాప్యం కారణంగా అక్కడికి వెళ్లిన ఎన్‌ఫోర్సుమెంట్ బృందాల సమయం వృధా అవుతుందని ఐటీ అధికారులకు సమాచారం వచ్చిన వెంటనే విచారణ చేపట్టే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సందర్భంగా ప్రలోభాలకు తావివ్వకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సెంట్రల్ కస్టమ్స్ అధికారులను ఆదేశించారు. వేర్ హౌసెస్ మ్యాపింగ్ వివరాలను తెలియజేయాలన్నారు. జనవరి 1 నుండి జరిగిన బ్యాంక్ లావాదేవీల వివరాలతోపాటు యూ.పీ.ఏ వివరాలను ఇవ్వాలని ఎస్.ఎల్.బీ.ఓ అధికారిని ఆదేశించారు. నార్కోటిక్ డ్రగ్స్ సంబంధించిన కేసులపై ఫోకస్ పెట్టాలని నార్కోటిక్ అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసే సందర్భంలో మిగతా శాఖల సిబ్బంది పేర్లను పోలీస్ శాఖ కు పంపించాలని రవాణా, ఎక్స్ సైజ్ శాఖ అధికారులను కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ పోలీస్ కమిషనర్ లా అండ్ ఆర్డర్ విక్రమ్ సింగ్ మాన్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో రాచకొండ, హైదరాబాద్, సైబరాబాద్ మూడు పోలీస్ కమిషనరేట్ పరిధిలో 18 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చెక్‌పోస్టు వద్ద 24గంటల పాటు పోలీసులు, ఇతర సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా పనిచేస్తారని తెలిపారు. ఇందుకుగాను రవాణా, ఎక్స్‌సైజ్, జీఎస్‌టీతోపాటు తదితర ఇతర శాఖలకు చెందిన వారు వారి సిబ్బంది వివరాలు మంగళవారంలోగా (నేడు) అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఈ.వీ.డీ.ఎం. డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, ఎన్నికల వ్యయం నోడల్ అధికారి శరత్ చంద్రతోపాటు ఆయా శాఖల ఐటీ, నార్కోటిక్, ఎస్.ఎల్.బీ.సీ, ఆర్.బీ.ఐ, ఎక్స్‌సైజ్, ఆర్‌టీఆర్‌తోపాటు ఆయా శాఖల ఎన్‌ఫోర్స్‌మెంట్ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రజక ఫెడరేషన్ పాలకవర్గాన్ని వెంటనే నియమించాలి

- రాష్ట్ర రజక వృత్తిదారుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ



నవతెలంగాణ-నాగోల్

తెలంగాణ రాష్ట్రంలో రజక ఫెడరేషన్ ఉన్నప్పటికీ గడిచిన 10 సంవత్సరాలుగా పాలకవర్గ నియామకానికి నోచుకోలేక పోయిందని ఇప్పటికైనా ఈ ప్రభుత్వమైనా రజక ఫెడరేషన్ కు వెంటనే పాలకవర్గాన్ని నియమించి రజకులను అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్ర రజక వృత్తిదారుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నాగోల్‌లో జరిగిన శ్రీ బాబా రజక సహకార సంఘం సమావేశం బొడ్డుపల్లి మధు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గత కార్యక్రమాలపై చర్చించి సమీక్షించి అధ్యక్ష కార్యదర్శులు రిపోర్టు అందజేశారు. అనంతరం భవిష్యత్ కార్యక్రమాలపై ముఖ్య అతిథిగా హాజరైన బొడ్డుపల్లి కృష్ణ రాష్ట్ర రజక వృత్తిదారుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడ్డ కొత్త ప్రభుత్వం రజక ఫెడరేషన్ ద్వారా రజక వృత్తిదారులకు తగువిధంగా ఆదుకోవాలని అదేవిధంగా ఫెడరేషన్‌కు చైర్మెన్ కమిటీ ని ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఆన్‌లైన్ చేసుకున్న రజక సొసైటీలకు నిధులు కేటాయించాలని రాష్ట్రంలో ఉన్న అన్ని రజక వృత్తిదారుల సహకార సంఘాలను ఈ ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీలో అధ్యక్షులుగా బొడ్డుపల్లి సహదేవ్ , ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి మధు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇద్దరు డైరెక్టర్లతోటి మొత్తం పదిహేను మంది సభ్యులతో పునర్నిర్మాణం చేసుకున్నారు.

కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పని చేద్దాం





- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

బీఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం శ్రీనగర్ కాలనీలోని సబితా ఇంద్రారెడ్డి నివాసంలో రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం సన్నాహక సమావేశం ఈనెల 24వ తేదీన ఉదయం 10 గంటలకు మీర్‌పేట్ లోని ఎస్ వై ఆర్ గార్డెన్స్ లో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మెన్ లు, మాజీ జెడ్పీ చైర్మెన్ లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మెన్‌లు, అన్ని డివిజన్ ల అధ్యక్షులు, నాయకులు కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తున్నదని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుంచి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు అరికెపుడి గాంధీ, ప్రకాష్ గౌడ్ ,కాలే యాదయ్య ,ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, యెగ్గె మల్లేశం ,దయనంద్ గుప్తా ,మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్ ,మహేశ్వర్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మెన్ కష్టారెడ్డి , యువ నాయకులు కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలకు ప్రాధాన్యతనిద్దాం

- ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ -నాగోల్

చేనేత వస్త్రాలకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత నిచ్చి ప్రతీ సోమవారం ధరించి నేతన్నుల సామాజిక ఆర్థిక అభివద్ధికి తోడ్పడి వారికి చేయూతనిద్దామని రాష్ట్ర పర్యాటక అభివద్ధి సంస్థ మాజీ చైర్మెన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. నేతన్నలకు చేయూత నివ్వాలనే ఉద్దేశంతో, చేనేత కార్మిక రంగానికి,చేనేత కార్మికులకు సామాజిక న్యాయం చేయడానికి, ఉపాధి కల్పించే దిశగా ప్రతీ సోమవారం తాను చేనేత వస్త్రాలు ధరించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే నేడు కూడా చేనేత వస్త్రాలు ధరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరు చేనేత వస్త్రాలకు ప్రాధాన్యతనిచ్చి చేనేత కార్మికుల సామాజిక ఆర్థిక బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు.



క్రీడలతో శారీరక దృఢత్వం

- జోనల్ ఇన్‌చార్జ్ అంకమ్మరావు

నవతెలంగాణ - చైతన్యపురి

విద్యార్థులకు క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దఢత్వాన్ని పెంపొందించుకోవచ్చు అని భాష్యం పాఠశాల జోనల్ ఇంచార్జ్ అంకమ్మరావు అన్నారు. భాష్యం లిటిల్ చాంప్స్ జోనల్ లెవెల్ ఫైనల్ స్పోర్ట్స్ మీట్ కాంపిటీషన్ మీర్‌పేట్ ఫ్రీడమ్ మైదానంలో నిర్వహించారు. భాష్యం జోన్ 3 కి సంబంధించిన 8 బ్రాంచీల మధ్య క్రీడా పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జోనల్ ఇన్‌చార్జి అంకమ్మరావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులలో పోటీతత్వం పెరుగుతుందన్నారు. నిత్యం పుస్తకాలతో కుస్తీ పడే విద్యార్థులకు క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో 8 బ్రాంచీలకు చెందిన ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో ఉంటా.. బాధ్యతతో పనిచేస్తా



- చైర్మెన్ మల్ రెడ్డి రాంరెడ్డి

నవతెలంగాణ-ఎల్బీనగర్

అందరికీ అందుబాటులో ఉంటూ బాధ్యతతో పనిచేస్తానని తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. చైర్మెన్ గా మల్ రెడ్డి రామ్ రెడ్డి నియమితులైన సందర్భంగా చైతన్యపురిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి అభిమానులు చేరుకొని అయనను ఘనంగా సత్కరించారు. అనంతరం రాం రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తానని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు అందుబాటులో ఉంటానని ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా తనను సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మంజుల రెడ్డి, వేణు యాదవ్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గజ్జి శ్రీనివాస్ యాదవ్, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జయమ్మ, జయపాల్ రెడ్డి, సుజాత రెడ్డి, అరుణ్, భాను, శరత్ రెడ్డి, సంజీవరెడ్డి, భాస్కర్ చారి, వెంకటేష్, గోవర్ధన్, రవి, నారాయణ, స్వామి, సౌమ్య రెడ్డి, సప్న, భాస్కర్, జానీ పాపా, షఫీ, ఖలీల్, కృష్ణారెడ్డి, విజయ్, శీను, భరత్ రెడ్డి, చందు, శాంతప్ప, బీర బాలకష్ణ, అరవింద్, ప్రేమ్ నాయక్, వివిధ నియోజకవర్గ ముఖ్య నేతలు, నాయకులు, మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

మల్ రెడ్డి రాం రెడ్డికి అభినందనల వెల్లువ

రాష్ట్ర రోడ్ల అభివద్ధి సంస్థ చైర్మెన్ గా నూతనంగా నియమితులైన కాంగ్రెస్ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ మల్‌రెడ్డి రాంరెడ్డికి ఎల్బీనగర్ నియోజకవర్గం, . ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అభినందనలు తెలియజేశారు. బొకేలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మల్‌రెడ్డి రాంరెడ్డి కాంగ్రెస్ నుంచి ఎల్బీనగర్ టికెట్ ఆశించారు.కానీ మధుయాష్కీ గౌడ్ కూడా ఎల్బీనగర్ టికెట్ ఆశించడంతో రాం రెడ్డి కి టికెట్ రాలేదు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రోడ్ల సంస్థ చైర్మెన్‌గా రాంరెడ్డికి అవకాశం కల్పించారు. పార్లమెంట్ ఎన్నికల ముందు రాం రెడ్డికి చైర్మెన్ పదవి రావడంతో అభిమానులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎల్బీనగర్‌లోని చైతన్యపురి కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చి అభినందనలు తెలియజేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, ఎల్బీనగర్ నియోజకవర్గంలో అనేకమంది మల్ రెడ్డి రాం రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్టు తెలుస్తోంది.

ఉన్నత విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి
- అవార్డులు పొందిన వారికి ఘన సన్మానం

నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి సమాజంలో ఉన్నత విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపుతో పాటు పేరు ప్రతిష్టలు పొందుతారని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంసీఆర్ కాలనీలోని బ్రాహ్మణ భవనంలో బడంగ్ పేట బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో జ్యోతిష్య శాస్త్రంలో డాక్టరేట్ పట్ట పొందిన బ్రహ్మశ్రీ శ్రీకష్ణ విక్రమ్ శర్మ, కళారంగంలో డాక్టరేట్ పొందిన వోలేటి శ్రీనివాసాచార్యులు, నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన బొడ్డుపల్లి సారిక, డాక్టరేట్ ఇన్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సులో పొందిన మల్లికార్జున రావుల అభినందనల కోసం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బీమిడి స్వప్న జంగారెడ్డితో కలసి మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి అవార్డు పొందిన వారిని బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించటం అభినందనీయమన్నారు.వీరంతా సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధనకు కృషి



నవతెలంగాణ-తుర్కయంజాల్

తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధనాకు ఎల్లవేళలా కృషి చేస్తామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగే విష్ణువర్ధన్, రాష్ట్ర కన్వీనర్ కందాల బలదేవ రెడ్డి లు అన్నారు. సోమవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కోహెడలోని టీయూఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఫోరం రాష్ట్ర చైర్మన్ డా.చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం మండల కమిటీల నియామకాలు చేపట్టినట్టు వారు తెలిపారు. టీయూఎఫ్ మంచాల మండల అధ్యక్షుడిగా గజ్జి ఐలయ్య యాదవ్, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలిగా ఆమనగంటి రాధ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా గుండె రవీందర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కో-కన్వీనర్ గా బంగారి నర్సింగ రావు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా తన్నీరు కళాపూర్ణను నియమించారు. వారు మాట్లాడుతూ ఉద్యమకారుల లక్ష్యాలను నెరవేర్చేం దుకు పనిచేస్తామన్నారు. ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిది లుగా దక్షిణ తెలంగాణ కన్వీనర్ గుర్జని వెంకటేశం గౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కారిం గుల నరేందర్ గౌడ్, రాష్ట్ర సెక్రెటరీ పల్లె నర్సింహగౌడ్, సీని యర్ ఉద్యమకారులు ఎలిగపెల్లి కృష్ణ, ఎసూరి జంగయ్య, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- నాగోల్

నాగోల్ డివిజన్ పరిధిలోని చెరువు కట్ట వద్ద గత తొమ్మిది సంవత్సరాలుగా నాగోల్ గ్రామానికి చెందిన మహేష్, కోటయ్యల ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. అందులో భాగంగా సోమవారం నాగోల్ చెరువు కట్ట వద్ద చలివేంద్రం ఏర్పాటుచేశారు. ఈ మేరకు నాగోల్ గ్రామవాసి పెద్దలు బద్దం సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి చలివేంద్రాలు మరిన్ని ఏర్పాటు చేస్తే ప్రతీ ఒక్కరికి దప్పికను తీర్చినవారవుతారని ఆయన అన్నారు. ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేసిన నాగోల్ గ్రామ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బద్దం నరేందర్ గౌడ్,ఉమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- మాజీ ఎమ్మెల్యే కిచ్చెనగారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనట్టు మాజీ ఎమ్మెల్యే, ం కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జీ కిచ్చెనగారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 10వ డివిజన్ ఇందిరమ్మ కాలనికి, జెఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలకు చెందిన సుమారు 150 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. దివంగత మాజీ సీఎం వైఎస్ఆర్ అధికారంలో ఉన్న సమయంలో పేద ప్రజల కోసం నిర్మాణం చేసిన జేఎన్ఎన్‌యూఆర్ఎం పథకంలో నిర్మాణం చేసిన ఇండ్లను త్వరలో ఇండ్లు లేని పేద ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మహేశ్వరం నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు కావటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర జైహింద్, అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్ రెడ్డి,నాయకులు శ్రీరామ్ రెడ్డి, బాలింగని జంగయ్య సుబాన్ యాదవ్, సామ ప్రభాకర్ రెడ్డి, బోయపల్లి వెంకట్ రెడ్డి,గుర్రంగూడ కు చెందిన సీనియర్ నాయకులు విస్తువర్ధన్ రెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

పోక్సో కేసులో బాలుడు అరెస్టు

నవతెలంగాణ-హాయత్ నగర్

నాలుగేండ్ల చిన్నారిపై 15 ఏండ్ల బాలుడు లైంగికదాడికి పాల్పడిన దారుణ ఘటన సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 17న జరిగింది. వివరాల్లోకెళ్తే.. కర్మన్‌ఘట్ లోని ఓ కాలనీలో బాధిత కుటుంబ సభ్యులు నివాసం ఉంటున్నారు. అయితే వారి ఇంట్లో ఎవరూ లేని సమయంలో 4 ఏండ్ల బాలికపై అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న 15 ఏండ్ల బాలుడు అఘాయిత్యానికి యత్నించాడు. బాలిక కేకలు వేయడంతో పక్క వారు గమనించి బాలిక తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. బాలిక తల్లిదండ్రులు ఇంటికి వచ్చిన తర్వాత బాలిక నుండి వివరాలు అడిగి సరూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు . పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకుని సోమవారం జువైనల్ హోమ్‌కు తరలిచారు. అయితే ఎల్‌బీనగర్‌లో ఉన్న ఏసీపీ కార్యాలయం వద్ద బాధిత కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు.తమకు ఏసీపీ అన్యాయం చేశారని, తమకు న్యాయం జరగాలని నినాదాలు చేశారు. ఎల్‌బీనగర్ ఏసీపీ కృష్ణయ్యను వివరణ కోరగా నిందితుడు కూడా మైనర్ కావడంతో అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ,పోక్సో కేసు నమోదు చేసి జువైనల్ హోమ్ కు తరలించామన్నారు.బాధితులకు న్యాయం జరిగేలా సరైన ఆధారాలు కోర్టుకు సమర్పించి నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ద్వారా వెంటనే శిక్ష పడేలా చేస్తామని,ప్రభుత్వం నుంచి బాధితులకు రావాల్సిన నష్ట పరిహారం వచ్చేలా చూస్తామన్నారు.

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యునికి సన్మానం



నవతెలంగాణ -నాగోల్

ఇటీవల కేంద్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రన్ మొదటిసారి నగరానికి వచ్చిన సందర్భంగా ఆయనను సోమవారం డైరెక్టర్ నేషనల్ కమిషన్ కార్యాలయంలో జి.ఎస్.ఐ ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం దక్షిణ ప్రాంత చైర్మెన్ ఆదరణ మహేష్, కార్యదర్శి మధిర సత్యనారాయణ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రాలలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేటు సంస్థలలో జరుగుతున్న అవకతవకలను సరిచేయాలని కోరారు. అదేవిధంగా హైదరాబాద్‌లోని జీఎస్ఐ కార్యాలయాన్ని సందర్శించి రెగ్యులర్గా రోస్టర్ మెయింటెనెన్స్ జరుగుతుందో లేదో ఎనీజిలేటర్ ద్వారా తనిఖీలు చేయాలని రూల్ ఆఫ్ రిజర్వేషన్ కార్యాలయంలో సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని తెలుసుకోవాలని ఈ సందర్భంగా రామచంద్రన్ కోరారు. ఈ కార్యక్రమం లో అల్ ఇండియా జీఎస్ఐఎస్‌సీఎస్‌టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ చైర్మెన్ ఆదర్ల మహేష్, రీజినల్ సెక్రటరీ మధిర సత్యనారాయణ, అసోసియేషన్ ప్రతినిధులు బి. ఆనంద్ కుమార్, బి. లింగ్య, అర్. అరుణ్ కుమార్,ఎస్ టీ బాబు, విట్టల్, నేషనల్ కమీషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన మల్ రెడ్డీ రాంరెడ్డి ని కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు, మాజీ అధ్యక్షులు కుకట్లపల్లి సత్యనారాయణ, గడ్డి అన్నారం అధ్యక్షులు బద్దుల వేణు యాదవ్, సురేందర్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ - చైతన్యపురి



తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నూతనంగా నియమితులైన మల్ రెడ్డి రాంరెడ్డిని కాంగ్రెస్ నాగోల్ డివిజన్ అధ్యక్షురాలు మంజులారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. రామ్ రెడ్డిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి ,ఇంద్రారెడ్డి ,లోకేష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సంతోష్, లాలయ్య గౌడ్ ,మాదవ రెడ్డి ల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నాగోల్

'అల్వాల్ కొత్త చెరువును రక్షించాలి'



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ కొత్త చెరువు కబ్జా కోరుల నుండి రక్షించాలని అల్వాల్ మండల తహసీల్దార్ కు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్వాల్ లో గల కొత్త చెరువు కబ్జాకు గురి అవుతు న్నదని తెలిపారు. దానిని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కబ్జా దారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవల్సిందిగా విన్నవించారు. ఇప్పటికి కొంత భాగం కబ్జాకు గురైందని.. ప్రస్తుతం కూడా కబ్జా దారులు షెడ్డులు నిర్మిస్తున్నారని తెలిపారు. ఇట్టి నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేవని.. కావున ప్రజల తరుపున కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా భావించి ఈ కబ్జాకు గురి అవుచున్న స్థలాన్ని కాపాడేందుకు మీ సహాయ సహకారాలను కోరినట్టు తెలిపారు తక్షణమే స్పందించి చెరువును రక్షించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

కీసరలో ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు


కీసరలో పరీక్ష కేంద్రం వద్ద వేచి ఉన్న విద్యార్థులు ,తల్లిదండ్రులు

నవతెలంగాణ-కీసర

కీసర మండలంలో 10వ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. కీసర మండలంలో 13 సెంటర్లలో 2756 విద్యార్థులు మందికి 2750 మంది విద్యార్థులు హాజరు కాగా ఆరుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని కీసర మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. పరీక్షకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికలు

- కలెక్టరేట్‌లోనే నామినేషన్ల స్వీకరణ
- 'మల్కాజిగిరి'లో 37,28,417 ఓటర్లు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సాధారణ లోక్‌సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఎన్నికలను సజావుగా నిర్వహిం చేందుకు పాత్రికేయులు తమ వంతు సహ కారం అందించాలని కోరారు. జిల్లాలో మల్కాజిగిరి-7 నియోజక వర్గం సాధారణ లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై సోమవారం కలెక్టరేట్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందనీ, ఏప్రిల్ 18-25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందనీ, 26న నామినేషన్ల స్క్రూటినీ, 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందనీ, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందని తెలిపారు.

ఓటర్లు ఇలా..

ఓటరు జాబితా ప్రకారం ఫిబ్రవరి 8వ తేదీ నాటికి మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో 37 లక్షలా 28 వేలా 417 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,5,117 మంది 85 ఏండ్ల వయస్సుకు పైబడిన వారు, 2,6,119 మంది వికలాంగులు ఉన్నారు. వీరికి కావాల్సిన ఫారం-12డి ద్వారా హోం ఓటింగ్ సౌకర్యం కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవడానికి, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15వ తేదీ వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

3,200 పోలింగ్ కేంద్రాలు

జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 3,200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశా రు. ఓటర్‌కు రెండు కిలోమీటర్ల రేడియస్‌లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నారు. బఫర్, రిజర్వ్ బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లు అందు బాటులో ఉంచారు. ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచే జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధం, ఓటర్ల ను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నారు. రాజకీయ పార్టీలు, నాయకులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకోవచ్చు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలుండదు. రాజ కీయ సమావేశాలు, ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థనా స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదు.

అందుబాటులో సర్వెలెన్స్ బృందాలు

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎంసీసీ, సర్వెలెన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీడియో సర్వెలెన్స్ బృందాలు, ఎంపీఎంసీ కమిటీ, వ్యయ పర్యవేక్షణ, తదితర కమిటీలను ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేసుకునే వెలుసుబాటు కల్పించారు. కలెక్టరేట్‌లో ఫిర్యాదులను స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. సి-విజల్ యాప్‌లో లైవ్ వీడియో అప్‌లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయికి చేరుకుని ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

రాజకీయ పార్టీలు వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్, పెట్రోల్‌బంక్ లాంటి పబ్లిక్ స్థలాల్లో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రయివేటు స్థలాల్లో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించనున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ సమావేశంలో డీపీఆర్‌వో అరుంధతి, వివిధ పత్రికల పాత్రికేయులు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు ఇలా..

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మల్కాజిగిరి సెగ్మెంట్ పరిధిలో ఏడుగురు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు. మేడ్చల్ నియోజకర్గానికి కీసర రెవెన్యూ డివిజన్ ఆర్డీవో కె.వెంకట ఉపేందర్‌రెడ్డి, మల్కాజిగిరికి జీహెచ్ఎంసీ, సికింద్రాబాద్ జోన్, జోనల్ కమిషనర్ ఎన్.రవి కిరణ్, కుత్బుల్లాపూర్‌కు ఎల్పీ ఇండస్ట్రీస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సైదులు పులి, కూకట్‌పల్లికి జీహెచ్ఎంసీ, కూకట్‌పల్లి జోన్, జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్, ఉప్పల్‌కు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అడిషినల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) అభిషేక్ అగస్త్య, ఎల్బీనగర్‌కు జీహెచ్ఎంసీ, ఎల్బీనగర్ జోన్, జోనల్ కమిషనర్ పి.ముకుంద్‌రెడ్డి, సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్‌ను నియమించారు.

పోలింగ్ స్టేషన్లు ఇలా..

ఏడు నియోజకవర్గాల్లో మొత్తం 3,228 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో మొత్తం 591 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఇందులో 580 పోలింగ్ కేంద్రాలు, 11 అనుబంధ కేంద్రాలు ఉన్నాయి. మల్కాజిగిరి పరిధిలో మొత్తం 418 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఇందులో 411 పోలింగ్ కేంద్రాలు, 7 అనుబంధ కేంద్రాలు ఉన్నాయి. కుత్బుల్లాపూర్ పరిధిలో మొత్తం 592 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఇందులో 582 పోలింగ్ కేంద్రాలు, 10 అనుబంధ కేంద్రాలు ఉన్నాయి. కూకట్‌పల్లి పరిధిలో 417 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ అనుబంధ కేంద్రాలేమీ లేవు. ఉప్పల్ పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఇందులో అనుబంధ కేంద్రాలేమీ లేదు. ఎల్బీనగర్ పరిధిలో 571 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఇందులో 570 పోలింగ్ కేంద్రాలు, ఒక్క అనుబంధ కేంద్రం ఉంది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో 232 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అనుబంధ కేంద్రాలేమీ లేవు. అర్బన్‌లో 1600 మంది ఓటర్లకు పైగా ఉంటే ఒక పోలింగ్ కేంద్రం, రూరల్‌లో 1500 మందికి పైగా ఉంటే ఒక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

కౌంటింగ్ కేంద్రాలు ఇలా..

లోక్‌సభ ఓటింగ్‌ను లెక్కించేందుకు ఏడు నియోజ కవర్గాలకు ఏడు కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాల ఓట్లను కీసర మండలంలోని బోగారంలో ఉన్న హోలీ మేరీ కాలేజీలో లెక్కించనున్నారు. ఎల్బీనగర్ ఓట్లను సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియం, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఓట్లను బేగంపేటలోని సీఎస్ఐ ఇనిస్టిట్యూట్‌లో లెక్కించనున్నారు.

పోలింగ్ స్టాఫ్ ఇలా..

3,679 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు (రిజర్వుతో కలిపి), అదర్ పోలింగ్ ఆఫీసర్లు 11,037, సెక్టోరియల్ ఆఫీసర్లు 48, ఫ్లైయింగ్ స్క్వాడ్స్ 48, స్టాటిక్ సర్వెలెన్స్ టీం 44, వీడియో సర్వెలెన్స్ టీం 34, వీడియో వ్యూయింగ్ టీం 18, అసిస్టెంట్ ఎక్స్‌పెండేచర్ అబ్జర్వర్స్ 8, ఎక్స్‌పెండేచర్ మానిటరింగ్ టీం 9, మైక్రో అబ్జర్వర్స్ 700, రూట్ ఆఫీసర్లు 313, నోడల్ ఆఫీసర్లు 16, బూత్ లెవల్ ఆఫీసర్లు 3,199 మందిని నియమించారు.

నియోజవర్గాల వారీగా ఓటర్లు ఇలా (08.02.2024 వరకు)

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ట్రాన్స్‌జెండర్లు	మొత్తం
మేడ్చల్	3,36,594	3,21,541	55	6,58,190
మల్కాజిగిరి	2,52,376	2,48,148	12	4,99,536
కుత్బుల్లాపూర్	3,72,639	3,39,962	158	7,12,759
కూకట్‌పల్లి	2,46,371	2,25,368	121	4,71,878
ఉప్పల్	2,76,468	2,57,037	39	5,33,544
కంటోన్మెంట్	1,26,145	1,25,907	8	2,52,060
ఎల్బీనగర్	3,12,163	2,88,153	134	6,00,450
మొత్తం	19,21,756	18,06,134	527	37,28,417647

అవినీతిని చూడలేకనే కాంగ్రెస్‌లోకి..

- కౌన్సిలర్ మణికంఠ గౌడ్




నవతెలంగాణ -మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది.గత వారం రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవాలని చేసిన మంతనాలు ఫలించాయి. సోమవారం కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ సమక్షంలో మేడ్చల్ మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ మణికంఠ గౌడ్‌తో పాటు దాదాపు 500మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ పట్టణంలో దాదాపు బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయిందని అన్నారు. వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని జోస్యం చెప్పారు.మేడ్చల్ మున్సిపాలిటీలో 16 మంది బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులతో టచ్‌లో ఉన్నారని వారందరినీ కూడా పార్టీలో చేర్చుకొని పార్టీ బలోపేతానికి కషి చేస్తామని అన్నారు. కౌన్సిలర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి చూడలేకనే పార్టీని వీడినట్టు తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ ద్రోహుల పార్టీగా తయారయ్యిందన్నారు.ఉద్యమ పార్టీ కాస్త కార్పొరేట్ పార్టీ అయిందని అన్నారు. ప్రతీ పనికి ఓ రేటు ఫిక్స్ చేసి అవినీతిలో కురుకుపోయారని మండిపడ్డారు. మేడ్చల్ మున్సిపల్ అవినీతి మయమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి,కౌన్సిలర్లు చాపరాజు, భవాని రాఘవేందర్ గౌడ్ భవాని రాఘవేందర్ గౌడ్, రొయ్యపల్లి సరిత మల్లేష్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సత్యనారాయణ, ఎంపీటీసీ కుమార్ యాదవ్, నాయకులు రాఘవేందర్ గౌడ్,మల్లేష్ గౌడ్, సన్నీ,రాజశేఖర్ రెడ్డి,మోనార్క్,బాల మల్లేష్,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



జవహర్‌నగర్ మేయర్‌గా శాంతి కొటేష్ గౌడ్

- కార్పొరేషన్‌ను కైవసం చేసుకున్న కాంగ్రెస్
- 18 మంది కార్పొరేటర్ల మద్దతుతో ఏకగ్రీవం
- నియామక పత్రాన్ని అందించిన రిటర్నింగ్ అధికారి వెంకట ఉపేందర్ రెడ్డి





నవతెలంగాణ-జవహర్ నగర్

ప్రజలకు మెరుగైన పాలన అందిస్తానని, జవహర్ నగర్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని నూతన మేయర్ దొంతగాని శాంతి కొటేష్ గౌడ్ అన్నారు. అవిశ్వాస ప్రక్రియలో మేయర్ కావ్య పదవిని కోల్పోవడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రిటర్నింగ్ అధికారి కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో నూతన మేయర్ ఎన్నిక నిర్వహించారు.

18 మంది కార్పొరేటర్ల మద్దతుతో ఏకగ్రీవంగా దొంతగాని శాంతి కోటేష్ గౌడ్‌ను మేయర్ గా ఎన్నుకున్నారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి నియామక పత్రాన్ని అందించి ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి లోబడే పనిచేస్తానని, జవహర్ నగర్ అభివృద్ధికి శక్తివంతన లేకుండా కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తానన్నారు. మున్సిపల్ సమస్యలన్నిటిని తీరుస్తానని ముఖ్యంగా రోడ్లు, మంచినీటి సౌకర్యం కల్పిస్తానని, పారిశుధ్యం వీధి దీపాలు మొదలైన మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తానని చెప్పారు. మేయర్ ఎన్నికకు సహకరించిన కార్పొరేటర్లకు, కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన మేయర్ ను మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎల్ తాజ్ మోహన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిరసనకు దిగిన కాంగ్రెస్ కార్పొరేటర్ కారింగుల నిహారిక

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమి చెందడానికి కారకులైన వారిని ఎలా పార్టీలో చేర్చుకుంటారని కాంగ్రెస్ కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వారు వారి భూములు కాపాడుకోవడం కోసం అధికార పార్టీలోకి మారారని, అలాపార్టీ మారిన కార్పొరేటర్‌కు మేయర్ పదవి ఎలా కట్టాబెట్టారంటూ కార్పొరేటర్ కారింగుల నిహారిక జవహర్ నగర్ కార్పొరేషన్ కార్యాలయం గేటు ఎదుట సోమవారం నిరాహార దీక్షకు దిగారు. ప్రభుత్వ భూములు అమ్ముకుంటూ అధికారం ఎక్కడ ఉంటే అటువైపు వెళ్లే నేతలను పార్టీలో ఎలా చేర్చుకున్నారో పార్టీ మేడ్చల్ సీనియర్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ నేతలు సమాధానం చెప్పేవరకు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష కొనసాగిస్తామని నిహారిక గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ లతోపాటు పలువురు నాయకులు నిరాహార దీక్షకు దిగడంతో పోలీసులు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజక వర్గ ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ కారింగుల నిహారిక గౌడ్ కు పార్టీలో తగిన ప్రాధాన్యం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరము సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ నిహారిక గౌడ్ యొక్క నిరసన దీక్షను విరమింపజేశారు. కారింగుల శంకర్ గౌడ్ అనుచరులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



'పారిశుధ్యంపై దృష్టి సారించాలి'

నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ శ్రీ సాయి సూర్య కాలనీలో పారిశుధ్యం పై దృష్టి సారించాలని డీసీ శ్రీనివాస్ రెడ్డిని కాలనీవాసులు కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అల్వాల్ సర్కిల్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో సోమవారం డీసీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సాయి సూర్య కాలనీలో పారిశుధ్య పనులు సరిగా నిర్వహించడం లేదని తెలిపారు. దోమల బెడదా చాలా ఎక్కువగా ఉందని, రోడ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామనిఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన డీసీ శ్రీనివాస్ రెడ్డి సానిటరీ ఎంటమాలజీ అధికారులను పిలిచి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రతినిధులు రమేష్ యాదవ్, సతీష్, శ్రీనివాస్ రావు, రాజు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంతక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-కీసర

గుండె పోటుతో మతి చెందిన మతుడి కుటుంబానికి అంతక్రియల నిమ్మితం నాగారం మున్సిపల్ కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. నాగారం మున్సిపాలిటీ 9వ వార్డు లోని భాగ్య నగర్ కాలనీలో నివాసం ఉండే సిద్దు (5) గుండెపోటు తో మతి చెందిన విషయం తీసుకొని భౌతిక కయానికి స్థానిక కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి సిద్దు నివాళులు అర్పించి అంత్యక్రియల నిమిత్తం రూ. 5000 ఆర్థిక సహాయం మతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే భాగ్యనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపు కాలనీ అధ్యక్షులు బీమా నాయక్ రూ. 5000 ఆర్థిక సహాయం అందచేశారు ఈ కార్యక్రమంలో మోడల నర్సింహా,కిషన్ నాయక్, భాస్కర్, జనార్దన్ రెడ్డి,మేడబోయిన కరుణాకర్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులు, బఫర్ జోన్లు ఆక్రమిస్తే కఠిన చర్యలు

- మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్



నవతెలంగాణ-శామీర్‌పేట

ఎవరైనా చెరువుల ఆక్రమణలు, బఫర్ జోన్‌లలో ఆక్రమణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ హెచ్చరించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తూంకుంట పురపాలక సంఘ పరిధిలోని తూంకుంట పెద్ద చెరువు వద్ద ప్రభుత్వ ఆదేశానుసారం ఎఫ్‌టీఎల్ సరిహద్దులు , ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లను గుర్తించి హద్దుబందులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో ఇరిగేషన్ శాఖ డీఈ సురేశ్, ఏఈ ప్రశాంత్ , రెవెన్యూ సర్వేయర్ యాదగిరి , గిర్దావర్ ఆర్ ఐ కుమార్ ,తుంకుంట మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



మొదటిరోజు పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-శామీర్‌పేట

పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఉమ్మడి శామీర్ పేట మండల వ్యాప్తంగా 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా విద్యార్థులు మొత్తం 1406 కాగా మొదటి రోజు పరీక్షకు 1401 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఐదుగురు గైర్హాజరయ్యారని ఎంఈఓ వసంత కుమారి తెలిపారు. మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్టు పేర్కొన్నారు.

ఏసీబీ వలలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ



నవతెలంగాణ-దుండిగల్

టీ టైమ్ సెంటర్ తొలగింపు విషయంలో లంచం తీసుకొని ఏసీబీ అధికారులకు దొరికాడు ఓ టౌన్ ప్లానింగ్ ఏసీపీ. వివరాల్లోకెళ్తే.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారి ఎం శ్రీనివాసరావు ఓ టీ టైం సెంటర్ తొలగించు విషయంలో, అలాగే కంటైనర్‌తో పాటు, చెన్నపట్నం చీరలు అడ్వర్టైజ్మెంట్ సంబంధించి బాధితుడు గొట్టిపాటి శ్రీనివాస నాయుడిని రూ. 1,50,000 డిమాండ్ చేసినట్టు తెలిసింది. దాంతో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాద చేశాడు. ఈ మేరకు సోమవారం సాయంత్రం 4.30 గంటలకు ఏసీబీ డి.ఎస్.పి మాజీద్ ఖాన్ నేతృత్వంలో అధికారులు మున్సిపల్ మున్సిపల్ కార్యాలయం లో సోదాలు నిర్వహించి ఏసీపీని అలాగే మధ్య వర్తిత్వం వహించిన రాములునాయక్‌ను పట్టుకున్నారు. ఏసీపీ శ్రీనివాసరావు పై గతంలో సైతం లంచాలపై అనేక ఆరోపణలు ఉన్నాయి.



వడ్డేపల్లి రామ్ చందర్‌కు సన్మానం

నవతెలంగాణ సుల్తాన్ బజార్

ఎస్సీ ఎస్టీ తెలంగాణ నేషనల్ ఇంటలెక్చువల్ ఆధ్వర్యంలో కోఠిలోని ఎస్‌వీఎం గ్రాండ్ హోటల్ లో జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామ్ చందర్‌కు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సభలో ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సేన రాష్ట్రీయ జాతీయ చైర్మెన్ జేబి రాజు, డీజీఎం ఎన్‌టీపీసీ అధ్యక్షులు డాక్టర్ రాజేందర్, ప్రధాన కార్యదర్శి భరత్ , బి దేవదాస్ కే సందీప్ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏ సస్పెండ్

నవతెలంగాణ-కీసర

కీసర తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణాలక్ష్మి చెక్ ఇవ్వడం కోసం లంచం అడిగిన వీఆర్ఏ రమేష్ ను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సస్పెండ్ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కీసర ఎమ్మార్వో ఆఫీస్ లో కల్యాణ లక్ష్మి పథకంలో డబ్బులు అడిగిన విషయం పై సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ లో లేవనెత్తిన అంశంపై జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశాల మేరకు కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డితో ఎంక్వయిరీ చేయించారు. జూనియర్ అసిస్టెంట్ ఏ రమేష్ డబ్బులు డిమాండ్ చేయడం జరిగిందని విచారణలో నిర్ధారణయినందున, అతన్ని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. ఎ.రమేష్ గతంలో కామారెడ్డిలో వీఆర్ఏగా పనిచేశారు. వీఆర్ఏ నుంచి జూనియర్ అసిస్టెంట్ గా కన్వర్ట్ చేసి కీసర ఎమ్మార్వో కార్యాలయానికి పోస్టింగ్ ఇచ్చారు. తాజాగా లంచం డిమాండ్ చేసినందుకు సస్పెండయ్యాడు.

సీ-విజిల్ ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించాలి



- మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సీ-విజిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ ఆ ప్రాంత ఫ్లైయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ బందాలు, ఎంసీఎంసీ నోడల్ అధికారికి అందించాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి జరుగనున్న లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలీస్, ఎక్సైజ్,, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, అడిషనల్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లతో సమావేశాన్ని సోమవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్దేశిత సమయంలో ఆధారాలు సేకరించాలన్నారు. సీజ్ చేసిన డబ్బులు, వస్తువులను ఈఎస్ఎంఎస్ యాప్‌లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడం వంటి తదితర పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అందుకు అవసరమైన ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రతీ చెక్ పోస్ట్ వద్ద వీడియో గ్రఫీ చిత్రీకరణ చేయాలన్నారు. జిల్లాలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికలు ప్రక్రియ మ్యాపింగ్ ద్వారా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలన్నారు. సరైన ఆధారాలు లేని డబ్బులు, ఆభరణాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచి పంచ నామా ప్రక్రియ పూర్తయిన తర్వాత అప్పగించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్నీ వీడియో చిత్రీకరణ చేయాలన్నారు. తనిఖీల సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, విజయేందర్‌రెడ్డి, కూకట్‌పల్లి జోన్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్, సికింద్రాబాద్ జోన్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవి కిరణ్, ఎల్బీనగర్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ముకుందరెడ్డి, అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఏసీపీ హన్మంతరావు, పోలీస్ ఎక్సైజ్ అధికారులు నవీన్ కుమార్, కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఆర్డీఓ శ్యామ్ ప్రకాష్, ఏఆర్ఓలు, అడిషనల్ ఏఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
మంగళవారం | మార్చి 19, 2024 | www.navatelangana.com

సీసీ రోడ్డు వేయించాలని వినతి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సీసీ రోడ్డు లేక పోవడంతో గతుకుల రోడ్డు కారణంగా ఇబ్బందులు పడుతున్నామని గాజుల రామారం డివిజన్ మహదేవపురం ఈ బ్లాక్ రోడ్డు నెంబర్ 2 కాలనీ వాసులు సోమవారం స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించి, సమస్యలను అడిగి తెలుసు కున్నారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు దశలవారిగా పూర్తి చేయిస్తానని ఈ వీధిలో సీసీ రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జగదీశ్వర్ రెడ్డి, రంగారావు, సుబ్బారెడ్డి, నరేందర్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో, సోమవారం పలు ప్రాంతాల్లో రాజకీయ సంబంధిత ఫ్లెక్సీలని తొలగించిన జీహెచ్ఎంసీ సిబ్బంది, అందులో భాగంగా ఆల్విన్ కాలని డివిజన్‌లో ఫ్లెక్సీలను తొలగిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది.
నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ ప్రజలకు నిత్య అందుబాటులో ఉంటూ... వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, ప్రజలు కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యేను కలిసి శుభకార్యాలకు ఆహ్వానించారు. మరికొందరూ అభివృద్ధి పనులపై వినతి పత్రాలు అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసుకొని అధికారులకు ఆదేశించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు.

కలియుగ ప్రత్యక్ష దైవం కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలి : ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, 132 - జీడిమెట్ల డివిజన్ గోదావరి హెూమ్స్ నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అధ్వర్యంలో నిర్వహిస్తున్న త్రయో దశ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమానికి సోమవారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవా లయాల సందర్శనతో మానసిక ప్రశాంతత చేకూరు తుందని, ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివా సుడి కరుణా కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి

- అమల్లోకి ఎన్నికల ప్రవర్తనా నియమావళి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన శనివారం నుంచే జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. సాధారణ లోక్‌సభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. లోకసభ ఎన్నికల నిర్వహణపై జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్ఓ హరిప్రియ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వైఎస్. గౌడ్, బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి, టీడీపీ జిల్లా ప్రెసిడెంట్ అశోక్ కుమార్ గౌడ్, జనరల్ సెక్రెటరీ అంతగాళ్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.





ఎంసీఎంసీ మీడియా సెంటర్ ప్రారంభం

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మల్కాజిగిరి-07 పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ), మీడియా సెంటర్‌ను సోమవారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసీఎంసీ పనితీరు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికప్పుడూ మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి అరుంధతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ నాగాంజలి, పాల్గొన్నారు.

బ్యాంకర్లు జాగ్రత్తగా వ్యవహరించాలి

లోకసభ ఎన్నికల సమయంలో బ్యాంకర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని మల్కాజిగిరి-07 పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో ఎన్నికల వ్యయ మానిటరింగ్ సమావేశాన్ని బ్యాంకర్లతో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకర్లకు, బ్యాంకు ఖాతాదారులకు ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు నిర్దేశించారు. నగదు రవాణా సమయంలో అవసరమైన మేరకు క్యూఆర్ కోడ్‌ను తప్పని సరిగా చూపించాలన్నారు. నగదు లావాదేవీలు, రవాణా చేసేటప్పుడు తగిన ఆధారాలతో జరగాలని నిర్దేశించారు. రూ.50వేల కంటే ఎక్కువ ఉంటే అందుకు తగిన రుజువులు, ధ్రువీకరణ పత్రం జత చేయాల్సిందిగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానాస్పద లావాదేవీలు ఉంటే రోజువారీగా నివేదిక సంబంధిత ఎల్డీఎమ్లకు అందచేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, జిల్లాలోని బ్యాంకర్లు, నోడల్ అధికారులు, ఎన్నికల అధికారులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెంచలరెడ్డి సేవలు మరువలేనివి



- మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ తంగ లక్ష్మారెడ్డి
- భగత్ సింగ్ నగర్‌లో 27 వ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ ప్రాంత పేద ప్రజల అభ్యున్నతికి, ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన వ్యవస్థాపకులు కీర్తిశేషులు యాలమురి పెంచలరెడ్డి సేవలు మరువలేనివని కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ తంగ లక్ష్మారెడ్డి విచారం వ్యక్తం చేశారు. సోమవారం పెంచలరెడ్డి 27 వ వర్ధంతి పురస్కరించుకొని భగత్ సింగ్ నగర్‌లోని ఆయన విగ్రహానికి వారి కుటుంబసభ్యులు, బస్తీ వాసులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతానికి ఆయన చేసిన సేవలు ఇక్కడి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పరితపించేవారని ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెంచలరెడ్డి కుమారుడు యలమూరి జనార్ధన్ రెడ్డి, దళిత చైతన్య కళామండలి అధ్యక్షులు నిషాని చందర్, భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి.సత్యం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జెల్లా వెంకటేష్, డేగల కృష్ణమూర్తి, భగత్ సింగ్ నగర్ సీనియర్ నాయకులు సిహెచ్.రమేష్, ఏ.రాజిరెడ్డి, బీసు వెంకటేశ్ గౌడ్, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

విద్యను రాజకీయాలకు వాడడం ఎంత వరకు సబబు : భద్రారెడ్డి



నవతెలంగాణ-దుండిగల్

విద్యను రాజకీయాలకు వాడడం సరికాదని, అగ్రికల్చర్ యూనివర్సిటీలో విద్యార్థులను రెచ్చగొట్టి మాల్లారెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసినంత మాత్రాన ఇక్కడ ఎవరు బయపడరని ఎంతవరకు సబబో చెప్పాలని మల్లారెడ్డి ఆసుపత్రి డైరెక్టర్లు డాక్టర్.భద్రారెడ్డి, డాక్టర్ ప్రీతిరెడ్డి అన్నారు. అగ్రికల్చర్ కోర్సులు చేసే విద్యార్థుల తరుపున మైనంపల్లి హన్మంత్ రావు వెళ్లి, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడంపై సోమవారం సూరారంలోని మాల్లారెడ్డి హెల్త్ సిటీలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 70 వేల మంది విద్యార్థుల భవిష్యత్‌ను మాల్లారెడ్డి యూనివర్సిటీ తీర్చిదిద్దిందన్నారు. కళాశాల లోపలికి వచ్చి రౌడీయిజం చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడం సరికాదన్నారు. గత 5 ఏండ్లుగా లేని ఇబ్బందులు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయన్నారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే విద్యార్థులను రెచ్చగొడుతున్నారన్నారు. 2 వేల మంది చదువుతున్న యూనివర్సిటీలో 22 మంది విద్యార్థులు మాత్రమే డిటైన్డ్ అయ్యారన్నారు. తప్పు చేస్తే చట్ట పరంగా చర్యలు తీసుకోవాలి తప్పా విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం సరికాదన్నారు.

300 మంది మహిళలకు మహిళాశక్తి అవార్డులు

- ప్రఖ్యాత సంస్థ ఉమెన్‌నర్జీ ఆధ్వర్యంలో నిర్వహణ

నవతెలంగాణ-సిటీబ్యూరో



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, మహిళా సాధికారత కోసం పని చేస్తున్న ప్రఖ్యాత సంస్థ ఉమెన్‌నర్జీ తెలంగాణ మహిళా అవార్డుల వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో యునైటెడ్ తెలంగాణ లోకల్ ఉమెన్స్ అసోసియేషన్ ఫ్రంట్‌ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతారెడ్డి, కాంటినెంటల్ హాస్పిటల్స్ వైస్ చైర్మెన్ అండ్ డయాబెటిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ అనురాధారెడ్డి, అగ్రి ఇండస్ట్రియలిస్ట్ సుధారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని అవార్డు గ్రహీత మహిళల్లో స్ఫూర్తిని నింపారు. ఏక్ నయా భరోసా, బీ ద చేంజ్, టి లైఫ్, వందే భారత్, అమ్మీ, రత్నం, భారతీయ స్త్రీ శక్తి, డబ్ల్యూఈఏఐ, మన ఊరు మన బాధ్యత, రామరాజ్యం, హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ, ఐ ఉమెన్జ్, గోల్డెన్ ఉమెన్ క్లబ్, ఐసిఎస్ఎల్, రూరల్ నుంచి గిరిజన అండ్ వ్యవసాయ మహిళా సహకార సంఘాలు, అహల్య మహిళా ఫౌండేషన్, టి ఆర్య వైశ్య మహిళా విభాగం, టి రెడ్డి మహిళా సంఘం, వారధి సేవా సంస్థ, యజ్ఞ గురుకుల్, అభయ ఫౌండేషన్, వివేకానంద సేవా సంఘం, గొర్రెలు, దివ్య హస్తం ట్రస్ట్ సహా 36 విభిన్న స్వచ్ఛంద సంస్థలకు చెందిన 300 మంది ప్రముఖ మహిళలను అవార్డులతో సత్కరించింది.

కమ్యూనిటీ హాల్‌ను ఖాళీ చేయాలి

- సీపీఐ కార్యదర్శి ఈ.ఉమామహేష్
- సర్కిల్ కార్యాలయం ముందు స్థానికులతో కలిసి నిరసన

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాస్ నగర్ బస్తీ కమ్యూనిటీ హాల్‌ను ఖాళీ చేసేంతవరకు కదిలేదే లేదని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్ అధికారుల పనితీరుపై మండిపడ్డారు. ఈ మేరకు సోమవారం ఆ ప్రాంత వాసులతో కలిసి గాజుల రామారం సర్కిల్ ఉప కమిషనర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి శ్రీనివాస్ నగర్‌లో కమ్యూనిటీ హాల్‌ను, స్థానిక అప్పటి అధ్యక్షులు నర్సింగ్ రావు ఇతరులకు కిరాయి ఇచ్చాడని, వెంటనే ఖాళీ చెయ్యమని చెపితే ఇప్పటివరకు ఖాళీ చెయ్యకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఈ విషయమై సంబంధిత అధికారుల దృష్టి కూడా తీసుకెళ్లడం జరిగింది. అయినా కూడా అధికారులు ఖాళీ చేయించకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. కమ్యూనిటీ హాల్ ఖాళీ చేయించే దాక ఇక్కడి నుంచి లేచే ప్రసక్తే లేదని భీష్మించుకుని కూర్చున్నారు. వెంటనే స్పందించిన అధికారులు అక్కడికి వెళ్లి, సదరు కమ్యూనిటీ హాల్ ఖాళీ చేయిస్తామని తెలపడంతో నిరసన ముగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ నాయకులు డి.మురళీ గౌడ్, ఖాయ్యుమ్, ప్రభాకర్, రాజేందర్, ప్రకాష్, నరేష్, కిరణ్, జానీ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

శెట్టిబలిజ కులస్తులకు అండగా ఉండాలి



- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీకి సంఘ సభ్యుల వినతి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంలోని శెట్టిబలిజ కులస్తులకు ప్రభుత్వం అండగా ఉండాలని వై.ఎఫ్.సి.ఏ.జంట నగరాల అధ్యక్షులు దంపనబోయిన శ్రీనివాస్,శెట్టిబలిజ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు (టీ.ఎస్. డబ్ల్యూ.ఏ) కండిబోయిన శ్రీనివాస్‌లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం శెట్టిబలిజ సంఘం లీగల్ కమ్యూనిటీ బృందం తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్‌అలీను కలిశారు. తమ శెట్టిబలిజ కులస్తులకు చెందాల్సిన బీసీ రిజర్వేషన్ గురించి ఆయనకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేండ్లుగా రాష్ట్రంలో విద్య, ఉపాధి రంగాలలో తమ విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అండగా నిలబడాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాల వారికి న్యాయం చేస్తుందని మీ శెట్టిబలిజల కులస్తుల సమస్యను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లీగల్ కమ్యూనిటీ బృందం సభ్యులు పంపన సత్యనారాయణ, పీవీవి. సత్య నారాయణ,కాంద్రేకుల సూర్యనారాయణ,కమిటీ సభ్యులు దొంగ శ్రీనివాస్ కలిసిన వారిలో ఉన్నారు.

ఓపెన్ నాల నిర్మాణాల పనులు చేపట్టాలి : కార్పొరేటర్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వర్షాకాలంలో రోడ్లపై వచ్చే వర్షపు నీరుకు ఓపెన్ నాలా నిర్మాణ పనులు చేపట్టాలని స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి సంబంధిత అధికారులకు సూచించారు. ఈ మేరకు సోమవారం సర్కిల్ డి.ఈ.ఈ.రూపాదేవి, సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి నాలా ప్రాంతాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాలు ఓపెన్ నాలాలు లేకపోవడం కారణంగా ముంపుకు గురవుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యాత్మకమైనటువంటి వాటిని గుర్తించి వెంటనే తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ కట్టడి



- బీఆర్ఎస్ యువ నేత ముద్దం మల్లికార్జున్ యాదవ్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్‌లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తన యుడు యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ సొంత నిధులు మూడు లక్షలతో సీసీ కెమెరాలను ప్రారంభిం చారు. డివిజన్ పరిధిలోని వెస్లీ టీచర్స్ కాలనీ వాసులకు సీసీ కెమెరాలను అంకితం చేశారు. ఈ సందర్భంగా నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, కాలనీ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు ఎల్లన్న, రమేష్, నారాయణరావు, సాయన్న, చారి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

పార్కు స్థలం విక్రయించారంటూ ఆరోపణలు సరికాదు

- కౌన్సిలర్ భర్త ఆంజనేయులు తన స్వప్రయోజనాల కోసం బురద జల్లుతున్నారు

నవతెలంగాణ-దుండిగల్




నిరాధార ఆరోపణలు సరికావని,కావాలనే కొందరు వ్యక్తులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మల్లంపేట శ్రీ లక్ష్మీ శ్రీనివాస నిర్మాణ సంస్థ అధినేత గుర్రం విజయలక్ష్మి అన్నారు. బాచుపల్లి లోని తన ఆఫీస్‌లో విలేకరుల సమావేశం ఆమె మాట్లాడారు. మల్లంపేట్ శ్రీనివాస కన్స్ట్రక్షన్ పేరిట నిర్మించిన విల్లాస్ గృహాలను మొదట హెచ్ఎండిఏ అనుమతులతో నిర్మించి, ఆ తరువాత అప్పటి గ్రామ పంచాయతీ హయాంలో బిట్స్‌గా కొనుగోలు చేసి అందుకు తగిన స్థానిక ప్రామాణికంగా అధికారులు విధించిన నిబంధనల మేరకే మిగతా విల్లాసులు నిర్మించామన్నారు. కొంతమంది కొనుగోలుదారులు ఇప్పటికీ డబ్బు కట్టని వారు ఉన్నారని, వారికి కాంట్రాక్టర్‌కు డబ్బులు చెల్లించినట్లయితే అరకోరా పెండింగ్ ఉన్న పనులు సైతం పూర్తవుతాయని డబ్బులు కట్టని వారు ఇంకా ఉన్నారని, వసతులు పూర్తి చేయలేదన్నది వాస్తవం కాదని చెప్పారు. మల్లంపేట జీఎల్‌సీ విల్లాలలో అసోసియేషన్ పేరుతో కొందరు వ్యక్తులు పట్టాభూమిలో పార్కు ఏర్పాటుచేసి కొనుగులు దారులను అడ్డుకున్నారని, 2021లో 1200 గాజాల స్థలాన్ని ఇతరులకు విక్రయించినట్టు తెలిపారు. 2023 మార్చిలో తాను అమెరికాకు వెళ్లిన సమయంలో వారి స్థలములో పార్కును ఏర్పాటు చేసారన్నారు. కోనుగోలుదారులు వచ్చి పొజిషన్‌లోకి వస్తుంటే వారిని రానివ్వకపోవడంతో వారు కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకొని వచ్చి వారిరువురు తగులాడారని, వారి వారి గొడవకు తనను మధ్యలోకి లాగడం సరికాదన్నారు. మల్లంపేటకు చెందిన ఓ కౌన్సిలర్ భర్త ఆంజనేయులు కావాలనే కాలని వాసులను రెచ్చగొడుతున్నారన్నారు. ఇకపై ఊరుకునేది లేదని తన దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. అగ్రిమెంట్ ప్రకారం పూర్తిగా డబ్బులు చెల్లించిన వారికి విల్లాలు అప్పగించామని, డబ్బులు పూర్తిగా చెల్లించని వారు బలవంతంగా తాళాలు పగలగొట్టి దౌర్జన్యంగా ఇండ్లల్లోకి ప్రవేసిస్తున్నారన్నారు. డబ్బులు చెల్లిస్తే అందరికి పొజిషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఒకతను విద్యుత్ మీటర్ దొంగిలించారని సంతకం ఫోర్జరీ చేశారని, అనేకం జరిగాయని తెలిపారు. యాజమాన్యం సంస్థ అడ్వకేట్ నాగరాజు మాట్లాడుతూ కొనుగోలు దారులకు జవాబుదారీగా నిర్మాణ సంస్థ కట్టుబడి ఉంటుందని అలాగే సంస్థకు డబ్బులు చెల్లించని కొనుగోలు దారులు అక్రమంగా ప్రవేశిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస నిర్మాణ సంస్థ అడ్వొకేట్ నాగరాజు, వెంకయ్య, వినయ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న బండి రమేష్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి, సంగీత్ నగర్‌లోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవి ఇరవై ఐదవ వార్షికోత్సవం సందర్భంగా, ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సత్యం శ్రీరంగం, తూము వేణు, సేరి సతీష్ రెడ్డి, కొమ్ము సత్తయ్య, మేకల రమేష్, గోవింద్ గౌడ్, దండుగుల యాదగిరి, కృష్ణ రాజపుట్, తదితరులు పాల్గొన్నారు.



రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనీయమని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలో అనేక మంది నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఉన్నారని తెలిపారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారి భవిష్యత్తు కోసం విద్యార్థులు విదేశాలలో చదువుకోడానికి రూ.20 లక్షల విదేశీ విద్యా పథకం ప్రవేశ పెట్టాలని, అదే విధంగా ఆర్థిక సహాయంతో పాటు కార్పొరేషన్‌కు రూ.500ల కోట్ల నిధులు మంజూరు చేసి ఆయా కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా అనేక సంవత్సరాలుగా రాజకీయాలక తీతంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు జేఏసీగా ఏర్పడి కృషి చేసిన జేఏసీ నాయకులకే కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఇవ్వాలని కోరారు. నవతెలంగాణ-బాలానగర్



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ చైర్మెన్‌గా నియమితులైన నాగరిగారి ప్రీతంని సోమవారం ఆయన నివాసంలో పలువురు కాంగ్రెస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్, కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకుడు మాజీ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు నాలోల రాజేందర్ కూకట్ పల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీటకోరు కృష్ణ బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన కుమార్ కూకట్ పల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజనంద్ శేఖర్ సీనియర్ నాయకులు వెంకటేష్ తదితరుల పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-బాలానగర్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
మంగళవారం | మార్చి 19 2024 | www.navatelangana.com

బట్ట సంచులు పంపిణీ



నవతెలంగాణ-కంటోన్మెంట్

మోండా మార్కెట్‌లో ప్లాస్టిక్ కవర్లను నిషేధించేందుకు గాను కార్పొరేటర్ దీపిక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం ఆమె మార్కెట్‌లో పర్యటించి పలు కూరగాయల దుకాణాల వద్ద వినియోగదారులను కలిసి ప్లాస్టిక్ కవర్లపై కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని, బట్ట సంచులనే వాడాలని తెలిపారు.వ్యాపారులు కూడా ప్లాస్టిక్ సంచులు వాడటం వల్ల మార్కెట్‌లో ప్లాస్టిక చెత్త పెరిగిపోతుందని ఆమె చెప్పారు. ఈ మేరకు మార్కెట్‌కి వచ్చిన వినియోగదారులకు బట్ట సంచిలో పంపిణీ చేశారు.



రెజిమెంటల్ బజార్‌లోని సెయింట్ మేరీస్ హై స్కూల్ వద్ద పదవ తరగతి పరీక్షలు రాసేందుకు వెళ్తున్న విద్యార్థులకు ఉత్తర మండలం ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, గోపాలపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రాములు, ఎస్సైలు కానిస్టేబుల్ వారికి ఆల్ ద బెస్ట్ చెప్పి పరీక్షలు బాగారాయాలన్నారు.

నవతెలంగాణ-బేగంపేట

బరియాట్రిక్ వైద్యం పొందిన రోగుల కోసం 'కేర్‌కనెక్ట్' పేరిట వినూత్న కార్యక్రమానికి శ్రీకారం



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రముఖ మల్టీ స్పెషాలిటీ కేర్ గ్రూప్ ఆఫ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో బరియాట్రిక్ వైద్య చికిత్స పొందిన రోగుల కోసం 'కేర్ కనెక్ట్' పేరిట వినూత్న కార్యక్రమనికి శ్రీకారం చుట్టినట్లు ఆస్పత్రి విభాగధిపతి హెచ్‌సీఓ కమ్రాన్ తెలిపారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్‌లోని కేర్‌ఆస్పత్రిలో సోమవారం వైద్య చికిత్స పొందిన రోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు, రోగుల మధ్య స్నేహ పూరిత, అనుబంధ వాతావరణం కల్పించడంతో పాటు వారిలో మనోధైర్యాన్ని కల్పించే విధంగా కృసి చేస్తుందన్నారు. ఊబకాయంతో బాధపడుతున్న రోగుల్లో మనోనిబ్బరం, శరీర ఆరోగ్యం మెరుగుదలే లక్ష్యంగా ఈ కేర్ కనెక్ట్ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు.

వివిధ రకాల వైద్య చికిత్సలు పొందిన రోగుల చికిత్సల అనంతర జీవన ప్రయాణంలో రోగి ఆరోగ్యంలో మెరుగుదల, కుటుంబ సభ్యుల సహకారం, సమాజంలో జీవనశైలి విధానాలను వివరించారు. వైద్యులు, వైద్య సిబ్బందితో రోగుల సమ్మేళనం వల్ల వారిలో మరింత ఉత్సాహం కలుగుతుందని, ఆరోగ్యంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించవచ్చని అభిప్రాయపడ్డారు. కేర్ ఆస్పత్రిలో క్లినికల్ డైరెక్టర్ అండ్ హెచ్‌ఓడి సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, మినిమల్ యాక్సెస్ అండ్ రియాట్రిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ మోహన్ వై.మాట్లాడుతూ భారత దేశంలో ఊబకాయం ప్రాబల్యం నాలు గింట ఒక వంతు మందిని ప్రభావితం చేస్తున్నట్లు వెల్లడించారు. ఒబేసిటీ అండ్ మెటబాలిక్ సర్జరీ సొసైటీ ఆఫ్ ఇండియా(ఓఎస్-ఎస్ఐ) నివేదించిన ప్రకారం, బారి యాట్రిక్ సర్జరీలలో గణనీయమైన పెరుగుదల ఉందని తెలిపారు. కేర్ ఆసుపత్రి డాక్టర్ వేణుగో పాల్ పరీక్ సీనియర్ కన్సల్టెంట్, లాపరాస్కోపిక్, రోబో టిక్, బేరి యాట్రిక్ సర్జన్, తెలిపారు. ఈ కార్యక్రమంలో కేర్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అజిత్ జైన్, క్లినికల్ డైటీషియన్ సుష్మకృష్ణ మోహన్, వేణుగోపాల్, రోగులు, వారి కుటుంబ సభ్యులు,వారికి వైద్యం అందించిన వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ ప్రధాన గేటుకు తాళం



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఇటీవలే ఫోన్‌ట్యాపరింగ్ కేసులో అరెస్ట్ అయిన ప్రణీతారావును పట్టుకొని రహస్యంగా బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో విచారిస్తున్నట్లు సమాచారం. ఆదివారం సోమవారం రెండు రోజులు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక విచారణ అధికారితో ఆయనపై విచారణ కొనసాగుతున్నట్లు ఉన్నతాధికారులు తెలిపినట్లు సమాచారం. ఈ విషయాన్ని తెలుసుకున్న మీడియా సంస్థలు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు భారీ ఎత్తున తరలి వచ్చారు. విషయాన్ని గ్రహించిన బంజారాహిల్స్ పోలీసులు ప్రధాన గేటుకు తాళం వేశారు.

ప్రభుత్వ భూములు సంరక్షణకు కృషి చేయండి : కార్పొరేటర్



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడా హరీష్ స్ట్రీట్ నెంబర్-8, ఎస్ఆర్ అపార్టుమెంట్ బ్యాక్ సైడ్ ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జా చేస్తు న్నారని టౌన్ ప్లానింగ్ డిపార్టు మెంట్ వారికి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని కార్పోరేటర్ చేతన హరీష్ తెలిపారు. ఈ విషయంపై స్పందించకపోవడంతో సోమవారం కాలనీ వాసులతో కలిసి, కార్పొరేట డీసీ ఆంజనేయులుకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో కబ్జాకు పాల్పడిన వారిపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. డీసీ ఆంజనేయులు ఈ విషయంలో సానుకూలంగా స్పందించడం జరిగింది. కాలనీ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, సెక్రటరీ కీర్తన్, బీజేపీ సీనియర్ నాయకులు సుమన్‌రావు, మరికొందరు కాలనీవాసులు పాల్గొన్నారు.

నిబద్ధత కలిగిన వారిని యూనివర్సిటీ వీసీలుగా నియమించాలి : పృథ్వి తేజ

నవతెలంగాణ-ఓయూ



తెలంగాణ రాష్ట్రంలోని స్టేట్ యూనివర్సిటీల వీసీల పదవి కాలం వచ్చే మే నెలలో ముగియనుండడంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని యూనివర్సిటీలకు కొత్త వీసీల ఎంపికలో భాగంగా సెర్చ్ కమిటీ వేసిన సందర్భంగా ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ పృథ్వి తేజ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైరవికారులకు కాకుండా నీతి నిజాయితీతో పని చేసే పాలన దక్షత కలిగిన వారినే, యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తినీ కాపాడే వారిని నియమించాలని డిమాండ్ చేశారు. అకడమిక్స్, అడ్మినిస్ట్రేషన్ పట్ల అవగాహన ఉన్న వ్యక్తులను యూనివర్సిటీ వీసిలుగా నియమించాలన్నారు.10 సంరాలుగా నిధులు లేక నియమాకాలు లేక అవినీతి వీసీలతో యూనివర్సిటీలు ఆగమయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం అయిన అన్ని అర్హతలు ఉన్న వ్యక్తులనే నియమించి యూనివర్సిటీలకు పునర్జీవం పోయాలని కోరారు.

గల్లంతైన బాలుడి మృతదేహం లభ్యం



నవతెలంగాణ-బంజారాహిల్స్

షేక్‌పేట చెరువులో పడి 17 సంవత్సరాల పవన్ అనే యువకుడు ఆదివారం మధ్యాహ్నం సమయంలో గొర్రెల కోసం వెళ్లిన ఇద్దరు యువకులు చెరువులో ప్రమాదవశాత్తు పడిపోయారు. ఇది గమనించిన స్థానికులు ఓ యువకుడిని కాపాడగా మరో యువకుడి కోసం గాలింపులు చర్యలు చేపట్టగా ఆచూకీ లభించలేదు. దీనితో స్థానిక పోలీస్ స్టేషన్‌ఫిలింనగర్‌లో ఫిర్యాదు చేశారు. ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని అత్యవసర పరిస్థితిలో స్థానికంగా ఉన్న ఈతగాళ్లతో పాటు జీహెచ్ఎంసీ డీఆర్ఎఫ్ సహకారంతో 24 గంటల సుదీర్ఘ గాలింపు చర్యలు చేపట్టగా సోమవారం మధ్యాహ్నం బాలుడి మృతదేహం లభ్యమయ్యింది. పోస్టుమార్టం నిమిత్తంగాంధీ ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు.

ఉప ఎన్నికల్లో సాయన్న కుటుంబానికి కేసీఆర్ విముఖత..!

- ప్రస్తుత పరిస్థితుల వల్ల ప్లాన్ మార్చిన పార్టీ అధిష్టానం
- తమకే ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న ఉద్యమకారులు



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు సాయన్న కుటుంబానికి టికెట్ ఇచ్చే విషయంలో పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విముఖతగా ఉన్నట్లు సమాచారం. ఈసారి కంటోన్మెంట్ నియోజకవర్గానికి బలమైన అభ్యర్థికి టికెట్ ఇవ్వాలని ఇప్పటికీ కంటోన్మెంట్‌లోని సీనియర్ నాయకులు పార్టీ అధిష్టానానికి గోడు సాయన్న కుటుంబానికి సెంటిమెంట్‌గా ఒకసారి అవకాశం ఇచ్చారని, ఈసారి ఎన్నికలలో సెంటిమెంట్ పనిచేయదని కూడా కొందరు సీనియర్ నాయకులు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అది కాకుండా ప్రస్తుత పార్టీ పరిస్థితులను గమనించి అన్ని వర్గాలకు అందుబాటులో అభ్యర్థిని ఎంపిక చేస్తే కంటోన్మెంట్ బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని చెప్పినట్టు సమాచారం. ఇటీవలే సాయన్న సతీమణి గీత ఆయన రెండో కుమార్తె నివేదితలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కలిసి తనకు అవకాశం ఇవ్వాలని కోరినప్పటికీ కెసిఆర్ అంతగా స్పందించలేదని సాయి అన్న అభిమానులు వర్గీయులు చెప్తున్నారు ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ కావడంతో కెసిఆర్ కొంత నిరసన నిరుత్సాహంతో ఉన్నట్లు తెలిపారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల అభ్యర్థి విషయంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్ల బీఆర్ఎస్ పార్టీ నుండి ఈసారి మాజీ చైర్మెన్ క్రిశాంక్ వైద్య సదుపాయాల మైజా మాలిక సదుపాయాల మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ బేవరేజ్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ నాగేష్‌లు కూడా టికెట్ ఆశిస్తున్నట్లు తెలిపారు. అయితే ఆయన కుటుంబంలో వారికి టికెట్ ఇచ్చినట్లయితే బీఆర్ఎస్ పై గెలిచి కాంగ్రెస్‌లో చేరే ఆలోచనలు కూడా వారు ఉన్నట్లు తెలుస్తోందని కొందరు సీనియర్ నాయకులు పార్టీ అధిష్టాన దృష్టికి తీసుకెళినట్లు సమాచారం. దీంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కంటోన్మెంట్ టికెట్ విషయంపై నూతన అభ్యర్థుల ఎంపిక చేసే అవకాశం కూడా లేకపోలేదని పరిశీలకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా. బీఆర్ఎస్ నుండి ఈసారి కంటోన్మెంట్ టికెట్ ఆశిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు గుసగుసలాడుకొంటున్నట్లు సమాచారం.

ఆటో కార్మికుల బతుకులకు బ్రేకులేయొద్దు : ఆటో డ్రైవర్ రవి



నవతెలంగాణ-బంజారాహిల్స్

మహిళలకూ ఉచిత బస్సు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఆటో బతుకులు సినీ హీరో రవి తెలిపారు. ఈ సందర్భంగా సోమమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌కే వీ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య, తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మోత్కూరి యాదయ్యలు, ఆటో బతుకులు సినిమా చిత్ర బృందంతో కలిసి రెండవ ఎపిసోడ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంబాద్ జిల్లా ఓ ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకొని భార్యను కూడా చంపి వీడియోను విడుదల చేసిన సంగతి తెలిసిందేనన్నారు. ఇటువంటి ఎన్నో యదార్ధ సంఘటనలను చూసి 100 ఎపిసోడ్లను ఆటో బతుకులపై నిర్మిస్తున్నామని, ఇప్పటివరకు రెండు ఎపిసోడ్లు పూర్తి చేసుకుని మూడవ ఎపిసోడ్ ప్రారంభిస్తున్నామన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పదించి ఆటో కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, దార మధు, మాతంగి శివరాజ్, 5వరోజు రథ యాత్ర 596 కిలో మీటర్లు కొనసాగింది తెలిపారు.

ఓయూలో ఘనంగా ముదిరాజ్ విద్యార్థుల సమ్మేళనం



- ఐక్యత పోరాటం ద్వారానే హక్కుల సాధన
- ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ముదిరాజు వక్తలు

నవతెలంగాణ-ఓయూ

ఉస్మాని విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల రూమ్ నెంబర్.57లో సోమవారం ఘనంగా రాష్ట్ర స్థాయి ముదిరాజు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో పలువురు ముదిరాజు వక్తలు పాల్గొని మాట్లాడారు. ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ డీ నుండి బీసీఏ 15, 2009 జీవో అమలు చేయాలని, ముదిరాజ్ విద్యార్థుల కోసం హైదరాబాద్ నగరంలో వసది గృహాన్ని నిర్మాణం చేయాలన్నారు. మృత్యుకారుల రక్షణ చట్టం తీసుకురావాలని, జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో వాటా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఐక్యతగా ఉంటూ మన డిమాండ్స్ సాధన కోసం ఊరు నుండి పల్లె వరకు పల్లె నుండి పట్టణం వరకు రాష్ట్ర దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సిన అవసరం ముదిరాజ్ విద్యార్థులపై ఉందని వక్తలు సూచించారు. సంఘటితంగా పోరటం ద్వారానే ముదిరాజ్ హక్కుల సాధన అవుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఉస్మాని విశ్వవిద్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించిన రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ ఆంజనేయులును వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్, హైకోర్టు అడ్వకేట్ డిఎల్.పండు రామారావు ముదిరాజ్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మి ఆంజనేయులు ముదిరాజ్, తెలంగాణ ఉద్యమ నేతలు అల్లుడు జగన్, నిజ్జిన రమేష్, ముదిరాజ్,మద్దెల సంతోష్ ముదిరాజ్, రాస వెంకట్, రెడ్డి శ్రీను, సీతామాలక్ష్మి టీపీయూఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిరాజ్, బాలకృష్ణ ముదిరాజ్, భీమ్సేన్ ముదిరాజ్,కార్పోరేటర్ సమల.హేమ, కరాటే రాజుతో పాటుగా వివిధ విద్యార్థి సంఘాల, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. సమ్మేళనంలో పలువురు వక్తలు మాట్లాడుతూ.పలువురు ముదిరాజ్ విద్యార్థులు, యూత్, మేధావులు, విద్యావంతులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

గజ్జల నాగేష్‌కు అవకాశం ఇవ్వాలని డిమాండ్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నికలలో ఈసారి బీఆర్ఎస్ టికెట్‌ను ఉద్యమకారుడు రాష్ట్ర బేవరేజ్ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ గజ్జల నాగేష్‌కు కేటాయించాలని డిమాండ్ చేస్తూ.. నియోజకవర్గంలోని ఉద్యమకారులు సోమవారం ఉదయం బొల్లారం ముత్యాలమ్మ దేవాలయం వద్ద సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్జల నాగేష్ ఈసారి టికెట్ కేటాయిస్తే కచ్చితంగా గెలిపించుకుని తీరుతామని, ప్రస్తుతం పార్టీ పరిస్థితులు గమనించి గెలిచే వారికే టికెట్టును కేటాయించాలని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీ ఆంను కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా ఎమ్మెల్యే సాయన్న చనిపోతే కుమార్తెకు ఒకరికి అవకాశం ఇచ్చారని, ఈసారి ఉద్యమకారులకు అవకాశం ఇవ్వాలని కూడా కొంతమంది ఉద్యమకారులు డిమాండ్ చేశారు. ఈ విషయం పైన పార్టీ అధిష్టానం సానుకూలంగా స్పందించాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభు గుప్తా రంగా రవీందర్ గుప్తా అరుణ్ యాదవ్ జంగిల్ రాజు రావుల సతీష్ రేపాల వెంకటేశ్వర్లు మీనా భాస్కర్ రాజేందర్. నారాయణ గౌడ్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మొదటి రోజు పది పరీక్షలు





నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో పది పరీక్షలు ప్రశాతంగా నిర్వహించారు, ఖైరతాబాద్ 1,2,షేక్ పేట మండలంలోని బంజారాహిల్స్, జూబ్లీ హిల్స్, సోమాజిగూడ,వెంకటేశ్వర కాలనీ డివిజన్‌లలో ఉన్న ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు కొంత సమయం ఆలస్యంగా తప్ప ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలను పకడ్బందీ భద్రత నడుమ పోలీసు సిబ్బంది పహారాలు గతంలో జరిగిన తప్పిదాలు జరగకుండా నిర్వహించారు. పరీక్ష పేపర్లు సైతం పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచి పరీక్షలకు కొంత సమయం ముందే తీసుకు వెళ్ళే విధంగా చర్యలు చేపట్టారు. విద్యార్థులు సెల్ ఫోన్లు తీసుకురావద్దని ఎలక్ట్రానిక్ పరికరాలను వినియోగించకపోవడం మంచిదని ఈ పరీక్షలు జరిగే వరకు ప్రతి విద్యార్థి పాటిస్తే వారికి వారి తల్లిదండ్రులకు మంచిదని నిపుణులు వారి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

ఎంబీసీ కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి : రమేష్, బద్రి



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ప్రభుత్వం17వ తేదీన రాష్ట్రంలోని వివిధ కులాల ప్రాతి పదికన ఏర్పాటు చేసిన 37 కార్పొరేషన్ల లో ఏంబీసీకులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఓయూ జేఏసి విద్యార్థి నేతలు కంచర్ల బద్రి, పూసల రమేష్ అభిప్రాయపడ్డారు. ఓయూలో సోమవారం ఆర్ట్స్ కళాశాల ఎదుట వారు మాట్లాడుతూ బీసీలలో దాదాపు 30 శాతానికి పైగా జనాభా కలిగిన ఎంబీసీ కులాలను గుర్తించకపోవడం శోచనీయమని, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, అణిచివేయబడి, నేటికీ దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న బీసీల్లోని అత్యంత వెనుకబడిన ప్రతి ఎంబీసీ కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అభివృద్ధిలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ఎంబీసీ కులాలైన రజక,పూసల, దాసరి, గంగిరెద్దుల, వంశరాజు లాంటి తదితర కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఇవ్వడం జరిగిందని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కనీసం ఈ మాత్రం కూడా గుర్తించకపోవడం చిన్న కులాల పట్ల వివక్షను చూపటమేనని ఆవేదన వ్యక్తం చేశారు.

మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదం



- భగత్ సింగ్ స్ఫూర్తితో యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.తిరుమలై రామన్,

నవతెలంగాణ-ఓయూ

మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని, భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై రామన్ పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతిని పురస్కరించుకుని ఓయూలో క్రికెట్ గ్రౌండ్‌లో భగత్ సింగ్ మెమోరియల్ టోర్నమెంట్‌కు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటి రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై రామన్‌లి మాట్లాడుతూ క్రీడలు శరీర ఎదుగుదలకు,మానసిక స్థైర్య పెంపుదలకు ఉపయోగపడుతుందని వారు అన్నారు. నేటి పాలకులు భగత్ సింగ్ చరిత్రను వక్రీకరించి గోబెల్స్ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారని, ఈ గోబెల్స్ ప్రచారాన్ని సైద్ధాంతిక అవగాహన కలిగిన నేటి యువత తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. పాలకులు క్రీడారంగాన్ని విస్మరిస్తున్నారని, క్రీడలకు సరైన నిధులను బడ్జెట్‌లలో మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలని, క్రీడాకారులను గుర్తించి వారికి అన్ని రకాల సహకారం, గుర్తింపు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏ ఐ ఎస్ ఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి గ్యారా నరేష్, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ఆర్. బాలకృష్ణ, నెర్లకంటి శ్రీకాంత్,సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్టుకింద శ్రీనివాస్, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, నేతలు మాజీద్, కళ్యాణ్, అనిల్, మహేష్, లతో పాటు 10 జట్లు క్రీడాకారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
మంగళవారం | మార్చి 19, 2024 | www.navatelangana.com



ఎంఎన్‌జే ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ డైరెక్టర్‌గా నూతనంగా నియ మితులైన డాక్టర్ శ్రీనివాసులుని సోమవారం టీఎన్జీవోస్ ఎంఎన్‌జే యూనిట్ సభ్యులు బి.శివకుమార్, కె.చంద్ర శేఖర్, రాజేష్, శివ, అమీదుల్లా, జగన్, ఆర్.విజయ్, సాయి, రవి కలిసి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఏఓగా బాధ్యతలు చేపట్టిన అరుణ జ్యోతి, సుధాకర్ లను కలిసి వారు సత్కారించారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

శ్రీపాదరావుకు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మంథని నియోజకవర్గంలో సామా న్య ప్రజల ఉన్నతికి కృషి చేసిన దుద్దిళ్ల శ్రీపాదరావు ఆదర్శంగా నిలిచారని జీహెచ్ఎంసీ కమి షనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి సందర్భంగా సోమ వా రం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాల యం లో శ్రీపాదరావు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించా రు. జీహెచ్ఎంసీ కమి షనర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంలో శాసనసభ సభాపతిగా పనిచేశారని ఆయన సేవలను గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలు చేసిన వ్యక్తి గా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని కమిషనర్ అన్నారు. విదేశీ విద్య కంటే మన దేశ విద్యా విధానం గొప్పదని చాటి చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు ఈ.వీ.డీ.ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, అడి షనల్ కమిషనర్ యాదగిరిరావు, చంద్రకాంత రెడ్డి, టాక్స్ వాల్యుయేషన్ ఆఫీసర్ కులకర్ణి, ఎగ్జామినర్ వెంకటేశ్వర రెడ్డి, కమిషనర్ ఓ.ఎస్.డీ వేణు గోపాల్, ఏ.ఎం.సీలు రమణ కుమార్, జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచార సభలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి

- రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు బంద్
- 48 గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి
- రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల అధికారి, సీపీ సూచన



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాల కోసం ముందస్తు అనుమతులు తప్పని సరిని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సూచించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమ వారం జీహెచ్ఎంసీ కమిషనర్, సీపీలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ మా ట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగేలా రాజకీయ పార్టీల తరపున కృషి చేయాలనీ కోరారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందు కు సహకరించాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యం లో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమ ల్లోకి వచ్చిందని అన్నారు. రాజకీయ పార్టీలకు, నా యకులకు, అభ్యర్థులకు ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విం డో సిస్టం ద్వారా అనుమతులు ఇస్తామని, అయితే కనీసం 48 గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, మాన్యువల్‌గా అనుమతులు ఇవ్వమని అన్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలు లేదని అన్నారు. ఆలయాలు, మసీదులు, చర్చి లు, ప్రార్థన స్థలాల్లో, ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్ల ంఘనపై 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, లేదా సి-విజిల్ యాప్ ద్వారా, టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-2999దారాకూడా ఫిర్యాదు చేయాలని కోరారు. 24 గంటలపాటు పని చేస్తాయని అ న్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీ య పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, తొలగించేందుకు చర్యలు తీసుకున్నట్లు అన్నారు. కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా పబ్లిషర్ పేరు ఎన్ని ప్రతులు ప్రింట్ చేశారో అట్టి కరపత్రంలో ముద్రిం చాలని లేని పక్షంలో ప్రింటింగ్ ప్రెస్‌పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కుల, మతాల ప్రాతిపదికన ఓట్లు అడగరాదని, ఎవరైనా రెచ్చగొట్టే విధంగా మాట్లాడినా, వ్యక్తిగత దూష ణలు, అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఫిర్యాదు చేయాలని కోరారు. ముఖ్యంగా ఓటర్లను తప్పు దోవ పట్టించే విధంగా ప్రచారం చేసినా, మహిళల గౌరవానికి భంగం కలిగించే విధంగా వ్యవహరించినా చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మసీదులు, చర్చిలు, దేవాలయాలు ఎన్నికల ప్రచా రానికి వినియోగించుకోవడం, ఓటర్లను ప్రలోభా లకు గురి చేయడం, తదితరాలు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఉల్లంఘనగా పరిగణించడం జరుగుతుం దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రభుత్వ వాహనాలు వాడ రాదని, ఓటర్లను తరలిం చరాదని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 200 మీట ర్లలోపు పొలిటికల్ పార్టీల బూత్‌లు ఉండరాదని తెలిపారు. లైసెన్స్ వెపన్స్ ఉంటే డిపాజిట్ చేయా లని సూచించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి, సికింద్రా బాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్‌మాన్, ఇ.వీ.డీ.ఎం ప్రకాష్ రెడ్డి, ఎన్నికల విభాగం అడిషనల్ కమిషనర్ అలివేలు, మంగ తయారు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సీపీఎం పార్టీ ప్రతినిధి శ్రీనివాస్ రావు, ఎం.ఐ.ఎం నుండి కార్వాన్ శాసన సభ్యులు కౌసర్ మోయినుద్దీన్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు జి.నిరంజన్, పీ.రాజేష్ కుమార్, వాజిద్ హుస్సేన్, బీజేపీ పార్టీ ప్రతినిధులు కొల్లూరి పవన్ కుమార్, వీ.ఎస్.భరద్వాజ్, టీ.ఆర్.ఎస్ పార్టీ ప్రతినిధులు కె.కష్ణదాస్, ఎన్.విజయ్ కుమార్, బీ.ఎస్.పీ పార్టీ ప్రతినిధి కె.నందీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తొలిరోజు 'పది' ప్రశాంతం

- హైదరాబాద్, మేడ్చల్‌లో 1,19,605 మంది హాజరు
- మొత్తం 442 మంది విద్యార్థుల గైర్హాజరు
- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారులు





నవతెలంగాణ-సిటీబ్యూరో

మహానగరంలో సోమవారం పదోతరగతి వార్షిక పరీ క్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలో 592 పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి విద్యార్థులు సజావుగా పరీక్ష రాశారు. ఉదయం 8.30 గంటల నుంచి పరీక్షా కేం ద్రం లోపలికి అనుమతించారు. విద్యార్థులకు తొలి పరీక్ష కావడంతో ఉరుకులు పరుగులతో పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలను విద్యాశాఖ అధికారులతో పాటు జిల్లా ఉన్నతాధికా రులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఫస్ట్ లాంగ్వేజ్ పేప ర్-1 ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాలేదని అధి కారులు తెలిపారు. ఇదిలావుంటే హైదరాబాద్, మేడ్చల్- మ ల్కాజిగిరి జిల్లాలో తొలిరోజు ఫస్ట్‌లాంగ్వేజ్ పేపర్-1 పరీ క్షకు మొత్తం1,19,981 మంది హాజరుకావాల్సి ఉం డగా.. 1,19,605 మంది హాజరయ్యారు. 442 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. దీంట్లో ఒక్క హైదరాబాద్ జిల్లాలో 73,204 విద్యార్థులకుగాను 72,877 మంది హాజరు కాగా.. 327 మంది గైర్హా జరయ్యారు. 99.55 శాతం హాజరు నమోదైంది. ఇక మేడ్చల్ జిల్లాలో 46,843 మంది విద్యార్థులకు గాను 46,728 మంది విద్యార్థులు పరీక్ష లకు హాజ రు కాగా.. 115 మంది గైర్హాజర య్యారు. కాగా రెండు జిల్లాలో కలిపి టెన్త్ పరీక్షల నిర్వహ ణకు 25 ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియ మించిన సంగతి తెలిసిందే. దీంతో తొలిరోజు సుమారు వందకుపైగా పరీక్షా కేంద్రా ల ను అధికారులు తని ఖీలు చేశారు. ఇందులో హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణీ అయిదు కేంద్రాల్లో తనిఖీలు చేశారు. అక్కడి విద్యా ర్థులతో మాట్లాడా రు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులతో సౌకర్యాలు, వస తుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలా ంటి సమస్యలు తలెత్తకుండా చూసుకో వాలని వారికి సూచించారు. తొలి పరీక్షలో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ జరుగలేదని తెలి పారు. ఒక సెంటర్‌ను కలెక్టర్, రెండు సెం టర్లను అడిషనల్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఇక అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసుల బందోబస్తు చర్యలు చేపట్టారు. ఇక మేడ్చల్ జిల్లా పరిధిలోని పలు పరీక్ష కేంద్రాలను మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా డీఈవో విజయ కుమారి తనిఖీలు చేశారు.

ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి పంపాలి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

పదో తరగతి వార్షిక పరీక్షలు ఎలాంటి లోటు పాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం ఖైరతా బాద్‌లోని నిర్మల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్ర ంలోకి వెళ్లే ముందు కలెక్టర్ తన సెల్ ఫోన్‌ను సెక్యూరిటీ పోలీసులకు అందజేశారు. పోలీసులు తనిఖీ చేసి అనంతరం కలెక్టర్ పరీక్షా కేంద్రంలోనికి వెళ్లి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా తాగు నీరు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచా లని సూచించారు. పరీక్ష కేంద్రం ముందు భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉం డాలని, ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాత లోనికి పంపాలని, సెల్ ఫోన్‌ను అనుమతించవద్దని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు ఉన్నారు.

లోక్ సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

- రాచకొండ సీపీ తరుణ్ జోషి
- ఎన్నికల నిబంధనల మీద అన్ని స్థాయిల సిబ్బందికి అవగాహన
- సమీక్షా సమావేశంలో పాల్గొన్న కానిస్టేబుళ్ల నుంచి డీసీపీ స్థాయి అధికారులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల ప్రక్రియను ప్రశాంతవాతా వరణంలో పూర్తి చేస్తామని రాచకొండ సీపీ తరుణ్ జోషి తెలిపారు. ఎన్నిక లను పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవ లసిన జాగ్రత్తల నేరేడ్‌మెట్‌లోని పోలీస్ కమిషనరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌తో అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీ పీల తోపాటు కానిస్టేబుళ్లు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచిం చారు. లోక్‌సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. రాచకొండ పరిధిలో అవసరమైన అన్ని చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశం చా రు. అక్రమంగా తరలిస్తున్న డబ్బులపై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. ఎన్ని కల విధులకు సంబం ధించిన నిర్దిష్ట మైన సూచనలను క్షేత్ర స్థాయిలో వి ధులు నిర్వర్తించే సిబ్బం దికి కూడా ఎన్నికల నిబంధనల మీద పరిజ్ఞా నా న్ని, అవగాహనను కల్పించడానికి సిబ్బందితో సమావేశాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధికా రులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరి ధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన ఉండాలన్నారు. క్షేత్రస్థా యిలో ఉన్న పరిస్థితుల ను ఎప్పటిక ప్పుడు తెలు సు కోవా లన్నారు. ఎన్ని కల విధులకు ఆటంకం కలిగిం చేలా ప్రవర్తించే వ్యక్తుల పై ప్రత్యేక నిఘా వేసి ఉంచాలని సూచిం చారు. ఎన్ని కల నిర్వహణలో క్రిటి కల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపు పట్ల నిర్లక్ష్యం చే య కూడదని, ఎన్నికల నిర్వహణ పరి క రాలు తీసుకెళ్ళే రూట్ చెక్ చేసుకోవా లని పేర్కొన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేర్పాట్లతో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, అధికారులు సిబ్బంది సమ న్వయంతో పని చేయాలని సూచిం చారు. రౌడీ షీటర్స్‌ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్న వారిని బైండోవర్ చేయాలని ఆదేశిం చారు. ఈ సమావేశంలో డీసీపీలు రాజేశ్ చంద్ర, పద్మజ, సునీత రెడ్డి, ప్రవీణ్ కుమార్, ఇందిర, కరుణాకర్, చంద్ర మోహన్, అదనపు డీసీపీలు రఫిక్, శ్రీనివాస్ కుమార్, ఏసీపీలు శ్రీధర్ రెడ్డి, నరేందర్ గౌడ్‌తోపాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



తెలంగాణ ఆర్టీసీ అద్దె బస్ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రేంక రవి ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్యను తెలంగాణ ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఆయనకు పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.అద్దె బస్సు డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు రవి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా అద్దె బస్సులు నడిపే డ్రైవర్లకు ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వంగల రాజు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

వాహన తనిఖీలో రూ.9.30లక్షల నగదు స్వాధీనం

నవతెలంగాణ-ముషీరాబాద్



ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో దోమల గూడ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేయగా ఎటువంటి సంబంధిత పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న తొమ్మిది లక్షల ముప్పై వేల రూపాయలు నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దోమలగూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించగా ఉదయం సమయంలో TS 09 GF 8039 నంబర్ గల టీవీఎస్ జూపిటర్ ద్విచక్ర వాహనంపై అస్లాముద్దీన్, తండ్రి జమాత్ పాషా ఎటువంటి పత్రాలు లేకుండాసంచిలో రూ. 9,30,000/- (తొమ్మిది లక్షల ముప్పై వేల రూపాయలు తరలిస్తుండడం గమనించి పోలీసులు నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని తెలిపారు. వీరు రాజేందర్ నగర్ బోలక్ పూర్ ప్రాంతంలో ప్లాస్టిక్ స్క్రాప్ వ్యాపారం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్నికల కోడ్ నిబంధనలు ఉన్న సందర్భంగా సరైన పత్రాలు లేకుండా ఎటువంటి నగదు తరలించవద్దని తెలిపారు.



బీసీలో వెనుకబాటు కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్ట బబ్లు గౌడ్

నవతెలంగాణ-ముషీరాబాద్



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని వివిధ కులాల ప్రాతిపదికన ఏర్పాటు చేసిన 37 కార్పొరేషన్లలో బీసీ కులాలలో వెనుకబాటు కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు కట్ట బబ్లు గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమ వారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్రంలోని బీసీలలో అత్యంత వెనుకబడిన కులాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ కులాలను గుర్తించకపోవడం శోచనీయమని, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, అణిచివేయబడి, నేటికీ దుర్భర దారిద్రాన్ని అనుభవిస్తున్న బీసీల్లోని అత్యంత వెనుకబడిన ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అభివృద్ధి లోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు, బీసీ కులాల ఓట్లు కాంగ్రెస్‌కు అవసరం లేదా అని ప్రశ్నించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో రజక, పూసల, దాసరి, గంగిరెద్దుల, వంశరాజు లాంటి తదితర కులాలకు ప్రత్యేక కార్పొరేషన్‌లు ఇవ్వడం జరిగిందని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కనీసం ఈ మాత్రం కూడా గుర్తించకపోవడం చిన్న కులాల పట్ల వివక్షను చూపటమేనని ఆవేదన వ్యక్తం చేశారు.

మెరుగైన వసతులతో జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి చర్యలు

- కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ జవహర్ నగర్ కమిటీ హాల్‌లో మెరుగైన వసతులు కల్పించేలా అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. సోమవారం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కమ్యూనిటీ హాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కమ్యూనిటీహాల్‌లోని రెండు అంతస్తులకు నూతన కరెంటు వైరింగ్, మరుగుదొడ్ల రిపేర్ నిర్మాణం హ్యాండ్ వాష్ కొరకు నల్లాలు ఏర్పాటు చేస్తామన్నారు. కలరింగ్ పనులు నూతన గేట్ తో పాటు ఇతర ఏర్పాట్ల వివరాలను జోనల్ కమిషనర్ కు అందజేశామని త్వరలో పనులు మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. డివిజన్‌లోని అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు వినయ్ కుమార్, నాయకులు ఆనంద్ రావు,అరుణ్ కుమార్, ఎస్ఆర్‌టీ, జవహర్‌నగర్ వ్యాయామశాల, ఆటస్థలము , కళ్యాణమండపం పరిరక్షణ కమిటీ సభ్యులు, ఎస్.మల్లేష్, మాత్రిషెట్టి నర్సింగ్ రావు, జగదీష్, పలువురు సభ్యులు,స్థానికులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందజేయాలి

- కోఠి ఈఎన్‌టీ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



కోఠి ప్రభుత్వ ఈ ఎన్‌టీ (చెవి, ముక్కు, గొంతు) ఆస్పత్రిని సోమవారం డిఎంఈ డాక్టర్ వాణి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని అన్ని వార్డులను కలియతిరిగారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్‌ను అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. పలు సూచనలు చేశారు. ఆస్పత్రికి అవసరమయ్యే అన్ని వసతులు సమకూర్చేందుకు తానను సంప్రదించవచ్చునని చెప్పారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్యం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్, ఆర్ఎంఓ డాక్టర్ జయ మనోహరి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల కోడ్ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో వాహనాలలో పట్టుబడిన నగదును స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా పంజాగుట్ట మధురనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏసీపీ ఎస్. మోహన్ కుమార్ ఆధ్వర్యంలో జీటీఎస్ టెంపుల్ వద్ద ఈ వాహనాలను తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.
నవతెలంగాణ-జూబ్లీహిల్స్

50వ రోజుకు బస్తీ వాసుల దీక్ష..

స్వామి వివేకానంద నగర్ బస్తీ సమస్యను పరిష్కరించాలని క్యాండిల్ ర్యాలీతో నిరసన

నవతెలంగాణ-ముషీరాబాద్



గత 50 రోజులుగా అన్యాయంగా ఇండ్లు కోల్పోయి న్యాయం కోసం పోరాటం చేస్తున్న శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీవాసులు సోమవారం క్యాండల్ వెలిగించి ఇండ్ల శిథిలాలవద్ద నిరసన తెలిపారు. ప్రభుత్వ అధికారులు జనవరి 29న మా పేద దళిత కుటుంబాలను మోసగించి అన్యాయంగా ఇండ్లను కూల్చివేసి మమ్ములను రోడ్డుపాలు చేశారని తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. గత 50 రోజులుగా నిరసన, రిలే నిరాహారదీక్షలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, మా సమస్యను పరిష్కరిం చాలని రాష్ట్ర సచివాలయంలో సీఎం దృష్టికి తీసుకువెళ్లడానికి వారి అసిస్టెంట్ సెక్రెటరీకి నివేదికను కూడా అందచేశామని తమకు ఎలాంటి జవాబు అందలేదని వాపోయారు.

న్యాయం చేస్తానని నమ్మించి మా వద్ద నుండి ఇండ్ల రిజిస్ట్రేషన్, టాక్స్ రిసిప్ట్‌ల వివరా లను తీసుకున్న ముషీరాబాద్ తహశీల్దార్, కలెక్టర్ ఆదేశాలు, కోర్టు ఆర్డర్ అంటూ మా పేద దళిత కుటుంబాల ఇండ్లను కూల్చి, మా బ్రతుకులు రోడ్డు పాలు చేశారని, ప్రజలకు సేవలందించే తహసీల్దార్ అధికారి స్థానంలో వుండి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డ తనపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడమే కాక కలెక్టర్, ప్రభుత్వ అధికారులు, రాజకీయ ప్రజా ప్రతినిదులకు మా గోస విన్నవించినా అశ్రద్ధతో నిర్లక్ష్యం చేయడంపై బస్తీ బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. బస్తీ వాసులు ఎంబి కృష్ణ, నరేష్, గ్యనేశ్, ఆనంద్ రావు, వసంత్, సాయి రామ్, సువర్ణ, సునిత, ఇందు, భాగ్య లక్ష్మి, పూజా రేఖ, లలిత, పలువురు పాల్గొనగా,పలు రాజకీయ నాయకులు సాయి కుమార్, అరుణ్ ఆయుష్, సుధీష్, మైఖేల్, సమిత్, దళిత సంఘాల నేతలు విశ్వ, నవీన్, పాల్గొన్నారు.

ఈ సాహిత్యంలో మేమెక్కడ?



- జూపాక సుభద్ర ప్రశ్న...

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఆర్థికంగా, సామాజికంగా అట్టడుగున కునారిల్లుతున్న జీవితాన్ని ముఖ్యంగా స్త్రీల జీవితాన్ని గురించి నేను చదివిన పుస్తకాల్లో ఎక్కడా లేకపోవడమే నన్ను తర్వాతి కాలంలో కవయిత్రిగా, రచయిత్రిగా చేసిందని ప్రముఖ కవయిత్రి, రచయిత్రి జూపాక సుభద్ర అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న 'నేను నా రచనలు' కార్యక్రమంలో సోమవారం డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జూపాక సుభద్ర ప్రసంగించారు. 11వ సంతానంగా జన్మించిన తాను చదువుకోడానికి వీలు లేని పరిస్థితులను ఎదురొడ్డి, బాల్యవివాహాన్ని తప్పించుకొని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్లో చేరానని, అక్కడ ఎన్నో అవాంతరాలు కాళ్లకు అడ్డం పడ్డా అస్తిత్వ వాద సాహిత్య అధ్యయనం మునుముందుకు నడిపించిందని సుభద్ర తెలిపారు. మాదిగ స్త్రీలు, వారిని ఆశ్రయించి జీవించే డక్కలి స్త్రీల భాష, సామాజిక ఆర్థిక స్థితిగతులు సాంస్కృతిక అస్తిత్వం ,వారి సమస్యలు చిత్రిస్తూ కథలు, కవిత్వం రాశానని చెప్పారు. దళిత కవయిత్రిగా, రచయిత్రిగా, విమర్శకురాలిగా, వక్తగా తగిన గుర్తింపు లభించిందన్నారు. సచివాలయంలో ఉన్నతాధికారిణిగా పదవీ విరమణ చేసినా సాహిత్య రంగంలో అట్టడుగు వర్గాల సమస్యలు కథావస్తులుగా రచనలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ సాహిత్యంలో బడుగు వర్గాల గొంతు వినిపించిన జూపాక సుభద్ర అభినందనీయురాలన్నారు. ఎన్నో కష్టాలు పడుతూ ఉన్నత స్థితికి చేరడం వెనుక ఆమె కృషి ఆదర్శప్రాయం అన్నారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతోపన్యాసం చేశారు. కోశాధికారి మంత్రి రామారావు, ప్రాచ్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సిల్మా నాయక్ పాల్గొన్నారు.

'గోషామహల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలంగా ఉంది'



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గోషామహల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తామని బీఆర్ఎస్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు తెలంగాణ శేఖర్ చారి అన్నారు. సోమవారం అబిట్స్‌లో ఆయన మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం బీసీలను కాదని నందకిషోర్ వ్యాస్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గెలుపు కోసం కార్యకర్తలు అందరూ కృషి చేశారన్నారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరడం విస్మయానికి గురిచేసిందన్నారు. ఎవరు పార్టీ వీడిన పార్టీకి నష్టం లేదన్నారు. కొత్త క్యాడర్ వెలుగులోకి వస్తుందన్నారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో అత్యధిక కార్పొరేటర్ లు సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

సిలబస్‌లో భగత్‌సింగ్ జీవిత చరిత్రను పునరుద్ధరించాలి

- జార్జిరెడ్డి జీవన రేఖలు పుస్తక రచయిత కాత్యాయని



నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యార్థులకు సిలబస్ లో భగత్ సింగ్ జీవిత చరిత్రను పునరుద్ధించాలని జార్జిరెడ్డి జీవన రేఖలు పుస్తక రచయిత కాత్యాయని తెలిపారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యు), ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ ఆధ్వర్యంలో ఈనెల 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతం గా జరిగే భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సభలను జయప్రదం చేయాలని విద్యానగర్ మార్క్స్ భవన్ లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జార్జి రెడ్డి జీవన రేఖలు పుస్తక రచయిత కాత్యాయని మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విధానాలతో దేశంలో విపత్కర పరిస్థితులు దాపురించాయన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు దేశానికి కేవలం అధికారం మార్పిడినే కోరుకోలేదని దేశంలో ఉన్న సకల సమస్యలు తొలగి సమసమాజాన్ని కలలుగన్న విప్లవ వీర కిశోరాలన్నారు. దేశ స్వతంత్ర కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి నవ యవ్వనంలోనే వారి నిండు ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. అలాంటి వీర కిశోరాల జీవిత చరిత్రలను ఎన్.సీ.ఆర్.టి.ఈ సిలబస్ కుదింపు పేరుతో వారి జీవిత చరిత్రలను తొలగించడం సమంజసం కాదన్నారు. వెంటనే సిలబస్‌లో వాటిని పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. ఈ నూతన జాతీయ విద్యా విధానం ద్వారా విద్య పేదవారికి మరింత అందకుండా దూరమైపోతుందన్నారు. భారత ఉన్నత విద్యారంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి మోడీ ప్రభుత్వం కుట్ర చేసిందన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గడ్డం శ్యామ్, ప్రధాన కార్యదర్శి కాంచనపల్లి శ్రీనివాస్, నాయకులు గౌతమ్, ఆసిఫ్ గణేష్ , చరణ్ రామాంజనేయులు, సాయి కృష్ణ, గణేష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

'దొడ్డి కొమరయ్య చరిత్ర నేటి తరానికి తెలియజేయాలి'

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య చరిత్ర నేటి తరానికి తెలియాల్సిన అవసరముందని దొడ్డి కొమురయ్య మనవడు దొడ్డి చంద్రం అన్నారు. కోఠిలో ఉన్న బీసీ సాధికారత భవన్‌లో దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ 33 జిల్లాల జిల్లా కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దొడ్డి కొమరయ్య సినిమా డైరెక్టర్ ఎం.సేనాపతి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య మనవడు దొడ్డి చంద్రం హాజరై మాట్లాడుతూ.. దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణం కోసం దర్శకుడు సేనాపతి తెలంగాణలో ఉన్న 33 జిల్లాలనూ తిరుగుతూ ప్రతి జిల్లాలో అన్ని కుల సంఘ నాయకులకు ఒకచోట కూర్చోబెట్టి సినిమా నిర్మాణం గురించి వివరిస్తూ, సినిమా నిర్మాణం కోసం సబండ వర్గాలతో జిల్లా కమిటీలు వేస్తూ అందరిని భాగస్వామ్యం చేయడం చాలా గొప్ప ప్రయత్నమన్నారు. ప్రపంచ సినీ చరిత్రలో ఏ దర్శకుడు కూడా ఇన్ని వర్గాల ప్రజలతో సినిమా తీయలేదన్నారు. గతంలో దొడ్డి కొమరయ్య చరిత్రను కావాలనే కొందరు బయటికి రాకుండా అడ్డుకుంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు. చిత్ర దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ 8 నెలలుగా 33 వారాలు, 250 రోజులుపాటు 15 వేల కిలోమీటర్లు తిరిగి ఇప్పటివరకు తెలంగాణలో ఉన్న 33 జిల్లాలలోని అన్ని సబ్బండ వర్గాల ప్రజల చేత జిల్లా కమిటీలు వేశానన్నారు. ఈ సినిమా షూటింగ్‌ను వచ్చేనెల 3న జనగామ జిల్లా దేవరుప్పల మండలం కడివెండి గ్రామంలో తెలంగాణలో ఉన్న 150 కులాల రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణం కోసం ఏర్పడ్డ 33 జిల్లాల జిల్లా కమిటీల నిర్వహణలో షూటింగ్‌ను చాలా పెద్ద ఎత్తున ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు కంది సూర్యనారాయణ, మర్కంటి భూమన్న, పచ్చిపాల సుబ్బయ్య, దూడల బుచ్చయ్య, ముంజల బిక్షపతి గౌడ్, బల్దే మల్లేశం, టి ఎస్ స్వామి, రావుల సురేష్, చౌదర్పల్లి పర్వతాలు, సిరిగిరి కృష్ణ, మురళీకృష్ణ ఆచారి, భగవాన్ దాస్, కొంగల పాండు, బొగ్గు ఆంజనేయులు, సునీల్ చంద్ర, పోతిరెడ్డి రమణ, కొత్తపల్లి మల్లయ్య, సాప శివ రాములు నేత, రాజకుమార్, గుడిపల్లి ఓడేలు, పంబాల దుర్గాప్రసాద్, హనుమంతుల రామ్ జోషి, ఓంకార్, ఈ రాజ్ కుమార్, లక్ష్మణ్ నాయక్, జెల్లీ స్రవంత్, గువ్వల శ్రీనివాసులు, దేవరపాగ కృష్ణయ్య, డి మౌనిక, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

20వ తేదీ వరకు వేతనాలు చెల్లిస్తాం

- ఏఐటీయూసీ యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపిన ఎన్‌హెచ్ఎం డైరెక్టర్ కర్నన్
- జీతాలు చెల్లిస్తే సంతోషం లేకపోతే సమ్మె యథావిధిగా కొనసాగుతుంది
- ఏఐటీయుసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న దాదాపు 17వేల మంది ఉద్యోగులకు మూడు నెలలగా చెల్లించకుండా ఉన్న పెండింగ్ జీతాన్ని వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో ఈనెల 22 నుండి నిరవధిక సమ్మెను చేస్తామని ఏఐటీయుసీ ఇచ్చిన సమ్మె నోటీస్ పై నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్, తెలంగాణ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్‌తో జరిగిన చర్చలు ఆశాజనకంగా జరిగాయని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ తెలియజేశారు. సమ్మె నోటీసుపై కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్, డైరెక్టర్ ఆఫ్ నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ పెండింగ్ లో ఉన్న జీతాలను ఈనెల 20కు వరకు చెల్లించనున్నట్లు హామీ ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు. 20వ తేది వరకు జీతాలు చెల్లిస్తే సంతోషమని లేనిపక్షంలో 22వ తేదీ నుండి సమ్మె యథావిధంగా కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని నేషనల్ హెల్త్ మిషన్లకు కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన రూ.380 కోట్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్‌తో సంబంధం లేకుండా ఉద్యోగుల జీతభత్యాలు చెల్లించాలని ఆయన ఆయన కమిషనర్ కోరారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ జీతాలు చెల్లించే విషయంలో కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలని జీతాల పై జరిగే పోరాటానికి ఎన్నికల కోడ్‌కు ఇలాంటి సంబంధం లేదని వారు ఈ సందర్భంగా కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ కన్నా, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు రెండవ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజ నేయులు, రెండవ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బడేటి వనజ, ప్రధాన కార్యదర్శి బి శ్యామల, కోశాధికారి జే పద్మ రాష్ట్ర కార్యదర్శులు జ్యోతి, పీ.పద్మ, రాష్ట్ర నాయకులు రాజేశ్వరి , డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బాపు యాదవ్, కార్యదర్శి బాలసుబ్రమణ్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'జిల్లా కోర్టుల్లో ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలి'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

జిల్లా కోర్టుల్లో ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల అవకతవకలపై ఒక కమిటీ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి న్యాయ విచారణ జరిపించి ఇందులోని అవకతవకలను వెంటనే బయట పెట్టి తమకు న్యాయం చేయాలని ఆఫీస్ సబార్డినేట్ బాధితులు కె.రమేష్, ఎస్.అనురాధ, ఎస్.వనజ, బి.కవిత, ఎస్.మౌనిక, ఆర్.అంజలి రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్, గవర్నర్, సీఎం ఎ.రేవంత్ రెడ్డిలను వేడుకున్నారు. సోమవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కోర్టులో ఆఫీస్ సబార్డినేట్ పోస్టులకు అప్లై చేసుకొని ఎంతో కష్టపడి చదివి ఎగ్జామ్ అర్హత సాధించినప్పటికీ తమకు ఉద్యోగాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక జ్యుడీషియల్ వ్యవస్థలోనే ఇలాంటి అక్రమాలు జరిగితే ప్రజలకు ఏం న్యాయం జరుగుతుందని వారు ప్రశ్నించారు. మొత్తం 92 పోస్టులకు 81 మందిని సెలక్షన్ లిస్ట్ ప్రకటించారని తెలిపారు. ఉద్యోగ నియామకల్లో భాగంగా నిర్వహించే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యామని పేర్కొన్నారు. రూ.20 స్టాంప్ పేపర్‌పై సెల్ఫ్ డిక్లరేషన్, సర్టిఫికెట్స్ పై, గెజిటెడ్ సంతకాలు, క్యారెక్టర్ తదితర వివరాలు ఐదు సెట్లు తీసుకొని తమను మల్కాజిగిరి కోర్టులోకి వెళ్లామని వారు చెప్పారన్నారు. కానీ 81 మందిలో కేవలం 63 మందికి మాత్రమే అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చినటుగా వెబ్ సైట్ లో అప్‌లోడ్ చేశారని, మిగతా 18మందికి అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వలేదని ఆరోపించారు. తమకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఎందుకు ఇవ్వలేదని జిల్లా కోర్టు వారిని అడగగా లోకల్, నాన్ లోకల్ సెలక్షన్ ప్రాసెస్ లో పొరపాటు జరిగిందని హైకోర్టుకు లెటర్ రాశామని అది రిప్లై రాగానే ఫోన్ చేస్తామని, లేదా వెబ్‌సైట్ లో అప్‌లోడ్ చేస్తామని అక్కడి నుంచి మమ్మల్ని పంపించారని వారు వాపోయారు. తమకు పోస్టింగ్ ఇవ్వకపోవడానికి కారణం ఏంటో కనీసం తమకు సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోస్టుల అవకతవకలపై రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్, గవర్నర్, సీఎం ఎ.రేవంత్ రెడ్డిలు చొరవ తీసుకొని ఉన్నత స్థాయి కమిటీని నియమించి న్యాయం చేయాలని వారు కోరారు.లేని యెడల ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.

సబ్జెక్టులను ఇష్టంగా చదివే వారికి కష్టం అనిపించదు

- సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవ్వాలనే అంశంపై సదస్సులో వక్తలు

నవతెలంగాణ-ముషీరాబాద్



సివిల్ సర్వీస్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవాళ్ళు సబ్జెక్టులను ఇష్టంగా చదివే వారికి కష్టం అనిపించదని పలువురు వక్తలు తెలిపారు. సోమవారం విద్యానగర్‌లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రభుత్వ పాలనాశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవ్వాలనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.సుకన్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి 21 సెంచరీ ఐ.ఎ.ఎస్. అకాడమీ చైర్మెన్ కృష్ణ ప్రదీప్ ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ. ఏయే సబ్జెక్టులలో అవగాహన కలిగి ఉండడం వల్ల సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలు సాధించవచ్చో వివరించారు. భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అధ్యయనం చేయాలని, భారతదేశ చరిత్ర, ఆర్థిక, రాజకీయ, ప్రభుత్వ పాలన వంటి శాస్త్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి తమ లక్ష్యం సాధించడానికి రోజుకు 12 నుండి 16 గంటలు నిరంతరం కృషి చేయాలని, తమ సబ్జెక్టులను ఇష్టంగా చదివే వారికి కష్టం అనిపించకుండానే ప్రిపరేషన్ కొనసాగుతుందని, సమయ సూచీని అనుసరించి చదవాలని విద్యార్థులకు ప్రేరణ కలిగించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.సుకన్య మాట్లాడుతూ విద్యార్థుల్లో కనీసం ముగ్గురైనా సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలకు ఎన్నికయ్యేలా తగిన శిక్షణ ఇవ్వాలని, ప్రభుత్వ కళాశాల విద్యార్థులు కాబట్టి 50% ఫీజు రాయితీ ఇవ్వాలని కృష్ణ ప్రదీప్‌ను కోరామని అందుకు వారు అంగీకరించారన్నారు. ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం అధ్యాపకులు ఏకు తిరుపతి కార్యక్రమ నిర్వ హణ బాధ్యతలు చేపట్టగా, చరిత్ర అధ్యాపకులు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.బంగ్లాభారతి, డా.అవినాశ్ రాజె, జె.శ్రీదేవి, ఇ.నర్సింగరావు, ఎస్.రవి ప్రసాద్, డా.ఎం.అనిల్ కుమార్, డా.కె.ఆంజనేయులు, డా.రాజేంద్ర ప్రసాద్, బి.విజయ నిర్మల, డా.మల్లీశ్వరి, ఎల్.విష్ణుప్రియ, డా.డబ్ల్యు.యాదవ్,డా.కె.నిర్మల, డా.బి.శ్రీనివాస్, డా.కృష్ణ, డా.తిరుపతి, డా.డి.కుమార్ లతో పాటు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

'రామ్‌లల్లా స్మారక సిల్వర్ బార్‌ను పరిచయం చేసిన ఎంఎంటీసీ-పీఏఎంపీ'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎంఎంటీసీ-పీఏఎంపీ భారతదేశపు ఏకైక లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ (ఎల్ బీఎంఏ) గుడ్ డెలివరీ గోల్డ్ అండ్ సిల్వర్ రిఫైనరీ రామ్ లల్లా 50 గ్రాముల స్వచ్ఛమైన సిల్వర్ బార్‌ను 99.99ప్లస్ శాతం స్వచ్ఛతతో విడుదల చేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో ఆ సంస్థ పేర్కొంది.ఈ ఆకర్షణీయమైన బార్ భగవంతుడైన రామునికి నివాళులర్పిస్తుంది. ముందు భాగంలో చిత్రించబడిన రామ్‌లల్లా విగ్రహం 3డి రంగు చిత్రాన్ని, వెనుక వైపు చిత్రీకరించబడిన రామ మందిరాన్ని ప్రదర్శిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది భక్తులకు శ్రీరాముడి పట్ల అపరిమిత భక్తి ప్రవర్తులు ఉన్నాయి. విష్ణువు ఏడవ అవతారంగా గౌరవించబడే శ్రీరాముడిని ధర్మం, న్యాయం, నైతిక సమగ్రతకు ప్రతిరూపంగా భావిస్తారు. మహోన్నత ప్రయాణం, గౌరవనీయమైన గ్రంథం రామాయణంలో వివరించబడింది. చెడుపై మంచి విజయం, విశ్వాసం, భక్తి, శాశ్వతమైన శక్తికి నిదర్శనంగా అది నిలుస్తుంది. ఈ ఉత్పత్తి ఇప్పుడు హైదరాబాద్‌లోని ఎంఎంటీసీ-పీఏఎంపీ స్వచ్ఛత ధృవీకరణ కేంద్రం (పీవీసీ)లో అందుబాటులో ఉంది. స్విస్ హస్తకళతో స్వచ్ఛమైన వెండి పై దాని అద్భుతమైన డిజైన్, లోతైన ప్రతీకలతో వెండి కడ్డీ లార్డ్ రామ్ గౌరవనీయమైన శాశ్వతమైన నివాళిగా పని చేస్తుందని పేర్కొంది.

నవతెలంగాణ మానవి 13
www.navatelangana.com
మంగళవారం
19 మార్చి 2024
హైదరాబాద్

ఆశ దూరమైనప్పుడు.. స్కైడైవింగ్ నా అభయారణ్యం



శీతల్ మహాజన్... ఒక రియాలిటీ వంట షోలో పాల్గొనడం కోసం ఉపాధ్యాయ వృత్తిని విడిచిపెట్టింది. భారతదేశపు మొదటి మాస్టర్ చెఫ్‌గా అవతరించింది. అంతేకాదు చీరలో పారాచూట్ జంప్ చేసిన స్కైడైవర్‌గా చరిత్ర సృష్టించింది. అంతేనా 12 ఏండ్ల వయసులో తన కెరీర్‌ను ప్రారంభించి బాలీవుడ్‌లోనే మొదటి స్టంట్ ఉమెన్‌గా పేరు తెచ్చుకుని పద్మశ్రీ అవార్డు సైతం అందుకున్న ఆమె స్కైడైవింగ్ ప్రపంచంలో ఓ బాటసారి. ఈ రంగంలో మొట్టమొదటి భారతీయ మహిళ. ఫీనిక్స్ స్కైడైవింగ్ అకాడమీలో గర్వించదగిన మార్గదర్శకురాలు. భారతదేశంలోనే కాక ప్రపంచ వ్యాప్తంగా స్కైడైవింగ్ నైపుణ్యాన్ని వ్యాప్తి చేసేందుకు అంకితమై కృషి చేస్తున్న ఆమె పరిచయం ఆమె మాటల్లోనే...

మొదటి శిక్షణ లేని జంప్



'చిన్నప్పటి నుండి నా అన్నయ్యకు నాకూ మధ్య ఉన్న వ్యత్యాసాల గురించి ఆలోచిస్తూ ఉండేదాన్ని. సంప్రదాయవాద, మధ్యతరగతి నేపథ్యం నుండి వచ్చిన నేను 'నువ్వు పెండ్లి చేసుకుని వేరే ఇంటికి వెళ్ళబోతున్న అమ్మాయి. కాబట్టి నువ్వు ప్రత్యేకంగా ఏమీ చేయనవసరం లేదు' అనే మాటలను ఇంట్లో ఎప్పుడూ వింటూ ఉండేదాన్ని. నా జీవితాన్ని నేను రూపొందించుకోగలనని నా తల్లిదండ్రుల వద్ద నిరూపించుకునేందుకు ఆ మాటలే నాకు చోదక శక్తిగా మారాయి.



ఏడాదిన్నర పట్టింది

నేషనల్ డిఫెన్స్ అకాడమీలో స్క్వాడ్ లీడర్ కమల్ సింగ్ ఒబెర్ స్కైడైవింగ్‌ను చూసినప్పుడు నా జీవితం ఓ మలుపు తిరిగింది. అప్పుడు నేను 11వ తరగతి చదువుతున్నాను. తర్వాత టైమ్స్ ఆఫ్ ఇండియా మొదటి పేజీలో ఉత్తర, దక్షిణ ధృవాల మీదుగా స్కైడైవ్ చేసిన మొదటి భారతీయ వ్యక్తిగా అతని ఫీట్ గురించి చదివినప్పుడు నాలో మరింత ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఆ క్షణంలో స్కైడైవింగ్ చేయాలనే నిర్ణయానికి వచ్చాను. అతనితో పరిచయాన్ని ఏర్పరచుకోవడానికి, అతనిలోని నైపుణ్యాన్ని నేను నేర్చుకునేందుకు అతన్ని ఒప్పించడానికి నాకు ఏడాదిన్నర పట్టింది. నా పుట్టినరోజున అతను అంటార్కిటికా మీదుగా స్కైడైవింగ్ చేసిన దృశ్యాలతో కూడిన సీడీని నాకు బహుమతిగా ఇచ్చాడు. ఆ ఫుటేజ్‌ని చూసి స్కైడైవింగ్‌ను నా జీవిత అభిరుచిగా కొనసాగించాలనే నా సంకల్పం దృఢమైంది.

మా నాన్న నాకు పెద్ద మద్దతు

స్కైడైవింగ్ గురించి మానాన్నను ఒప్పించడానికి మొదట చాలా కష్టపడ్డాను. కానీ ఆ తర్వాత నా సాహసోపేత ఆకాంక్షలకు మద్దతు ఇవ్వడమే కాకుండా నా ప్రయత్నాలకు ఆర్థిక సహాయం చేయడంలో కీలక పాత్ర పోషించాడు మా నాన్న. అంటార్కిటికాకు నా సాహస యాత్రకు నిధులు సమకూర్చడానికి మా ఇంటిని తాకట్టు కూడా పెట్టాడు. నిజానికి చీరలో స్కైడైవింగ్ చేయాలనే సంప్రదాయేతర ఆలోచన నాలో రావడానికి కారణం నాన్న ఇచ్చిన సూచనే. హృదయాన్ని కదిలించే మరో సంఘటన ఏమిటంటే నా వివాహ విషయంలో కూడా కీలకపాత్ర పోషించాడు. అయితే కోవిడ్-19 మహమ్మారి సమయంలో నాన్న అకాల మరణం నాలో పూడ్చలేని శూన్యాన్ని మిగిల్చింది. అయినా నాన్న ఇచ్చిన తిరుగులేని మద్దతు నా జీవితంలో చెరగని ముద్ర వేసింది.

మొదటి శిక్షణ లేని జంప్

కెరీర్ పరంగా చాలా సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ పట్టుదలతో ముందుకెళ్ళాను. మొదట్లో అధికారిక శిక్షణ లేకుండానే ఉత్తర, దక్షిణ ధృవాల మీదుగా స్కైడైవ్ చేసిన మొదటి మహిళ కావాలని నేను ఆకాంక్షించాను. అయితే భారతదేశానికి చెందిన రాచెల్ థామస్ కూడా శిక్షణ తర్వాతే 2002లో దీనిని పూర్తి చేశారని తెలుసుకున్నాను. కాబట్టి నేను తీవ్రమైన ఉష్ణోగ్రతలలో స్కైడైవ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఉత్తర ధ్రువం నుండి 2,400 అడుగుల నుండి -37°C ఉష్ణోగ్రత వద్ద నా మొదటి శిక్షణ లేని జంప్‌ని చేసాను. అప్పుడు నేను ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించాను. దాంతో ప్రపంచవ్యాప్తంగా ఇంత ఎత్తులో దిగిన మొదటి మహిళగా కీర్తి ఘడించాను. ఉత్తర ధ్రువం, దక్షిణ ధ్రువం, ఎవరెస్ట్ పర్వతం - త్రీ పోల్ ఛాలెంజ్‌ని పూర్తి చేసిన మొదటి మహిళగా నేను చాలా గర్వపడుతున్నాను.



జీవించే స్వేచ్ఛను గుర్తు చేస్తుంది

ఎయిర్‌క్రాఫ్ట్ డోర్ నుండి దూకడంలో, ఉల్లాసకరమైన ఫ్రీ ఫాల్‌కి లొంగిపోవడంలో ఏదో మార్పు ఉంది. ఆ క్షణంలో ఆత్మవిశ్వాసానికి సంబంధించిన లోతైన భావం మనకు ఏర్పడుతుంది. జీవిత గొప్పతనాన్ని, మీ సొంత నిబంధనలపై జీవించే స్వేచ్ఛను మీకు గుర్తు చేస్తుంది. అలాగే స్పేస్ డైవింగ్‌లో ఇప్పటి వరకు 12 మంది పురుషులు అంతరిక్షం నుండి దూకినా ఒక్క మహిళ కూడా ఆ ప్రయత్నం చేయలేదు. నేనే మొదటగా ఆ ప్రయత్నం చేయాలనుకుంటున్నాను. ఎందుకంటే మహిళలు కూడా ఆ పని చేయగలరు అని నిరూపించాలనుకున్నాను. నా వల్ల ఎందుకు కాదు? అనే ప్రశ్న వేసుకున్నాను. ఇదే నా తదుపరి లక్ష్యం.

యువతను ప్రోత్సహిస్తాను

మీ కలలను, ఆకాంక్షలను హృదయపూర్వకంగా వెంబడించాలంటూ నేను నేటి యువతను ప్రోత్సహిస్తున్నాను. అయితే ఆ కలలను నిజం చేసుకునేందుకు స్థిరత్వం కీలకం. ఎలాంటి అడ్డంకులు ఎదురైనా వాటిని నాణేనికి ఒక వైపుగా పరిగణించాలి. ఆ సమస్యలకు పరిష్కారం మరొకవైపు కచ్చితంగా ఉంటుంది. అయితే దాన్ని కనుగొనబడటానికి ఓర్పుతో ఉండాలి. ■

ప్రొటీన్లు ఇలా....

శరీరానికి అవసరమైన అనేక పోషకాల్లో ప్రొటీన్లు ఒకటి. జీవక్రియల పనితీరుకు, కండరాల దృఢత్వానికి ప్రొటీన్లు ఎంతో అవసరం. అలాగే గుండె పదిలంగా ఉండేందుకు, రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ ఇవి దోహదం చేస్తాయి. ప్రొటీన్ల వల్ల కండరాల నిర్మాణం జరుగుతుంది. కణజాలాలు మరమ్మతులకు గురవుతాయి. మన శరీరంలో ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేందుకు, శక్తి ఉత్పత్తి అయ్యేందుకు, కండరాల పనితీరుకు, గాయాలు అయినప్పుడు రక్తం గడ్డ కట్టేందుకు మనకు ప్రొటీన్లు అవసరమవుతాయి. అన్ని ఆహార పదార్థాల్లోనూ ప్రొటీన్లు ఒకే విధంగా ఉండవు. కొన్ని ఆహార పదార్థాలలో ప్రొటీన్లతో పాటుగా కొవ్వు కూడా ఉంటుంది. వీటిని తినటం వల్ల ప్రొటీన్లతో పాటుగా కొవ్వు కూడా చేరుతుంది. అందువల్ల ప్రొటీన్లు అదనంగా కావాల్సిన వారు ఈ కింది ఆహారం తీసుకోవాలని పౌష్టికాహార నిపుణులు సూచిస్తున్నారు.



గుడ్లు : ప్రొటీన్లు అదనంగా కావాల్సిన వారు గుడ్లను తప్పనిసరిగా తినాలి. వీటి ద్వారా లభించే ప్రొటీన్లను మన శరీరం వంద శాతం వినియోగించుకుంటుంది. అంతే కాకుండా వీటిలో కొవ్వు శాతం కూడా చాలా తక్కువగా ఉంటుంది.

సీఫుడ్ : సీఫుడ్ లో ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన ప్రొటీన్లు లభిస్తాయి. సాల్మన్ వంటి చేపలు 22 గ్రాముల ప్రొటీన్లను కలిగి ఉంటాయి. తక్కువ కొవ్వును కలిగి ఉంటాయి.

చికెన్ : ఎముకలు, చర్మం లేని చికెన్ బ్రెస్ట్ లో ప్రొటీన్ ఉంటుంది. బాడీబిల్డర్లు , అథ్లెట్లు సాధారణంగా వారి ఆహారంలో చికెన్ బ్రెస్ట్‌ను తీసుకుంటారు. ఎందుకంటే ఇందులో సంతృప్త కొవ్వు ఉండదు. చికెన్ బ్రెస్ట్‌లో 100 గ్రాములకు 31 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది.

పనీర్ : చికెన్‌కి ప్రత్యామ్నాయం పనీర్. ఇది కేసైన్ ప్రొటీన్ యొక్క గొప్ప మూలం. పనీర్‌లో 100 గ్రాములకు 18 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది.

సోయ : సోయాబీన్లను బాగా నానపెట్టి.. వాటి నుంచి తోఫును తయారు చేస్తారు. తోఫులో మన శరీరానికి తప్పనిసరిగా కావాల్సిన తొమ్మిది అమినో యాసిడ్స్ ఉంటాయి. అంతేకాకుండా దీనిలో ఐరన్, కాల్షియం కూడా ఎక్కువే. గుండె జబ్బులు, ఓస్టియోపోరోసిస్ వంటి వ్యాధులు ఉన్నవారు తప్పనిసరిగా తినాల్సిన ఆహారమిది.

పప్పుధాన్యాలు : పెసర్లు, బొబ్బర్లు, రాజ్మా, పల్లీలు వంటి పప్పుధాన్యాల్లో అధిక మోతాదులో ప్రొటీన్ ఉంది. ఒక కప్పు పప్పుధాన్యాల్లో 18 గ్రాముల ప్రొటీన్, 15 గ్రాముల ఫైబర్ ఉంటుందని పౌష్టికాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ క్రమం తప్పకుండా పప్పుధాన్యాలు తినేవారికి ఎటువంటి హృద్రోగ సమస్యలు రావు. ■

వేటు మొదలైంది..

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) సంచలన నిర్ణయం తీసుకుంది. ఆరు రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శులు, పశ్చిమ బెంగాల్ పోలీసు చీఫ్‌పై వేటు వేసింది. సోమవారం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ నేతృత్వంలోని ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. గుజరాత్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులను తొలగిస్తూ ఈసీఐ ఉత్తర్వులు జారీ చేసింది. మిజోరం, హిమాచల్ ప్రదేశ్‌లోని సాధారణ పరిపాలనా విభాగం కార్యదర్శులను కూడా తొలగించింది. పశ్చిమ బెంగాల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ని (డీజీపీ) తొలగించేందుకు కూడా ఎన్నికల సంఘం అవసరమైన చర్యలు తీసుకుందని ఈసీ వర్గాలు తెలిపాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈసీ ఈ మేరకు బదిలీలు చేపట్టింది. మరోవైపు బృహన్ ముంబాయి మున్సిపల్ (బీఎంసీ) కమిషనర్ ఇక్బాల్ సింగ్ చాహల్‌తో పాటు అదనపు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లను కూడా తొలగిస్తున్నట్లు పేర్కొంది. కాగా మూడేండ్లు పూర్తి చేసుకున్న, సొంత జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులను బదిలీ చేయాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఎన్నికల సంఘం ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంలో మహారాష్ట్ర విఫలమైందనే ఆరోపణలు వ్యక్తమైన విషయం తెలిసిందే.

మేం అధికారంలోకొస్తే..

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / జగిత్యాల

'మేము అధికారంలోకి వస్తే పదేండ్ల తెలంగాణ ప్రగతిపై దృష్టిపెడతాం. మా ప్రభంజనంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కొట్టుకుపోతాయి. రాష్ట్రాన్ని బీఆర్ఎస్ దోచుకుంటే.. ఇప్పుడున్న కాంగ్రెస్ ఏటీఎంలా మార్చుకుంది. మరోవైపు ఈడీ, సీబీఐ, ఐటీ శాఖలాంటి ఆత్మలతో దేశంలో ఓ రాజు 'శక్తి' రాజకీయాలు చేస్తున్నారంటూ నన్ను రాహుల్ గాంధీ విమర్శిస్తున్నారు.. 'శక్తి' వినాశనాన్ని కోరుకుందామా? ఆరాధిద్దామా?' అంటూ ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. బీజేపీ విజయ సంకల్ప యాత్ర ముగింపు సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగమంతా విపక్షాలపై విమర్శలు, ఆరోపణలతో సాగింది. భారత్ జోడో న్యాయ్ యాత్ర ముగింపు సందర్భంగా 'ఈడీ, సీబీఐ, ఆదాయ పన్నులాంటి సంస్థలను ఆత్మలుగా చేసుకుని ఓ రాజు శక్తి ప్రదర్శిస్తున్నారు' అంటూ ఆదివారం రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మోడీ స్పందిస్తూ.. ఇండియా కూటమి తన మ్యానిఫెస్టోలో 'శక్తి' వినాశనాన్ని కోరుకుంటుందంటూ విమర్శించారు. తనకు ప్రతి మహిళా ఒక శక్తి స్వరూపంలా కనిపిస్తోందని, చంద్రయాన్ విజయవంతమైన ప్రాంతానికి కూడా శివశక్తి అని పేరు పెట్టుకున్నామని, నేను భారతమాతకు పూజారినని చెప్పుకొచ్చారు. 'శక్తి'ని నాశనం చేయాలనుకునే వారికి, ఆరాధించేవారికి మధ్య సాగుతున్న ఈ పోరాట ఫలితం జూన్ 4న ముగింపుతో తెలుస్తుందని అన్నారు.

తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవినీతి చేసిన బీఆర్ఎస్‌పై ఇక్కడి కాంగ్రెస్ ఎందుకు ఫిర్యాదు చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణను దోచుకున్నవారిని ఎవరినీ వదలబోమంటూ హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు 'అబ్ కీ బార్.. చార్ సౌ పార్' అని నినదిస్తున్నారన్నారు. ప్రజల భావోద్వేగాలతో బీఆర్ఎస్ చెలగాటం ఆడితే.. అధికారంలోకి రాకముందు అనేక మాటలు మాట్లాడిన కాంగ్రెస్ ఇప్పుడు దేనిపైనా నోరు మెదపడం లేదని విమర్శించారు. కేంద్రం నుంచి రామగుండంలోని ఎరువుల ఫ్యాక్టరీని రూ.6,400 కోట్లతో పునరుద్ధరించామని, పసుపు ధరను క్వింటాల్‌కు రూ.6వేల నుంచి రూ.30వేలకు పెంచామని తెలిపారు. ఈ ప్రాంతంలోని నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వాలు తెరిపించలేపోయాయంటూ విమర్శించారు. కుటుంబపార్టీలు, కుటుంబపాలన, అవినీతి ఆరోపణలు అంటూ బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై విమర్శలు చేస్తూ ప్రసంగాన్ని ముగించారు. ఆద్యంతం తెలంగాణ ప్రజలు తమను కోరుకుంటున్నారని చెప్పే ప్రయత్నమే చేశారు తప్ప ఈ ప్రాంత అభివృద్ధికి స్పష్టమైన హామీ ఒక్కటీ ఇవ్వకుండా ప్రధాని మోడీ వెనుదిరిగారు. 'వీరులను కన్నగడ్డ జగిత్యాలలో పాకిస్తాన్ జిందాబాద్ అంటుంటే వాళ్లకు ఆర్థిక సాయం అందిస్తున్న వాళ్లను వదిలేద్దామా? వాళ్ల చెవుల్లో రక్తం కారేలా నినదించాలి? అంటూ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మతపరమైన అంశాలతోనే ప్రసంగాన్ని ప్రారంభించారు.

దేశంలో కుల, మత రాజకీయాలు చెల్లవు

(మొదటిపేజీ తరువాయి)

కార్పొరేట్ శక్తుల నుంచి అక్రమంగా పోగేసుకొని మళ్ళీ ఆ అవినీతి సొమ్ముతో గెలవాలని ప్రయత్నిస్తోందని అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై మోయలేని భారాలు మోపిందన్నారు. కార్పొరేట్ శక్తులకు ప్రయోజనాలు చేకూర్చే విధంగా పేదలపై భారాలు వేస్తూ పేదలను మరింత పేదలుగా, ధనవంతులను మరింత ధనవంతులుగా మార్చారే తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. సిఏఏను అమలు చేయాలని కేంద్రం నిర్ణయించడంతో పౌరుల పౌరసత్వానికే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. చుక్క రాములు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మళ్లీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధానాలను ముందుకు తీసుకు వస్తోందన్నారు. దీనికి వ్యతిరేకంగా మళ్లీ దేశవ్యాప్తంగా రైతాంగం, కార్మిక వర్గం, వ్యవసాయ కూలీలు, పేదలు పెద్ద ఎత్తున పోరాడుతున్నారని తెలిపారు. స్వాతంత్రానికి పూర్వమే పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలను రద్దుచేసి కేంద్రంలోని మోడీ నాయకత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్, పెట్టుబడుదారుల అడుగులకు మడుగులొత్తే విధంగా కార్మిక హక్కులను కాల రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడు, మతాన్ని అడ్డుపెట్టుకొని ఓట్లు అడిగే రాజకీయాలను ఎదిరించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, చేర్యాల,మద్దూరు మండలాల పార్టీ కార్యదర్శులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, దూల్మిట్ట మండల ఇంచార్జ్ చొప్పరి రవికుమార్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, బండ కింది అరుణ్ కుమార్, అత్తిని శారద, దాసరి ప్రశాంత్, మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, నాలుగు మండలాల శాఖ కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

పరీక్షకు మొత్తం 4,96,138 మంది దరఖాస్తు చేయగా, వారిలో 4,94,300 (99.63 శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని వివరించారు. 1,838 (0.37 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. రెగ్యులర్ విద్యార్థులు 4,94,877 మంది దరఖాస్తు చేస్తే, 4,93,417 (99.70 శాతం) మంది పరీక్ష రాశారని తెలిపారు. 1,460 (0.30 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. ప్రయివేటు విద్యార్థుల్లో 1,261 మంది దరఖాస్తు చేసుకుంటే, 883 (70.02 శాతం) పరీక్షకు హాజరయ్యారని వివరించారు. 378 (29.98 శాతం) మంది గైర్హాజరయ్యారని తెలిపారు. మొదటిరోజు నలుగురు విద్యార్థులపై మాల్‌ప్రాక్టీస్ కేసులను నమోదు చేశారని పేర్కొన్నారు. పరీక్షల విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఖమ్మంలో ఒకరు, ఆసిఫాబాద్‌లో ఇద్దరు ఇన్విజిలేటర్లను తొలగించామని తెలిపారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని వివరించారు. ఈ ఏడాది ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. దీంతో ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను అధికారులు అనుమతించారు.

బూట్లతో వచ్చిన విద్యార్థులకు నో ఎంట్రీ

పదో తరగతి పరీక్షలు రాసేందుకు బూట్లు వేసుకుని వచ్చిన విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అధికారులు అనుమతించలేదు. బూట్లు విడిపించి వారిని లోపలికి అనుమతించిన ఘటన హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. బషీర్‌బాగ్‌లో ఓ ప్రభుత్వ పాఠశాల, నాగోల్‌లో ఓ ప్రయివేటు పాఠశాలలో ఈ సంఘటనలు జరిగాయి. హాల్‌టికెట్లలోగానీ, ప్రభుత్వ పరీక్షల విభాగం నిబంధనల్లోగానీ బూట్లు వేసుకుని విద్యార్థులు హాజరు కావొద్దంటూ పేర్కొనకపోవడం గమనార్హం. బూట్లు వేసుకుని వస్తే అనుమతించబోమన్న నిబంధనలను విద్యాశాఖ విధించలేదు. కానీ అధికారులు మాత్రం బూట్లు వేసుకుని వచ్చిన విద్యార్థులను పరీక్షకు అనుమతించలేదు.

ఎదురులేని పుతిన్

మాస్కో : రష్యా అధ్యక్షుడిగా వ్లాదిమిర్ పుతిన్ మరోసారి ఎన్నికయ్యారు. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరిగిన రష్యా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను ఆ దేశ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ (సీఈసీ) సోమవారం అధికారంగా ప్రకటించింది. ఈ ఫలితాల ప్రకారం పుతిన్ భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. పోలైన ఓట్లలో పుతిన్ 87.28 శాతం ఓట్లను సొంతం చేసుకున్నారు. పుతిన్ అభ్యర్థిత్వానికి 75 మిలియన్లకు పైగా ఓటర్లు మద్దతు పలికారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో పుతిన్‌కు వ్యతిరేకంగా పోటీ చేసిన కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి నికోలవ్ ఖరితోనోవ్‌కు 4.31 శాతం, న్యూ పీపుల్ పార్టీ అభ్యర్థి వ్లాదిస్లావ్ డెవన్‌కోవ్‌కు 3.85 శాతం, లిబరల్ డెమెక్రాట్స్ అభ్యర్థు లెనిడ్ స్లుత్స్కీకు 3.20 శాతం ఓట్లు వచ్చాయి. రష్యా అధ్యక్షుడిగా పుతిన్ 2000లో తొలిసారిగా ఎన్నికయ్యారు. నాలుగేళ్ల పాలన తరువాత 2004లో రెండోసారి కూడా ఎన్నికకావడంతో 2008 వరకూ పుతిన్ అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ తరువాత పుతిన్ రష్యా ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా డ్మిట్రీ మెద్వేదేవ్ ఎన్నికయ్యారు. మెద్వేదేవ్ 2008 నుంచి 2012 వరకూ రష్యా అధ్యక్షుడిగా ఉన్నారు. మెద్వేదేవ్ హాయంలోనే రష్యా అధ్యక్ష పదవీ కాలాన్ని నాలుగు నుంచి ఆరేళ్లకు పెంచారు. దీంతో 2012లో మళ్లీ రష్యా అధ్యక్షుడిగా ఎన్నికైన పుతిన్ ఈ సారి 2018 వరకూ అధ్యక్షుడిగా ఉన్నారు. 2018లో మళ్లీ రష్యా అధ్యక్షుడిగా ఎన్నికైన ఇప్పటివరకూ అధికారంలో ఉన్నారు.

2024 ఎన్నికల్లోనూ విజయం సాధించడంతో 2030 వరకూ పుతినే అధ్యక్షుడిగా ఉంటారు. సీఈసీ సమాచారం ప్రకారం ఈ ఏడాది ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 74 శాతం ఓటింగ్ నమోదయింది. 2018 ఎన్నికల్లో 67.47 శాతం ఓటింగ్ మాత్రమే నమోదయింది.

పుతిన్‌కు జిన్‌పింగ్‌తో సహా ప్రపంచ నేతల అభినందనలు

రష్యా అధ్యక్షుడిగా ఐదోసారి ఎన్నికైన పుతిన్‌కు చైనా అధ్యక్షులు జీ జిన్‌పింగ్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక లేఖను విడుదల చేసింది. ఈ ఘన విజయంతో తనకు రష్యన్ ప్రజల మద్దతు ఉందని పుతిన్ మరోసారి రుజువుచేసుకున్నారని జిన్‌పింగ్ తెలిపారు.

పుతిన్ నాయకత్వంలో రష్యా మరిన్ని విజయాలు సాధిస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. రష్యాతో శక్తివంతమైన ద్వైపాక్షిక సంబంధాలకు చైనా ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని జిన్‌పింగ్ తెలిపారు. జిన్‌పింగ్‌తో పాటు ఇరాన్ అధ్యక్షులు ఇబ్రహీం రైసీ, ఉత్తర కొరియా అధ్యక్షులు కిమ్ జోంగ్‌ఉన్, సోవియట్ యూనియన్‌కు చెందిన పూర్వ రిపబ్లిక్‌లు, కరేబియన్, లాటిన్ అమెరికాకు చెందిన దేశాల అధ్యక్షులు కూడా పుతిన్‌కు అభినందనలు తెలిపారు. విజయం సాధించిన పుతిన్‌కు పోప్ ఫ్రాన్సిస్ కూడా అభినందనలు తెలిపారని వరల్డ్ యూనియన్ ఆఫ్ ఆర్థోడాక్స్ ఓల్డ్ బిలీవర్స్ అధినేత లియోనిడ్ సెవాస్టియనోవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

ప్రధాని మోడీ శుభాకాంక్షలు

వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని నరేంద్రమోడీ శుభాకాంక్షలు తెలిపారు. రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడం కోసం భవిష్యత్తులో మీతో కలిసి పనిచేయడం కోసం ఎదురుచూస్తున్నానని మోడీ పేర్కొన్నారు. ఈ మేరకు మోడీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టారు.

డెడ్‌లైన్ మార్చి 21

(మొదటిపేజీ తరువాయి)

దాచిపెట్టలేదని పేర్కొంటూ అదే రోజు సాయంత్రం ఐదు గంటల లోగా న్యాయస్థానానికి అఫిడవిట్ సమర్పించాలని ఆదేశించింది. ఎన్నికల బాండ్లకు సంబంధించి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, బీఆర్ గవాయ్, జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం మరోసారి విచారణ జరిపి ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

బాండ్లకు సంబంధించి ఎస్‌బీఐ తాను ఎంచుకున్న (సెలక్టివ్) సమాచారాన్ని మాత్రమే ఇస్తే సరిపోదని, వివరాలన్నీ అందించాల్సిందేనని ధర్మాసనం స్పష్టం చేసింది. ఎవరు, ఏ పార్టీకి, ఏ తేదీన, ఎంత విరాళం ఇచ్చారో యూనిక్ నెంబర్ల ద్వారా తెలుస్తుందని అంటూ వాటి వివరాలు ఇవ్వకపోతే ఎలా అని నిలదీసింది. యూనిక్ నెంబర్లు సహా పూర్తి వివరాలను ఎన్నికల కమిషన్‌కు ఇవ్వాలని, ఆ తర్వాత దానిని ధృవీకరిస్తూ ఈ నెల 21వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా న్యాయస్థానంలో అఫిడవిట్ సమర్పించాలని తేల్చి చెప్పింది. ఎస్‌బీఐ నుండి పూర్తి వివరాలు అందిన వెంటనే ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైటులో వాటన్నింటినీ అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది.

'2019 ఏప్రిల్ 12వ తేదీన మేము మధ్యంతర ఆదేశాలు జారీ చేశాము. ఆ రోజు నుండి జారీ చేసిన బాండ్ల వివరాలను ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని మీకు స్పష్టం చేశాము. మధ్యంతర ఆదేశాలు జారీ చేసినప్పటి నుండి ఎన్నికల బాండ్ల ద్వారా విరాళాలు పొందిన రాజకీయ పార్టీల వివరాలు కూడా ఈసీకి అందజేయాలని చెప్పాము. ఏ పార్టీ, ఏ తేదీన బాండును నగదుగా మార్చుకుంది? దాని విలువ ఎంత? అనే సమాచారాన్ని కూడా ఎస్‌బీఐ అందజేయాల్సి ఉంది. ఫిబ్రవరి 15వ తేదీన ఇచ్చిన తీర్పులో సైతం ఇదే విషయాన్ని స్పష్టంగా తెలియజేశాము, మరో మాటలో చెప్పాలంటే ఎస్‌బీఐ తన వద్ద ఉన్న వివరాలన్నింటినీ పూర్తిగా బహిర్గతం చేయాల్సిందే. అందులో సందేహమే లేదు' అని సుప్రీంకోర్టు గుర్తు చేసింది. 'మీ వద్ద ఉన్న సమాచారాన్నంతటినీ వెల్లడించాలని మేము కోరుకుంటున్నాము. మీరు ఇక్కడ ఏ రాజకీయ పార్టీ తరఫున హాజరు కాలేదని మేము భావిస్తున్నాము' అని చురక వేసింది. ఎస్‌బీఐ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ధర్మాసనం ఆదేశాలపై స్పందిస్తూ వివరాలు సమర్పించడానికి బ్యాంకుకు అభ్యంతరాలేమీ లేవని తెలియజేశారు. సాల్వే స్టేట్‌మెంటును న్యాయస్థానం నమోదు చేసుకుంది.

నిర్మాణంలో ఉన్న భవనం కూలి

ఎనిమిది మంది మృతి



కోల్‌కత్తా : నిర్మాణంలో ఉన్న ఐదు అంతస్తుల భవనం కూలిపోవడంతో ఎనిమిది మంది మరణించిన సంఘటన కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ ప్రాంతంలోని జరిగింది. ఈ ప్రమాదంలో మరో 18 మంది గాయపడ్డారు. కూలిపోయిన భవనం సమీపంలోని గుడిసెలపై పడ్డంతో ఈ ప్రమాదం జరిగింది. ఆదివారం అర్థరాత్రి ఈ ప్రమాదం జరిగిందని, మృతుల్లో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారని స్థానికులు తెలిపారు. ప్రమాదవార్త తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న సహాయక బృందాలు తమ కార్యక్రమం ప్రారంభించాయి. గాయపడినవారిని ఆసుపత్రులకు తరలించారు. ప్రమాద ప్రాంతాన్ని సోమవారం ఉదయం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సందర్శించారు. సహాయక కార్యక్రమాలను పరిశీలించారు. మృతులకు ఒక్కొరికీ రూ 5 లక్షలు, గాయపడిన వారికి ఒక్కరికీ రూ. లక్ష పరిహారం ప్రకటించారు. కాగా, ఈ ప్రమాదానికి ప్రభుత్వం, అధికారులే బాధ్యత వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి.

ఎన్ఓసీతో ఎస్టీ విద్యార్థులకు కష్టాలు

విదేశాల్లో విద్యార్జనకు ఆటంకంగా కులతత్వం, జాత్యహంకారం



న్యూఢిల్లీ : ప్రస్తుత కేంద్రంలోని బిజెపి పాలన తీసుకొచ్చిన నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ (ఎన్ఓసీ) సవరించిన నిబంధనలతో ఎస్టీ విద్యార్థులకు మరిన్ని కష్టాలు ఎదురవుతున్నాయి. ప్రపంచంలో టాప్-1000లో ఉన్న అగ్రశ్రేణి విదేశీ విద్యాలయాల్లో ఎస్టి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి వారికి పూర్తి నిధులను అందించే లక్ష్యంతో నిబంధనలు సవరించినట్టు కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ గొప్పగా చెబుతోంది. అయితే వాస్తవం అందుకు భిన్నంగా ఉంటుంది. 2022లో సవరించిన నిబంధనలతో ఎస్టి విద్యార్థులు మరిన్ని అడ్డంకులు పడుతున్నారు. ఎన్ఓసీ అనే పథకం 1954 నుంచి అమల్లో ఉంది. నిబంధనలు బీజేపీ ప్రభుత్వం సవరించడంతో పథకం అమల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి.

ముఖ్యంగా సవరించిన ఎన్ఓసీ నిబంధనలు 4.4 సెక్షన్ ఎ 'మెరిట్ జాబితా తయారీ' ప్రకారం.. 'టాప్-1000 విశ్వవిద్యాలయాల్లో ఇప్పటికే ప్రవేశం పొందిన, అధ్యయనం చేస్తున్న ఎస్టీ విద్యార్థులకు' తొలి ప్రాధానత్య ఇస్తారు. ఇందులో తప్పేమి ఉందనుకుంటున్నారా.. బీజేపీ ప్రభుత్వ అసలు తిరకాసు ఇక్కడే ఉంది. ఒకవేళ ఈ పథకానికి సదరు విద్యార్థి ఎంపికయితే, ఎంపికనట్లు లేఖ ఇచ్చిన తేదీ నుంచి మాత్రమే స్కాలర్‌షిప్ ఇస్తారు. పైగా విద్యార్థులు విశ్వవిద్యాలయాలకు అప్పటికే చెల్లించిన ఫీజులు, బీమా మొదలైన ఖర్చులను రీయింబర్స్‌మెంట్ చేయరు. దీంతో విద్యార్థులకు చాలా నష్టం కలుగుతోంది. ఇంగ్లండ్ వంటి దేశాల్లో కోర్సుల్లో చేరడానికి ముందే విద్యార్థులు ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో అప్పటికే ఫీజులు చెల్లించిన విద్యార్థులు పథకానికి ఎంపికైనా ఫీజులు రీయింబర్స్‌మెంట్ కాక వారు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే సవరించిన మరో నిబంధన ప్రకారం గిరిజన మంత్రిత్వ శాఖ మాత్రమే ప్రతీ విద్యాసంవత్సరంలో 20 మంది విద్యార్థులను ఎంపిక చేసి, వారికి పూర్తి సాల్యర్‌షిప్ ఇవ్వాలి. అయితే ఈ మంత్రిత్వ శాఖ వద్ద 20 మంది విద్యార్థులకు కావాల్సిన నిధులు ఉండవు. కాబట్టి 20 మంది కంటే తక్కువ విద్యార్థులను మాత్రమే పథకానికి ఎంపిక చేస్తోంది. ఉదాహరణకు 2023-24లో మంత్రిత్వ శాఖ 17 మంది విద్యార్థులను మాత్రమే ఎంపిక చేసింది. పైగా ఇందులో 15 మంది అప్పటికే వివిధ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొంది ఉన్నారు. వారు అప్పటికే ట్యూషన్, ఇతర ఫీజులు చెల్లించివున్నారు. అలాగే మరోవైపు ఎన్ఓసీకి ఎంపికైన సోషల్‌సైన్స్ విద్యార్థులు భారత్‌కు సంబంధించిన అంశాలపై పరిశోధనలు చేయకుండా కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ నియంత్రణ విధించింది. అదేవిధంగా గిరిజన మంత్రిత్వ శాఖ కూడా ఈ పథకానికి ఎంపికచేసే సోషల్‌సైన్స్ విద్యార్థుల సంఖ్యను ఐదు నుంచి రెండుకు తగ్గించింది. ఇలాంటి చర్యలు కుల అణచివేత, ఆదివాసీలను ప్రభుత్వం అణచివేయడం వంటి క్లిష్టమైన సామాజిక సమస్యల చుట్టూ విద్యార్థుల చర్చలు జరగకుండా చేసే విధానంలో భాగంగా తీసుకొన్నవే.

ఈ ఏడాది జనవరిలో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ 2021-22 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఎఐఎస్‌హెచ్‌ఈ) నివేదికను విడుదల చేసింది. దీని నివేదిక ప్రకారం ఉన్నత విద్యను అభ్యసించే ఎస్టి విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2014-15తో పోలిస్తే 2021-22లో ఉన్నతవిద్యలో ఎస్టీ విద్యార్థుల సంఖ్య 65.2 శాతం పెరిగింది. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఎస్టీ విద్యార్థుల సంఖ్య పెరుగుతోందంటే దాని అర్థం ఉన్నత విద్యావకాశాలను, విదేశీ విద్యావకాశాలను కోరుకునే విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుందనే. ఇలాంటి నేపథ్యంలో ఎన్ఓసీ పథకానికి నిధులు కేటాయింపులు పెంచాలి. అలాగే పథకానికి ఎంపిక చేసే విద్యార్థుల సంఖ్యను కూడా పెంచాలి. అయితే బీజేపీ ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా పథకం నిబంధనల్లో సవరణలు తీసుకొచ్చి, విద్యార్థుల సంఖ్యను కుదిస్తోంది. ఇది బీజేపీ ప్రభుత్వం, బ్యూరోకాట్ల పెద్దల్లో ఉన్న కులతత్వం, జాత్యహంకారానికి నిదర్శనంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

20 వరకు జీతాలు

ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలను ఈ నెల 20వ తేదీ వరకు చెల్లిస్తామని నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ కర్నన్ హామీ ఇచ్చారు. పెండింగ్ జీతాల సాధన కోసం మార్చి 22 నుంచి సమ్మె చేస్తామని నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఆయన సోమవారం యూనియన్ నాయకులతో హైదరాబాద్ లో చర్చించారు.

ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ 20వ తేదీ వరకు జీతాలు చెల్లించకపోతే 22 నుంచి సమ్మెకు వెళతామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్‌కు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.380 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కర్నార్ తో చర్చించిన వారిలో ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ కన్నా తదితరులున్నారు.

ముంబయి నూతన సారథి హర్ధిక్ పాండ్యా

మా మధ్య భేదాభిప్రాయాలు లేవు





ముంబయి: మా మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని ముంబయి ఇండియన్ నూతన సారథి హార్థిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హార్థిక్ ఈ వ్యాఖ్యలు చేశాడు. హెడ్‌కోచ్ మార్క్ బౌచర్‌తో కలిసి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న పాండ్యా మాట్లాడుతూ.. 'కెప్టెన్సీ మార్పుతో భిన్నంగా ఏమీ ఉండదు. రోహిత్ నాకు సాయం చేసేందుకు నిత్యం నాకు మద్దతుగా ఉంటాడు. నాకు అవసరమైనప్పుడల్లా నా భుజం తడతాడు. నేను నా కెరీర్‌ను అతడి హయాంలోనే అరంగేట్రం చేయడమే గాక రాబోయే టి20 వరల్డ్ కప్‌లో కూడా అతడి సారథ్యంలోనే ఆడాల్సి ఉంటుంది..' అని చెప్పాడు. కెప్టెన్సీ మార్పుపై రోహిత్ అభిమానులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనిపై హార్థిక్ మాట్లాడుతూ... 'కెప్టెన్‌ను మార్చిన తర్వాత కొంతమంది అభిమానులు అసహనంతో ఉన్నారన్న విషయం నా దష్టికీ వచ్చింది. నేను వారి భావోద్వేగాల్ని గౌరవిస్తాను. కానీ నేను నియంత్రించగలిగేది మాత్రమే నియంత్రిస్తా. నా చేతుల్లో లేనిదానిని నేను ఏమీ చేయలేను. నేను పూర్తిగా ఆటమీదే దష్టి సారిస్తా..' అని తెలిపాడు. ఇంతవరకూ రోహిత్ శర్మతో మాట్లాడలేదని, గత కొంతకాలంగా రోహిత్ ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌లో నిమగ్నమై ఉన్నాడని, అందుకే అతడితో మాట్లాడే వీలు దొరకలేదని అన్నాడు. అలాగే ఇటీవల కాలంలో మేమిద్దరం ఎదురెదురుగా ఉండి మాట్లాడుకునే అవకాశం కూడా రాలేదని, త్వరలోనే అతడు ముంబయి క్యాంప్‌లో జాయిన్ అవుతాడు. అప్పుడు రోహిత్‌తో మాట్లాడతా..' అని అన్నాడు.

తాను కెప్టెన్ అయినప్పటికీ రోహిత్ తనకు ఎప్పుడూ అండగా ఉంటాడని, రాబోయే టి20 ప్రపంచకప్‌లో అతడి సారథ్యంలోనే తాను భారత జట్టుకు ఆడాల్సి ఉందని పాండ్యా చెప్పాడు. కాగా ఐపిఎల్ 17వ ఎడిషన్‌కు ముందు ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. గుజరాత్ టైటాన్స్ నుంచి భారీ మొత్తానికి ట్రేడ్ చేసుకున్న హార్థిక్ పాండ్యాకు పగ్గాలు అప్పగించి.. ఐదుసార్లు జట్టును చాంపియన్‌గా నిలిపిన రోహిత్ శర్మపై వేటు వేసింది.

మొరాయించిన ఆన్‌లైన్ పోర్టల్...

ఐపిఎల్ 17వ సీజన్ తొలి ఆరంభమ్యాచ్ టికెట్లకోసం అభిమానులు పోటెత్తారు. చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరుల మధ్య జరిగే ఆరంభ మ్యాచ్ టికెట్లను బిసిసిఐ సోమవారం ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టింది. ఉదయం 9:30 గంటలకు పేటీఎమ్ ఇన్‌సైడర్‌లో టికెట్ల అమ్మకాలు ప్రారంభం కాగా.. సర్వర్ మొరాయించి టికెట్ల అమ్మకాలు నిలిచిపోయాయి.

ఊహించని పరిణామంతో షాక్ తిన్న సీఎస్కే-ఆర్సీబీ ఫ్యాన్స్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అభిమానులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు తెలియజేస్తూ పేటీఎమ్ ఇన్‌సైడర్ ప్రకటన విడుదల చేసింది.

టికెట్ల సేల్ గురించి త్వరలోనే అప్‌డేట్ ఇస్తామని పేర్కొంది. అలాగే టికెట్ పొందినవారికి ప్రింట్ అవుట్ అవసరం లేదని, ఫోన్‌లో ఈ-టికెట్లను చూపించినా సరిపోతుందని చెపాక్ స్టేడియం నిర్వాహకులు తెలిపారు. పదిహేడో సీజన్ తొలి మ్యాచ్ మార్చి 22న చిదంబరం స్టేడియంలో జరగనుంది.



బంగ్లాదే వన్డే సిరీస్

చివరి వన్డేలో శ్రీలంకపై నాలుగు వికెట్ల తేడాతో గెలుపు

చిట్టగాంగ్: శ్రీలంకతో జరిగిన మూడో, చివరి వన్డేలో బంగ్లాదేశ్ జట్టు నాలుగు వికెట్ల తేడాతో నెగ్గి సిరీస్‌ను 2-1తో చేజిక్కించుకుంది.

జహర్ అహ్మద్ చౌదరి స్టేడియంలో సోమవారం శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక జట్టు 50 ఓవర్లలో 235పరుగులకు ఆలౌటైంది. లియనగే(101) సెంచరీకి తోడు అసలంక(37), సమరవిక్రమ(29) టాప్ స్కోరర్స్. బంగ్లాదేశ్ బౌలర్లు తస్కిన్ అహ్మద్‌కు మూడు, ముస్తాఫిజుర్, మెహిదీ హసన్‌లకు రెండేసి వికెట్లు, సౌమ్య సర్కార్, రిషాద్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఆ లక్ష్యాన్ని బంగ్లాదేశ్ జట్టు 40.2ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 237పరుగులు చేసి గెలిచింది.

తంజిద్ హసన్(84) అర్ధసెంచరీకి తోడు ముష్ఫికర్ రహీమ్(37), రిషాద్(48) మరో వికెట్ పడకుండా మ్యాచ్ ముగించారు. శ్రీలంక బౌలర్లు లాహిరు కుమారకు నాలుగు, హసరంగకు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రిషాద్ హొస్సైన్‌కు, సిరీస్ నజ్మల్ హొస్సైన్‌కు దక్కాయి.

కెఎల్ రాహుల్ ఫిట్



లక్నో: లక్నో సూపర్ జెయింట్స్‌కు ఊరట లభించింది. ఆ జట్టు కెప్టెన్ కేఎల్ రాహుల్ పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించినట్లు బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. దీంతో రాహుల్ ఈ ఐపిఎల్ సీజన్‌లో ఆడేందుకు మార్గం సుగుమమైంది.కానీ, టోర్నీ ప్రారంభదశలో వికెట్‌కీపింగ్‌కు దూరంగా ఉండి స్పెషలిస్ట్ బ్యాటర్‌గా బరిలోకి దిగాలని బిసిసిఐ వైద్యబృందం సూచించింది. రాహుల్ రెండ్రోజుల్లో లక్నో సూపర్ జెయింట్స్‌తో కలవనున్నాడు. మార్చి 24న రాజస్థాన్ రాయల్స్‌తో లక్నో తొలి మ్యాచ్ ఆడనుంది. ఇటీవల ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ మధ్యలో రాహుల్ గాయపడిన విషయం తెలిసిందే. లండన్ వెళ్లి ప్రత్యేక వైద్యబృందంతో చికిత్స చేయించుకుని భారత్‌కు తిరిగొచ్చాడు. ఫిట్‌నెస్ సాధించేందుకు నేరుగా జాతీయ క్రికెట్ అకాడమీకి వెళ్లాడు.

మరోసారి సంచలనం ఖాయం



కే టి కుంజుమన్, శంకర్, ఏ. ఆర్. రెహమాన్, ప్రభుదేవ, నగ్మా కాంబోలో రూపొంది సంచలన విజయం సాధించిన చిత్రం 'ప్రేమికుడు'. ఈ సినిమాని రమణ, మురళీధర్ రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రీ రిలీజ్ ప్రెస్ మీట్‌కి అతిథులుగా తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, ట్రెజరర్ రామ్ సత్యనారాయణ, దర్శకుడు ముప్పలనేని శివ, శివనాగు నర్రా, శోభారాణి, నిర్మాతలు రమణ, మురళీధర్ పాల్గొన్నారు.

నిర్మాతలు రమణ, మురళీధర్ మాట్లాడుతూ, '30 సంవత్సరాల క్రితం సెన్సేషన్ సృష్టించిన సినిమాని మేము రీ రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. అతి త్వరలో ప్రభుదేవాతో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని చాలా గ్రాండ్‌గా చేయబోతున్నాం. రీ రిలీజ్‌లో కూడా ఈ సినిమా రికార్డ్ కలెక్షన్లు కలెక్ట్ చేస్తుందని ఆశిస్తున్నాం' అని అన్నారు.

రాజమండ్రిలో నయా షెడ్యూల్



కంచర్ల ఉపేంద్ర, అపర్ణాదేవి

కంచర్ల ఉపేంద్ర, అపర్ణాదేవి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం '1920 భీమునిపట్నం'.

నరసింహ నంది దర్శకత్వంలో ఎస్.ఎస్. ఎల్.ఎస్.క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం రాజమండ్రి పరిసరాల్లో జరుపు కుంటోంది. ఇటీవలే రామోజీ ఫిలింసిటీలో షూటింగ్‌ని ప్రాంభించుకుని, అక్కడే పది రోజులపాటు చిత్రీకరణ జరుపుకున్న ఈ చిత్ర యూనిట్ రాజమండ్రి పరిసరాల్లో హీరో, హీరోయిన్ల మధ్య వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.

ఈ సందర్భంగా నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, 'రాజమండ్రిలో పది రోజుల పాటు హీరో, హీరోయిన్ల పై గోదావరి నేపథ్యంలో సన్నివేశాలను తీస్తాం. ఈ చిత్రంలోని సీతారాం, సుజాత పాత్రల మధ్య నడిచే ప్రేమకథను దర్శకుడు అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. కథానుసారం సంగీతం, ఫొటోగ్రఫీ చిత్రానికి ప్రాణంగా నిలుస్తాయి. మా చిత్రానికి ఇళయరాజా సంగీతాన్ని అందిస్తుండటం ఓ హైలైట్. రాజమండ్రి తర్వాత విశాఖపట్నం, అరకు, ఊటీలలో కూడా చిత్రీకరణ జరుపుతాం' అని చెప్పారు.

'భారత స్వాతంత్ర్య పోరాట నేపథ్యంలో చక్కటి భావోద్వేగాల మధ్య నడిచే కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. పాత్రలన్నీ సహజసిద్ధంగా ఉంటాయి. నిజ జీవితంలో జరిగిన కొన్ని ఘటనలను ప్రేరణగా తీసుకుని ఈ సినిమా చేస్తున్నాం. అప్పటి బ్రిటీష్ ప్రభుత్వ పోలీస్ అధికారి పాత్రలో హీరో కంచర్ల ఉపేంద్ర నటిస్తుండగా, స్వాతంత్ర సమరయోధుడి కుమార్తె పాత్రలో హీరోయిన్ అపర్ణా దేవి కనిపిస్తారు' అని దర్శకుడు నరసింహ నంది అన్నారు.

నవచిత్రం

మగధీర రీ రిలీజ్‌కి రెడీ



రామ్‌చరణ్

రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులందరికీ ఒక రోజు ముందే పండగ రాబోతుంది. తెలుగు సినిమా ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసి తెలుగు వాడి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన చిత్రం 'మగధీర'. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ అత్యంత ప్రతిష్టాత్మకంగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందించిన మెగా బ్లాక్ బస్టర్ ఇది. ఈ చిత్రం ఈనెల 26న థియేటర్లలో రీ రిలీజ్ కాబోతోంది.

ఈ సందర్భంగా పంపిణీదారులు శ్రీ విజయలక్ష్మి ట్రేడర్స్ అధినేత యర్రంశెట్టి రామారావు, అరిగెల కిషోర్ బాబు మాట్లాడుతూ,'ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో అత్యధిక థియేటర్లలో రెండు తెలుగు రాష్ట్రాల్లో రీ రిలీజ్ చేస్తున్నాం. మమ్మల్ని ప్రోత్సహించి మాకు రీ రిలీజ్ చేసే అవకాశం కల్పించిన ప్రొడ్యూసర్ అల్లు అరవింద్‌కి కృతజ్ఞతలు. తెలుగు ప్రేక్షకులు మెగా అభిమానులు ఈ చిత్రాన్ని ఆదరించి మరోసారి ఘన విజయాన్ని అందించి, రామ్ చరణ్‌కు బర్త్ డే గిఫ్ట్ ఇస్తారని కోరుకుంటున్నాం' అని చెప్పారు.

ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే?



కోమల్ కుమార్ హీరోగా, ఇండియన్ క్రికెటర్ శ్రీశాంత్ నెగిటివ్ రోల్‌లో నటించిన చిత్రం 'యమధీర'. శ్రీమందిరం ప్రొడక్షన్స్‌లో వేదాల శ్రీనివాస్ నిర్మిస్తున్న తొలి చిత్రమిది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఫిలిం ఛాంబర్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ట్రెజరర్ రామ సత్యనారాయణ, నిర్మాత డి.ఎస్.రావు, పి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, 'యమధీర టైటిల్ చాలా క్యాచీగా ఉంది. గతంలో యమదొంగ, యమలీల, యమగోల వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు ఉన్నాయి. అదేవిధంగా ధీర మగధీర లాంటి బ్లాక్ బస్టర్ మూవీ ఉంది. కోమల్ కుమార్ కూడా పోలీస్ ఆఫీసర్‌గా చాలా అద్భుతంగా నటించాడు. విజయ్ 'సర్కార్' మూవీ లాగే ఇది కూడా పొలిటికల్ డ్రామా. ఈవీఎంల ట్యాంపరింగ్, పోలింగ్ వాటి గురించి చాలా బాగా చూపించారు. ప్రస్తుత ట్రెండ్‌కు తగ్గట్టుగా టెక్నికల్ వ్యాల్యూస్‌తో ఈ సినిమాని మన ముందుకు తీసుకొస్తున్నారు' అని తెలిపారు.

'ఈ చిత్రాన్ని ఈవీఎం ట్యాంపరింగ్ పైన చిత్రీకరించాం. అజర్ బైజాన్ కంట్రీలో ఎక్కువ శాతం చిత్రీకరణ చేశాం. 100 సినిమాల్లో నటించిన కోమల్ కుమార్‌చ, క్రికెటర్ శ్రీశాంత్ ముఖ్య పాత్రలో నటించారు. నాగబాబు, అలీ, సత్య ప్రకాష్, మధుసూదన్ ఇందులో ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈనెల 23న ప్రేక్షకుల ముందుకి సినిమాను తీసుకురాబోతున్నాం. ఈ సినిమాని మంచి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని నిర్మాత వేదాల శ్రీనివాస్ రావు అన్నారు. ఈచిత్రానికి కెమెరామెన్ : రోష్ మోహన్ కార్తీక్, మాటలు - పాటలు : వరదరాజ్ చిక్కబళ్ళపుర, ఎడిటింగ్ : సి రవిచంద్రన్, సంగీతం : వరుణ్ ఉన్ని, కథ - దర్శకత్వం : శంకర్ ఆర్.

డిఫరెంట్ జోనర్ కథతో బచ్చలమల్లి



రాజేష్ దండా

డిస్ట్రిబ్యూటర్‌గా కంటే నిర్మాతగా నా ప్రయాణం బాగుంది. నచ్చిన కథతో ట్రావెల్ అయ్యే వెసులు బాటు నిర్మాతగా ఉండటం సంతో షంగా ఉంది. నేను పంపిణీ దారుడిగా ఉన్నప్పుడే సందీప్ కిషన్, అల్లరి నరేష్ నన్ను నమ్మారు. అందుకే వారితో మరలా సినిమాలు తీయడానికి తీస్తున్నాను' అని హాస్య మూవీస్ అధినేత, నిర్మాత రాజేష్ దండా అన్నారు. నేడు (మంగళవారం) రాజేష్ దండా పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

- స్వామిరారా చిత్రంతో పంపిణీదారునిగా మొదలై దాదాపు 82 సినిమాలను విడుదల చేశా. ఒక్క క్షణం, నాంది సినిమాలకు సహ నిర్మాతగా పనిచేశా. అనిల్ సుంకరతో ప్రయాణం సాగిస్తూ ఊరి పేరు భైరవ కోన, సామజవరగమన వంటి సినిమాలను నిర్మించా. అవి హిట్ కావడంతో ఈ బర్త్ డే గిఫ్ట్‌గా మరి కొన్ని సినిమాలు సిద్ధం చేసుకున్నా.
- నాంది మాదిరిగగానే 'బచ్చలమల్లి' కూడా నా జోనర్ సినిమా. దీనికి సుబ్బు దర్శకుడు.
- ఇది 90 దశకంలోని కథ. చాలా ఆసక్తికరంగా ఉంటుంది. కథ ప్రకారం సహజమైన లొకేషన్లలో తీయాలని అన్నవరం, తుని చుట్టు పక్కల విలేజ్‌లలో షూటింగ్ చేస్తున్నాం. మే 10 నుంచి సాగే సింగిల్ షెడ్యూల్‌లో సినిమాని పూర్తి చేస్తాం. అనిల్‌తో కలిసి సినిమాలు చేశాను. ఆయనతో జర్నీ చాలా బాగుంది.
- మా హాస్య మూవీస్‌లో అన్ని మంచి సినిమాలు, కొత్త కథలు తీయడమే ప్రత్యేకత. త్వరలో దర్శకుడు త్రినాథ్‌తో తీయబోయే సినిమా కూడా భిన్నమైన కథతో ఉంటుంది. ప్రసన్న చెప్పిన కథ బాగా నచ్చింది. పైగా అందరూ సక్సెస్‌లో ఉన్నవారు కలిసి సినిమా చేయాలని చేస్తున్నాం.
- పాన్ ఇండియా హీరో, కథ లభిస్తే తప్పకుండా చేస్తా. 2025 లో తప్పకుండా చేస్తా. అల్లరి నరేష్ సినిమా యాభై శాతం పూర్తయింది. తదుపరి సందీప్ కిషన్, కిరణ్ అబ్బవరం సినిమాలు ఉన్నాయి. వచ్చే ఏడాది పెద్ద హీరోతో చేయబోతున్నా. అది ఎవరనేది సస్పెన్స్. మరికొన్ని అప్‌డేట్స్‌ని త్వరలోనే తెలియజేస్తాను.

తలకోనలో ఏం జరిగింది?



అప్సర రాణి

అక్షర క్రియేషన్ పతాకంపై నగేష్ నారదాసి దర్శకత్వంలో దేవర శ్రీధర్ రెడ్డి (చేవెళ్ల) నిర్మాతగా అప్సర రాణి ప్రధాన పాత్రలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ 'తలకోన'. ఈ చిత్రం అన్ని హంగులు పూర్తి చేసుకుని ఈనెల 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ సంద్భంగా నిర్మాత శ్రీదర్ రెడ్డి మాట్లాడుతూ,'క్రైమ్ థ్రిల్లర్‌తో సాగే ఈ కథాంశం మొత్తం ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్‌లో ఉంటుంది. అయితే ఫారెస్ట్ అనగానే కేవలం ప్రకృతి అందాలే కాదు అందులో ఇంకో కోణం కూడా ఉంటుందని, అలాగే ఇందులో పాలిటిక్స్, మీడియాను సైతం మిక్స్ చేసి చూపించాం.

అంతే కాకుండా ప్రకృతిలో ఏమేమి జరుగుతాయో తెలిపే ప్రయత్నం కూడా చేశాం. అందుకు తగ్గ నటీనటులను, టెక్నికల్ టీమ్‌ని కూడా ఎంపిక చేసుకున్నాం. అలాగే థ్రిల్లింగ్ సస్పెన్స్‌తో ఈనెల 29 న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రేక్షకులు మా సినిమాని ఆదరిస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.

'అప్సర రాణీ నటించిన వెరైటీ స్టోరీ ఇది. చిత్రీకరణ మొత్తం తలకోనలో అద్భుతంగా జరిగింది. మా సినిమా తప్పక విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను' అని దర్శకుడు నగేష్ నారదాసి చెప్పారు. అశోక్ కుమార్, అజయ్ ఘోష్, విజయ కరణ్, రంగ రాజన్, రాజా రాయ్ యోగి కంత్రి తదితరులు నటించిన ఈ చిత్రానికి కథ-స్క్రీన్ ప్లే-దర్శకత్వం: నగేష్ నారదాసి, నిర్మాత: దేవర శ్రీధర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాశింశెట్టి వీరబాబు, నిర్వహణ: పరిటాల రాంబాబు, డిఓపి: ప్రసాద్, మ్యూజిక్: సుభాష్ ఆనంద్, ఫైట్స్: విన్ చిన్ అంజి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

బిజినెస్

అదానీ షేర్లు పతనం

- నాలుగుశాతం మేర నష్టం
- అదానీ, అదానీ గ్రూపు అక్రమాలపై అమెరికా సంస్థ విచారణ..!



న్యూఢిల్లీ : భారత్‌లో ఇంధన ప్రాజెక్టుల ఏర్పాటు విషయంలో అనుకూలంగా వ్యవహరించేలా అదానీ గ్రూప్ లేదా గౌతం అదానీ సహా కొందరు వ్యక్తులు లంచం ఇవ్వజూపారనే ఆరోపణలపై అమెరికా దర్యాప్తు సంస్థ విచారణ చేపట్టిందని సమాచారం. ఈ విషయమై న్యూయార్క్‌లోని యుఎస్ అటార్నీ జనరల్ ఆఫీస్, జస్టిస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఫ్రాడ్ యూనిట్ విచారణ జరపుతున్నట్లు బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. దీంతో సోమవారం భారత స్టాక్ మార్కెట్లలో అదానీ కంపెనీల షేర్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దేశీయ ఎనర్జీ కంపెనీ అజ్యూర్ పవర్ గ్లోబల్ పైనా దర్యాప్తు జరుగుతుందని బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. అదానీ సంస్థ లేదా గౌతం అదానీతో సహా కంపెనీకి చెందిన వ్యక్తులు ఇంధన ప్రాజెక్ట్‌పై అనుకూలమైన నిర్ణయాల కోసం భారత్‌లోని అధికారులకు డబ్బు చెల్లించడంలో పాలుపంచుకున్నారా..? అనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారని సమాచారం. అమెరికాలో అదానీ గ్రూప్ లిస్టింగ్ కానప్పటికీ అక్కడి కంపెనీలు అదానీ గ్రూపులో పెట్టుబడులను కలిగి ఉన్నందున అక్కడి సంస్థలు దర్యాప్తు జరపడానికి వీలుంది. కాగా.. తమ ఛైర్మెన్‌పై ఎలాంటి విచారణ జరుగుతున్నట్లు తమకు సమాచారం లేదని అదానీ గ్రూప్ తెలిపింది. ఈ రిపోర్ట్‌తో అదానీ గ్రూపులోని 10 స్టాక్స్ ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ 4 శాతం నష్టపోయింది. తుదకు 0.71 శాతం నష్టంతో రూ.3,110 వద్ద ముగిసింది. అదానీ ఓర్ప్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, అదానీ విల్మర్, అదాని పవర్, అదాని టోటల్ గ్యాస్, అదాని ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ సూచీలు 2-3 శాతం మధ్య ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. అదానీ గ్రూపు తీవ్ర ఆర్థిక అవకతవకలకు పాల్పడుతోందని.. కృత్రిమంగా షేర్ల ధరలను పెంచుకుంటుందని.. విదేశాల్లో అనేక డొల్ల కంపెనీలను కలిగి ఉందని 2023 జనవరిలో అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ ఓ రిపోర్ట్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే.

టీసీఎస్‌లో 2.34 కోట్ల షేర్ల విక్రయం..!

- రూ.9,300 కోట్ల సమీకరణలో టాటా సన్స్



ముంబయి : టాటా గ్రూపులోని అత్యంత కీలకమైన ఐటి దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)లోని 2.34 కోట్ల షేర్లను బ్లాక్ డీల్‌లో విక్రయించే యోచనలో ఉంది. ఒక్కో షేర్‌ను రూ.4,001 ధరతో అమ్మకానికి పెట్టడం ద్వారా రూ.9,362 కోట్ల (1.13 బిలియన్ డాలర్లు) నిధులను సమీకరించాలని టాటా సన్స్ భావిస్తోందని సమాచారం. ఇది టీసీఎస్‌లో 0.65 శాతం వాటాకు సమానం. ఈ షేర్ల విక్రయానికి సిటీ గ్రూప్, జేపీ మోర్గాన్ బ్యాంకులను టాటా సన్స్ నియమించినట్టు సమాచారం. టిసిఎస్‌లో టాటా సన్స్ సంస్థకు 72.38 శాతం వాటాలు ఉన్నాయి. 0.65 శాతం వాటాల విక్రయం ద్వారా వచ్చిన నిధులను రుణాల చెల్లింపునకు ఉప యోగించాలని టాటా సన్స్ భావిస్తోందని ఆ వర్గాల సమాచారం. దీనిపై టాటా సన్స్, ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు స్పందించడానికి నిరాకరించాయి.

ఆఫీసుకు రాకపోతే పదోన్నతులుండవ్..

- ఉద్యోగులకు డెల్ వెల్లడి

న్యూఢిల్లీ : కార్యాలయాలకు రాకుండా ఇంకా ఇంటి వద్ద నుంచే పని చేస్తామంటే అలాంటి ఉద్యోగులకు పదోన్నతులు ఉండవని డెల్ స్పష్టం చేసింది. ల్యాప్‌టాప్‌లు తయారు చేసే ఈ కంపెనీలోని ముఖ్యంగా ఐటి విభాగంలో హైబ్రిట్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులు వారానికి కనీసం మూడు రోజుల పాటు కార్యాలయాల నుంచి పని చేయాలని డెల్ ఇటీవల ఉద్యోగులకు తెలిపింది. తాజాగా దీన్ని పూర్తి స్థాయిలో ఆఫీసులకు రావాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది. రిమోట్ వర్కర్లు పదోన్నతులు రావని, కంపెనీలో అంతర్గతంగా రోల్స్ మార్చేందుకు అనుమతించబోమని కంపెనీ స్పష్టం చేసింది. డెల్ పని గురించే ఆలోచిస్తుందని, ప్రాంతం గురించి కాదని, ప్రతి బృందంలోనూ 10 నుంచి 15 శాతం ఉద్యోగులు రిమోట్ వర్కర్లేనని ఓ సీనియర్ ఉద్యోగి తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగులంతా విధిగా తిరిగి కార్యాలయాల నుంచి పని చేయాలనే నిబంధలను కఠినంగా అమలు చేస్తోన్నట్లు స్పష్టం చేసింది.

వెల్సన్ లివింగ్‌కు గ్రేట్ ప్లేస్ టు వర్క్ గుర్తింపు

ముంబయి : వెల్సన్ లివింగ్ లిమిటెడ్‌కు గ్రేట్ ప్లేస్ టు వర్క్ గుర్తింపు దక్కిందిది. ఉద్యోగుల అభిప్రాయాల ఆధారంగా రూపొందించిన ట్రస్ట్ ఇండెక్స్ గ్రాండ్ మీన్ స్కోర్ 96 శాతం పొందడంతో మార్చి 2024 నుండి మార్చి 2025 వరకు ఈ గుర్తింపు లభించింది. గ్రేట్ ప్లేస్ టు వర్క్ అనేది వర్క్‌ప్లేస్ కల్చర్‌పై గ్లోబల్ అథారిటీ. 1992 నుండి ప్రపంచవ్యాప్తంగా 150 పైగా దేశాల్లో 10 కోట్ల కంటే ఎక్కువ మంది ఉద్యోగులను సర్వే చేశారు.

మనవడికి రూ.240 కోట్ల షేర్ల గిఫ్ట్

- ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి నిర్ణయం



బెంగళూరు : ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి నాలుగు నెలల తన మనవడు ఏకాగ్రాహ్ రోహన్ మూర్తికి రూ.240 కోట్ల విలువైన షేర్లను బహుమతిగా ఇచ్చారు. రోహన్ మూర్తికి 15లక్షల ఇన్ఫోసిస్ షేర్లు రాసిచ్చారు. ఇవి కంపెనీలో మొత్తం విలువలో షేర్లు 0.04 శాతంగా ఉన్నాయి. ప్రస్తుతం నారాయణ మూర్తికి కంపెనీలో 0.40 శాతం విలువ చేసే దాదాపు 1.51కోట్ల షేర్లున్నాయి. తన మనవడికి గిఫ్ట్‌గా ఇచ్చిన షేర్లను మినహాయిస్తే 0.36 శాతానికి వాటా తగ్గింది. దీంతొ రోహన్ మూర్తి యంగ్ మిలియనీర్‌గా నిలిచారు.

కొంపల్లిలో పద్మజ సుజుకి ఆథరైజ్డ్ షోరూం ప్రారంభం



హైదరాబాద్ : ప్రముఖ ద్విచక్ర వాహన కంపెనీ సుజుకి సహకారంతో కొంపల్లిలో పద్మజ సుజుకి అథరైజ్డ్ డీలర్‌షిప్‌ను తెరిచారు. దీనిని సుజుకి సేల్స్ అండ్ సేల్స్ ప్లానింగ్ డివిజన్ మేనేజర్ యువసటో లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుజుకి జనరల్ మేనేజర్స్ సేల్స్ వివేక్ జైన్, కొంపల్లి మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభు కిశోర్ పాల్గొన్నారు. "కొంపల్లి సుజుకి వినియోగదారుల కొరకు అత్యాధునిక అధీకృత డీలర్‌షిప్‌ను ప్రారంభించాము. ఇక్కడ ఆధునాతన్ సౌకర్యాలు కల్పించడం ద్వారా వినియోగదారులు 100 శాతం సంతృప్తి పొందుతారు. పద్మజ సుజుకి రికార్డ్ సేల్స్‌ను సాధించిందన్నారు. అతి తక్కువ డౌన్ పేమెంట్, చౌక వడ్డీ రేట్లు, ఉత్తమ ఫైనాన్స్ స్కీమ్‌లు ఇక్కడ అందుబాటులో ఉంటాయి" అని ప్రభు కిషోర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ గ్రూప్ ఎండి వరుణ్ దేవ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి వినోద్ కుమార్, పద్మజ సుజుకి జీఎం ప్రవీణ్ కుమార్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ వార్తల విస్తరణతో జర్నలిజం సమగ్రతకు పెనుముప్పు

- ప్రజల గొంతుకలు కావాలి మెరుగైన సమాజం ఆవిష్కరణే లక్ష్యం
- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశాంక్‌గోయల్
- ఎంసీహెచ్చార్డీలో వియత్నాం జర్నలిస్టులు, : అధికారులకు శిక్షణ ప్రారంభం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

సమాచార సంభాషణను సులభతరం చేయడం, జవాబుదారీతనం పెంపొందించడం, పారదర్శకతను ప్రోత్సహించడంలో మీడియా నిపుణుల పాత్ర చాలా కీలకంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ శశాంక్ గోయెల్ అన్నారు. జర్నలిజం, ప్రజాసంబందాలు కేవలం వత్తులు మాత్రమే కాదనీ, ఇవి ఏ ప్రజాస్వామ్య సమాజానికైనా అనివార్యమైన మూల స్థంభాలని అన్నారు. ఈ వత్తిలోని వారు ప్రజల గొంతుకలుగా పనిచేస్తారని అభిప్రాయపడ్డారు. పత్రికల్లో సమాచారం ప్రజలను చైతన్యవం తమవుతారనీ,తద్వారా వారు నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మెరుగైన సమాజాలను ఆవిష్కరించే విషయంలో జర్నలిజం ప్రజా సంబంధాలు ఎక్కువగా ప్రభావం చూపుతున్నాయని తెలిపారు.

హైదరాబాద్‌లోని ఎంసీహెచ్చార్డీ సంస్థలో వియత్నాం అధికారులు, జర్నలిస్టులకు "జర్నలిజం, పబ్లిక్ రిలేషన్స్" అంశంపై ఏర్పాటు చేసిన రెండు వారాల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన సోమవారం ప్రారంభించి అధ్యక్షోపన్యాసం చేశారు.

భారత సాంకేతిక, ఆర్థిక సహకార (ఐటీసీ) కార్యక్రమం కింద భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదన్నారు. ఇటీవలి కాలంలో సోషల్ మీడియా వేదికలు ఫేస్‌బుక్, ఎక్స్ (గతంలో ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ , లింక్డన్ తదితర సంస్థలు మీడియా ప్రపంచంలో తీవ్ర పరివర్తనను తీసుకొచ్చాయని వివరించారు. "ఇది కేవలం మార్పు కాదు: ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్ తో సహా కొత్త సాధనాలు, సాంకేతికతలతో నడిచే విప్లవం" అని వ్యాఖ్యానించారు. "అయితే, ఈ పురోగతిలో గణనీయమైన సవాళ్లు ఎదురవుతాయనీ, తప్పుడు సమాచారం, నకిలీ వార్తల విస్తరణ జర్నలిజం యొక్క సమగ్రతకు, ప్రజల విశ్వాసానికి తీవ్రమైన ముప్పును కలిగిస్తున్నదన్నారు. కచ్చితత్వం, నిష్పాక్షికత, నైతికత సూత్రాలను సమర్థించడం మీడియా నిపుణులపై ఉన్న బాధ్యత అని వివరించారు. వేగంగా మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో మీడియా, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ల పాత్ర గతం కంటే బాగా పెరిగిందన్నారు. కేవలం వార్తలు రాసే దూతలుగానేగాక నిష్పాక్షికమైన ఈ సందర్భంగా డాక్టర్ శశాంక్ గోయల్ కోర్సు మాన్యువల్‌ను విడుదల చేశారు. సీఎల్పీ కోర్సు డైరెక్టర్ సీపీఏ అధికారి డాక్టర్ మాధవి రావులపాటి మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ నిపుణులచే పలు సెషన్లను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

హైదరాబాద్, ఢిల్లీ, ఆగ్రాలో బహుళ స్థాయి క్షేత్ర సందర్శనలూ ఉంటాయన్నారు. సీనియర్ అకడమిక్ అడ్వైజర్ ప్రొఫెసర్ మహ్మద్ అబ్బాస్ అలీ వియత్నాం నుంచి విచ్చేసిన అధికారులకు స్వాగతం పలికారు.

సింగర్ మంగ్లీకి తప్పిన ప్రమాదం

- ఔటర్‌పై మరో ప్రమాదం

నవతెలంగాణ- శంషాబాద్

ప్రముఖ సింగర్ మంగ్లీకి ప్రమాదం తప్పింది. తాను ప్రయాణిస్తున్న కారును డీసీఎం ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగలేదు. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం.. రంగా రెడ్డి జిల్లా కొత్తూరు మండలం చేగూరు గ్రామంలోని కన్హశాంతి ఆశ్రమంలో మూడు రోజుల నుంచి అంతర్జాతీయ ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ ప్రత్యేక కార్యక్రమాలకు సింగర్ మంగ్లీ హాజరైంది. అక్కడ కార్యక్రమాలు ముగించుకుని తిరిగి ఆదివారం రాత్రి వస్తుండగా శంషాబాద్ మండల పరిధిలోని తొండుపల్లి వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వస్తున్న డీసీఎం వ్యాన్ ఆమె కారును ఢీ కొట్టింది.

దాంతో కారు పక్కనున్న పొదల్లోకి దూసుకుపోయింది. ఈ ఘటనలో మంగ్లీతో పాటు కారులో ఉన్న వారూ సురక్షితంగా బయట పడటంతో పెను ప్రమాదం తప్పింది. కారు వెనుక భాగం దెబ్బతింది. ప్రమాదం జరిగిన సమయంలో ఆ కారులో మంగ్లీతోపాటు తన డ్రైవర్ మేఘరాజు, మేనేజర్ మనోహర్ మాత్రమే ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఔటర్‌పై మరో ప్రమాదం

శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ గ్రామ పరిధిలోని ఔటర్ రోడ్డుపై రోడ్డు ప్రమాదం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ నరేందర్‌రెడ్డి తెలిపిన



వివరాల ప్రకారం.. బీరంగూడ అమీన్‌పూర్ గ్రామానికి చెందిన శివరాత్రి వెంకన్న సూర్యాపేట నుంచి పటాన్‌చెరువుకు ఓఆర్ఆర్ మీదుగా వెళుతున్నాడు. మరో వ్యక్తి ఒంగోలుకు చెందిన డ్రైవర్ సందీప్ తన కారును డ్రైవింగ్ చేసుకుంటూ వస్తున్నాడు.

పెద్ద గోల్కొండ పరిధిలోకి రాగానే ముందు వెళ్తున్న బ్రీజా కారును సందీప్ వేగంగా ఢీకొట్టాడు. దాంతో కారు అదుపుతప్పి ముందున్న డివైడర్‌ను ఢీ కొట్టడంతో కారు ముందు, వెనకాల భాగాలు ధ్వంసమయ్యాయి. వెనుక ఢీ కొట్టిన కారుకు ముందు భాగం పాడైంది. రెండు కార్లలో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడ్డారు. డ్రైవర్ వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఏప్రిల్ 22 లోపు ఇంటి నుంచి ఓటింగ్‌కు దరఖాస్తులు

- వికలాంగులు, 85 ఏండ్లు పైబడిన వృద్ధుల కోసం...
- తనిఖీల్లో రూ.50వేలు కంటే ఎక్కువ పట్టుబడితే స్వాధీనం
- భద్రత కట్టుదిట్టం : కంటోన్మెంట్, లోక్‌సభ ఎన్నికల ఏర్పాట్లపై సీఈఓ వికాస్‌రాజ్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికతో పాటు రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలను శాంతియుతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) వికాస్‌రాజ్ తెలిపారు. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన విషయాన్ని ప్రస్తావిస్తూ సోమవారంనాడాయ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ఏర్పాట్లను వివరించారు. వికలాంగులు, 85 ఏండ్లు పైబడిన వృద్ధులు ఇంటి నుంచే ఓటింగ్‌లో పాల్గొనేందుకు ఏప్రిల్ 22వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అర్హులైన వారికి ఫారం-డీ పంపిణీ చేస్తారని తెలిపారు. రిటర్నింగ్ ఆఫీసర్ల (ఆర్‌ఓ) వద్ద పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్ ఉంటుందని వివరించారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో 2.09 లక్షల మంది పోస్టల్, హెూమ్ ఓటింగ్‌ను వినియోగించుకున్నారని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ తర్వాత 3, 4 రోజుల్లో హెూమ్ ఓటింగ్ ఉంటుందని వివరించారు. గడచిన రెండున్నరేండ్లలో 30 లక్షల డూప్లికేట్ ఓట్లను తొలగించామనీ, గత ఏడాది 8 లక్షల డూప్లికేట్ ఓట్లు రద్దు చేశామని తెలిపారు. పలువురు ఓటర్లు ఇండ్లు మారినప్పుడు పాత ఓట్లను తొలగించుకోకుండా, కొత్త ఓట్లకు దరఖాస్తులు చేసుకున్నారనీ, వాటిని డూప్లికేట్లుగా గుర్తించి రద్దు చేశామన్నారు. రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3.30 కోట్ల మంది కాగా, వారిలో 85 ఏండ్లు దాటిన వారు 1.94 లక్షల మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద 24 గంటలు పనిచేసేలా ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామనీ, సరైన పత్రాలు లేకుండా రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్తే స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సీ-విజిల్ యాప్ లేదా 1950 కాల్ సెంటర్‌కు ఫిర్యాదు చేయాలనీ, ఎన్నికల ప్రచారంలో పాఠశాల విద్యార్థులను భాగస్వామ్యం చేయకూడదనీ, రోడ్‌షోలకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టంచేశారు. రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వాడకూడదనీ, అలా జరిగితే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఎన్నికల నిర్వహణ కోసం రిటర్నింగ్ ఆఫీసర్లు (ఆర్ఓ), డిప్యూటీ ఎన్నికల అధికారులు (డీఈఓ), పోలీసు అధికారులకు ఇప్పటికే ఢిల్లీలో శిక్షణ ఇచ్చామనీ, రెండో విడతలో మరికొందరిని శిక్షణ కోసం పంపుతామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1,85,612 మంది పోలీసు సిబ్బంది పనిచేస్తారనీ, రాష్ట్రవ్యాప్తంగా 35,365 పోలింగ్ కేంద్రాలు, 54,353 వీవీప్యాట్‌లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నిక కోసం 500 బ్యాలెట్ యూనిట్లు, 500 వీవీ ప్యాట్లు ఉపయోగిస్తామన్నారు. సమావేశంలో అడిషనల్ చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ డీఎస్ లోకేష్‌కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ సర్ఫరాజ్ అహ్మద్, డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ఎమ్ సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

పివిఆర్‌లో రూ.349తో 4 సినిమాలు

హైదరాబాద్ : పివిఆర్ ఐనాక్స్ పాస్‌పోర్ట్ రెండో ఎడిషన్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. దీంతో రూ.349కే నాలుగు సినిమాలు చూడొచ్చని ఆ సంస్థ పేర్కొంది. ఇందుకోసం సబ్‌స్క్రైబర్‌లు మొత్తం రూ.1047 ముందస్తుగా చెల్లించి 3 నెలల సభ్యత్వాన్ని తీసుకోవాల్సి ఉంటుందని వెల్లడించింది. మార్చి 18వ తేదీ నుండి ఈ చందాదారులు సరసమైన ధరలో చలనచిత్రాలను చూసే అవకాశం ఉంటుందని తెలిపింది. సోమవారం నుండి గురువారాల మధ్య చౌక ధరలో సినిమాలు వీక్షించవచ్చని పేర్కొంది.

నిబంధనల ప్రకారమే ఉత్తర్వులు ఇచ్చాం

సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై టీఎస్ఈఆర్సీ కౌంటర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గృహజ్యోతి పథకానికి సంబంధించి విద్యుత్‌చట్టం నిబంధనల ప్రకారమే ఉత్తర్వులు జారీ చేశామని తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీఎస్ఈఆర్సీ) స్పష్టం చేసింది. ఈ మేరకు ఆ సంస్థ కార్యదర్శి పేరుతో సోమవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. గృహజ్యోతి పథకానికి సంబంధించి విద్యుత్ పంపిణీ సంస్థలకు (డిస్కంలు) రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా సబ్సిడీ సొమ్ము చెల్లించాలని టీఎస్ఈఆర్సీ ఈనెల 14న ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 17వ తేదీ జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో టీఎస్ఈఆర్సీపై ఫైర్ అయ్యారు. కమిషన్ తీరును తప్పుపట్టారు. ఇలాంటి ఉత్తర్వులు గత ప్రభుత్వం వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇచ్చినప్పుడు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. డిస్కంలు అప్పుల కుప్పగా మారుతుంటే కమిషన్ ఏం చర్యలు తీసుకుందని నిలదీశారు. కమిషన్ ఛైర్మెన్‌ను ఉద్దేశించి పేరులో 'తన్నీరు' ఉండగానే పన్నీరు అయిపోరంటూ కామెంట్ చేసిన విషయం తెలిసిందే. (కమిషన్ ఛైర్మెన్ పేరు తన్నీరు శ్రీరంగారావు) ఈ నేపథ్యంలో టీఎస్ఈఆర్సీ పూర్తి వివరణలతోకూడిన రెండు పేజీల లేఖను పత్రికా కార్యాలయాలకు పంపింది. ఉచిత విద్యుత్, ఎస్సీ ఎస్టీలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, హెయిర్ కటింగ్ సెలూన్లు, దోభీ ఘాట్లుకు నెలకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాయనీ, అయితే వీటికి ఎక్కడా 'జీరో' కరెంటు బిల్లులు ఇవ్వట్లేదని వివరించారు. అందువల్ల ఆ కేటగిరిలో విద్యుత్ చట్టం సెక్షన్ 108 కింద ఉత్తర్వులు ఇచ్చామన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌కు సంబంధించి ఎక్కడా మీటర్లు లేవనీ, కేవలం డిస్కంల గణాంకాల ఆధారంగా ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ ద్వారా సబ్సిడీని చెల్లిస్తుందని తెలిపారు. కానీ గృహజ్యోతి పథకంలో వినియోగదారులకు నేరుగా జీరో బిల్లు ఇస్తున్నారు కాబట్టి సెక్షన్ 65 ప్రకారం డిస్కంలకు ముందస్తుగా సబ్సిడీ సొమ్ము చెల్లించాలని పేర్కొన్నామని చెప్పారు. ఈ ఉత్తర్వులు సక్రమంగా లేవని భావిస్తే అప్పీల్‌కు వెళ్లే అవకాశం ఉంటుందని వివరించారు. టీఎస్ఈఆర్సీ స్వతంత్రంగా విద్యుత్ వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు.

అధికారం పోగానే పార్టీ మారుతారా?

- రంజిత్ రెడ్డిపై కార్తీక్ రెడ్డి ఆగ్రహం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తొలిసారిగా ఎంపీ చేసిన బీఆర్ఎస్ అధికారం పోగానే పార్టీ మారుతారా? అంటూ చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత కార్తీక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కష్టకాలంలో రంజిత్ రెడ్డికి అండగా నిలబడ్డ కేసీఆర్‌కు ఆయన వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. రూ.100 కోట్లు పెట్టి రంజిత్ రెడ్డి కాంగ్రెస్ టికెట్ కొనుక్కున్నారని ఆ పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారని చెప్పారు. ఈ సారి రంజిత్ రెడ్డికి ఓటమి ఖాయమని హెచ్చరించారు.

దానంపై స్పీకర్ తొందరగా నిర్ణయం తీసుకోవాలి

- మాజీ ఎంపీ బి.వినోద్ కుమార్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్టీ మారిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలన్న బీఆర్ఎస్ ఫిర్యాదుపై అసెంబ్లీ స్పీకర్ తొందరగా నిర్ణయం తీసుకోవాలని మాజీ ఎంపీ బి.వినోద్ కుమార్ కోరారు. సోమవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. శివసేనను ఏక్ నాథ్ షిండే గ్రూప్ ఎమ్మెల్యేలు వీడిన విషయంలో స్పీకర్ నిర్ణయాన్ని మూడు నెలల్లో తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ నేతలకు దివంగత నేత రాజీవ్ గాంధీపై గౌరవం ఉంటే ఫిరాయింపులను ప్రోత్సహించవద్దని సూచించారు. బంధువుల ఇంట్లో డబ్బులు దొరికితే తనపై నిరాధార ఆరోపణలు చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. ప్రతిమ మల్టీప్లెక్స్‌లో దొరికిన డబ్బులకు వారే లెక్కలు చెప్పుకుంటారన్నారు.

ప్రభుత్వ జీవిత బీమాకు : 56 ఏండ్లలోపు ఉద్యోగులే పాలసీదారులు

- ప్రీమియం చెల్లించి పత్రాలిస్తేనే ఆ ప్రయోజనాలకు అర్హులు : టీఎస్‌జీఎల్‌ఐ సంచాలకులు వి శ్రీనివాస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవిత బీమా (టీఎస్‌జీఎల్‌ఐ) పాలసీదారులైన ఉద్యోగులు, ఉపాధ్యాయుల బీమా అర్హత వయస్సు 56 ఏండ్లలోపు ఉన్నవారేనని టీఎస్‌జీఎల్‌ఐ సంచాలకులు వి శ్రీనివాస్ తెలిపారు. వారి జీతభత్యం నుంచి నెలసరి బీమా ప్రీమియంను క్రమం తప్పకుండా చెల్లిస్తూ, ప్రతిపాదన పత్రాలను సంబంధిత జిల్లా కార్యాలయాలకు సమర్పించి, తగిన విధంగా పాలసీలు పొందినట్లైతే వారు మాత్రమే బీమా ప్రయోజనాలకు అర్హులవుతారని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొంతమంది ఉద్యోగ, ఉపాధ్యాయులు బీమా అర్హత వయస్సు 56 ఏండ్లలోపు ఉండి ప్రీమియం క్రమం తప్పకుండా చెల్లిస్తూ సంబంధిత జిల్లా బీమా కార్యాలయాల్లో ప్రతిపాదన పత్రాలను సమర్పించకపోతే ఆ పాలసీలను పొందలేరని స్పష్టం చేశారు. అలాంటి వారు అన్ని రకాల బీమా ప్రయోజనాలకు అనర్హులవుతారని వివరించారు. వారు ఆయా డీడీవోలు తగు చొరవ తీసుకుని వారి జీతభత్యాల నుంచి మినహాయించే మొత్తం ప్రీమియానికి సరిపడేలా పూరించబడిన ప్రతిపాదన పత్రాలను సంబంధిత జిల్లా బీమా కార్యాలయాల్లో సమర్పించాలని కోరారు. వాటికి తగిన విధంగా పాలసీలను పొంది, వాటి నెంబర్లను 'సమగ్ర ఆర్థిక నిర్వహణ, సమాచార విధానం (ఐఎఫ్ఎంఐఎస్)' పోర్టల్‌లో ఉద్యోగుల మాస్టర్ జాబితాలో అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. లేకుంటే వారి నెలసరి ప్రీమియం మొత్తాలు అనామతు ఖాతాలోకి వెళ్లే అవకాశముంటుందని తెలిపారు. తద్వారా అన్ని రకాల బీమా ప్రయోజనాలకు వారు అనర్హులవుతారని పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని బీమా ప్రయోజనాలను పూర్తి స్థాయిలో పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

12 మంది ప్రముఖులకు తెలుగు వర్సిటీ ప్రతిభా పురస్కారాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గతంలో మాదిరిగానే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వివిధ రంగాల్లో విశేషమైన కృషి చేసిన 12 మంది ప్రముఖులకు ప్రతిభా పురస్కారాలను అందజేయనుంది. 2022 సంవత్సరానికి ఈ పురస్కారాలను వివిధ ప్రక్రియల్లో అర్హత సాధించిన వారి వివరాలను పేర్కొంటూ వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పురస్కారాలకు ఎంపికైన వారిలో వైద్యం వెంకటేశ్వరాచార్యులు (కవిత్వం), డా॥డి రాజారెడ్డి (పరిశోధన), అన్నవరం శ్రీనివాస్ (చిత్రలేఖనం), టి గంగాధర్ (శిల్పం), డా॥పసుమర్తి రామలింగశాస్త్రి (నృత్యం), డా॥ పప్పు వేణుగోపాలరావు (సంగీతం), ఆర్ దిలీప్‌రెడ్డి (పత్రికారంగం), బిహెచ్ కళ్యాణి (నాటకం), కొంకుల్ల ఎల్లయ్య (జానపద కళారంగం), డా॥గంగ్ర లక్ష్మణరావు (అవధానం), ఆచార్య కొలకలూరి మధుజ్యోతి (ఉత్తమ రచయిత్రి), దేవులపల్లి కృష్ణమూర్తి (నవల/కథ) ఉన్నారని తెలిపారు. హైదరాబాద్‌లోని నాంపల్లిలోగల వర్సిటీ ప్రాంగణంలో ఎన్టీఆర్ కళామందిరంలో ఈనెల 28న జరిగే ప్రత్యేక ఉత్సవంలో ఈ పురస్కారాలను ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. ఒక్కొక్కరికీ రూ.20,116 నగదుతో సత్కరిస్తామని తెలిపారు.

బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ నిర్ణయాన్ని సవరించాలి

- డీకే సమరసింహారెడ్డి, ఎం.కోదండరెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ నిర్ణయాన్ని సవరించాలని మాజీ మంత్రి డీ.కే.సరమసింహారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.కోదండరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కృష్ణా నది పరివాహ ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమరసింహారెడ్డి మాట్లాడుతూ 800 టీఎంసీల నీటిలో 64 శాతం వాటా తెలంగాణకు రావాల్సి ఉండగా, మన రాష్ట్రం ఎక్కువగా వాడుకున్నదని కేంద్ర జలవనరుల శాఖ చెప్పడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. కోదండరెడ్డి మాట్లాడుతూ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ద్వారా అన్ని ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోందని తెలిపారు. తెలంగాణకు అన్యాయం చేస్తూ పక్క రాష్ట్రాలకు ఎక్కువగా నీటి కేటాయింపులు చేస్తున్నారని ఆరోపించారు.

విదేశీ విద్యార్థుల హాస్టల్ మారుస్తాం : గుజరాత్ యూనివర్సిటీ

అహ్మదాబాద్ : గుజరాత్ యూనివర్సిటీకి చెందిన విదేశీ విద్యార్థులను మూడు రోజుల్లో మరో కొత్త హాస్టల్‌కు మార్చనున్నట్లు వైస్ ఛాన్సలర్ నీరజ తెలిపారు. యూనివర్శిటీ తన హాస్టల్ బ్లాకుల భద్రత పటిష్టం చేయడానికి మాజీ ఆర్మీ సిబ్బందిని నియమించాలని భద్రతా ఏజన్సీలను ఆదేశించినట్లు ఆమె సోమవారం తెలిపారు. స్టడీ అబ్రాడ్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్, హాస్టల్ వార్డెన్‌లను మార్చినట్లు చెప్పారు. విదేశీ విద్యార్థుల కోసం సలహా కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కమిటీలో స్టడీ అబ్రాడ్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్, లీగల్ సెల్ అసిస్టెంట్ రిజిస్ట్రార్, యూనివర్సిటీ లోక్‌పాల్ సభ్యులుగా ఉంటారని అన్నారు. అహ్మదాబాద్‌లోని గుజరాత్ యూనివర్సిటీ అంతర్జాతీయ బాలుర హాస్టల్‌లో రంజాన్ సందర్భంగా నమాజ్ చేస్తున్న నలుగురు విదేశీ విద్యార్థులపై శనివారం అర్థరాత్రి ఓ గుంపు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి హితేష్ మేవాడా, భరత్ పటేల్‌లను అరెస్ట్ చేసినట్లు పోలీసులు ఆదివారం వెల్లడించారు. మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ దుగ్గల్ పేర్కొన్నారు.